ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 29-9-2025 | సంపుటి : 22 | సంచిక : 10 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## కరూర్ విషాదం

### సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టుకు టీవీకే

చెన్నై,(నినాదం): కరూర్‌లో శనివారం నిర్వహించిన పార్టీ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 40 మంది మృతిచెందిన ఘటనపై సీబీఐ లేదా సిట్ చేత దర్యాప్తు జరిపించాలని నటుడురాజకీయనేత విజయ్సా రథ్యంలోని టీవీకే మద్రాసు హైకోర్టును కోరింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.దండపాణి ముందు ఈ విషయాన్ని ప్రస్తానకు తెచ్చింది.

టీవీకే న్యాయవాదుల విభాగం అధ్యక్షుడు ఎస్.అరివాళగన్ సారథ్యంలోని కొందరు అడ్వకేట్లు ఆదివారం నాడు గ్రీన్‌వేస్ రోడ్డులోని జస్టిస్ ఎం.దండ పాణి నివాసానికి వెళ్లి ఈ విషయాన్ని ప్రస్తావించారు. ప్రత్యామ్నాయంగా కరూర్ విషాద ఘటనను సుమోటోగా స్వీకరించాలని కోరారు. కాగా, మద్రాసు హైకోర్టు మదురై బెంచ్ ముందు పిటిషన్ దాఖలు చేయాలని జడ్జి సూచించినట్టు టీవీకే పార్టీ కార్యకర్త నిర్మల్ కుమార్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2.15 గంటలకు పిటిషన్‌పై విచారణ చేపడతామని జస్టిస్ దండపాణి తెలిపినట్టు వెల్లడించారు. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తునకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆదేశించారు. రిటైర్డ్ జడ్జి అరుణా జగదీశన్ నేతృత్వంలోని కమిషన్ ఘటనపై పూర్తి నివేదికను అందించనుంది.

## అసెంబ్లీలో బాలయ్య వివాదం

ఓటుకు నోటు కేసుపై పేర్ని నాని మళ్లీ సంచలన వ్యాఖ్యలు



2

మావోయిస్టు వార్

## మావోయిస్టులను చంపాలనే ఉద్దేశం మాకు లేదు..

### అమిత్ షా మరో కీలక ప్రకటన


ఆపరేషన్ కగార్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. 'నక్సల్? రహిత భారత్' పేరిట నిర్వహించిన భారత్ మంథన్-2025 కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టుల విరమణ ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.



02

## యువతుల్ని నమ్మించి తీసుకెళ్లి..

ఇన్‌స్టా లైవ్‌లో చిత్ర హింసలు పెట్టి..



అర్జెంటీనా: ఓ డ్రగ్ డీలింగ్ గ్యాంగ్ దారుణానికి ఒడిగట్టింది. ముగ్గురు యువతుల్ని నమ్మించి తీసుకెళ్లి అత్యంత పాశవికంగా ప్రవర్తించింది. ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లో వారిని చిత్ర హింసలకు గురి చేసి ప్రాణాలు తీసింది. ఈ దారుణ సంఘటన అర్జెంటీనాలో ఆలస్యంగా వెలుగుచూసింది. 02

## చైనా మాజీ మంత్రికి మరణశిక్ష..

### ఆ దేశ న్యాయస్థానం సంచలన తీర్పు ?

చైనా: చైనాలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఆ దేశ మాజీ వ్యవసాయ, గ్రామీణ వ్యవహారాల శాఖ మంత్రి టాంగ్ రెన్‌జియాన్‌కు మరణశిక్ష విధిస్తూ జిలిన్ ప్రావిన్స్‌లోని ఓ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.



2007 నుంచి 2024 వరకు టాంగ్ వివిధ పదవులు నిర్వహించారు. ఈ క్రమంలోనే 268 మిలియన్ యువాన్లు (రూ.334 కోట్లు) లంచం తీసుకున్నారని ఆరోపణలు న్నాయి. దీంతో ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు ఆయనపై మోపిన అభియోగాలు రుజువు కావడంతో మరణశిక్ష విధిం చింది. అయితే ఆయన తన నేరాలకు అంగీకరించి విచార ణకు సహకరించారని పేర్కొం టూ మరణశిక్షను రెండేళ్లపాటు నిలిపివేసింది. అంటే రెండేళ్లలోపు అతను 02

## భక్తులపైకి కారు..

### ఇద్దరు స్పాట్ డెడ్

**తూర్పుగోదావరి :** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం పుల్లలపాడులో విషాదం చోటు చేసుకుంది. ఇద్దరు భవానీ భక్తుల పైకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు శివ, శ్రీనుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దోసలపాడుకు చెందిన శివ, శ్రీను భవానీ మాల సమర్పించేందుకు విజయవాడ దుర్గమ్మ దగ్గరకు వెళ్తుండగా కారు ఢీకొట్టింది. దీంతో స్పాట్‌లోనే ఇద్దరు మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## 8రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులుగా నియామకం: ఈసీ





02

న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు , మరో ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారం నియమించింది. ఎన్నికలు సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో




## కరెంట్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం

### విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ట్రూ అప్ ఛార్జీలను ట్రూ డౌన్ చేసే దిశగా కార్యాచరణ

ప్రస్తుతం యూనిట్‌కు 13పైసలు చొప్పున తగ్గించిన ఛార్జీలు

**అమరావతి,(నినాదం):** రానున్న రోజుల్లో మరింతగా విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. విద్యుత్ చార్జీలు పెంచకుండా వీలైతే తగ్గిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని 15 నెలల్లో నిలబెట్టుకున్నామన్నారు. ఆదివారం అమరావతిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. గతంలో జగన్ పెంచిన ట్రూ అప్ ఛార్జీలను ట్రూ డౌన్ చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం యూనిట్‌కు 13పైసలు చొప్పున తగ్గించిన ఛార్జీలే కాకుండా.. భవిష్యత్తులో మరింతగా తగ్గించే



2


## జీఎస్టీ సంస్కరణలను ప్రజలకు వివరించాలి..

### టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

**అమరావతి,(నినాదం):** వైకాపా హయాంలో అవలంబించిన అసమర్థ విధానాలతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టి అనేక సమస్యలను పరిష్కరించామని చెప్పారు. తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామని.. దీంతో రూ.వెయ్యి కోట్లు ఆదా అయినట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలపై రూ.వెయ్యి కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామన్నారు. తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

"పార్టీ కార్యకర్తలైనా, నాయకులైనా ప్రజలకు దగ్గరగా ఉండాలి. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరు. జీఎస్టీ సంస్కరణలను ప్రజలకు కార్యకర్తలు వివరించాలి. కూటమి పార్టీలు జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు వివరించాలి. 11 మంది వైకాపా ఎమ్మెల్యేలు శాసనసభకు రారు. ఆ పార్టీ ఎమ్మెల్సీలు మాత్రం సభకు వస్తున్నారు.. ఇదేం ద్వంద్వ వైఖరి?" అని చంద్రబాబు ప్రశ్నించారు.





## మళ్లీ భారీ ఎన్‌కౌంటర్

### మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం

రాయపూర్, సెప్టెంబర్ 28: ఛత్తీస్‌గఢ్ - ఒడిశా సరిహద్దుల్లో జరి మళ్లీ భారీ ఎన్‌కౌంటర్.. మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం రాయపూర్, సెప్టెంబర్ 28: ఛత్తీస్‌గఢ్ - ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. కాంకేర్ జిల్లా దుమాలి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి ఆదివారం భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా దళాలపైకి కాల్పులు ప్రారంభించారు. ఈ వెంటనే భద్రతా దళాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి.

02

## సౌర విద్యుత్ గ్రామంగా కొండారెడ్డిపల్లి

దేశంలో రెండో గ్రామం.. దక్షిణ భారతదేశంలో మొదటి గ్రామంగా సీఎం సొంతూరు గుర్తింపు..

### టిజి రెడ్ కో రూ.10.53 కోట్లతో సౌర విద్యుత్ ప్రాజెక్టు

514 ఇండ్లతోపాటు 11 ప్రభుత్వ భవనాలకు మంజూరు

*సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి గుర్తింపు పొందనుంది. నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలో అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో కొండారెడ్డిపల్లి గ్రామం ఉంది.దేశంలో రెండో గ్రామంగా, దక్షిణ దేశంలో మొదటి గ్రామంగా తీర్చిదిద్దుటకు చేపట్టిన పనులు దాదాపు పూర్తయ్యాయి. టిజి రెడ్ కో రూ 10.53 కోట్లతో 514 ఇండ్లతోపాటు 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసింది.*

*- హైదరాబాద్ బ్యూరో చీఫ్,(నినాదం):*





ప్రతి ఇంటికి 3 కెడబ్ల్యు స్థాపిత సామర్థ్యంతో 480 ఇండ్లకు సౌర విద్యుత్ వసతిని కల్పించారు. అలాగే 60 కెడబ్ల్యు సామర్థ్యం కలిగిన 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ పరికరాలు బిగించారు. మొత్తం సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 1,500 కెడబ్ల్యు ఉన్నది. మట్టి గోడలతో ఉన్న 34 ఇండ్ల కుటుంబాలు కూడా సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయి. ఈ కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే, ఇండ్ల పైన సౌర

2



## గిరిజన రైతుల కృషి

### అరకు వ్యాలీ కాఫీ మరో ఘనత

అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు పట్ల సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. అరకు వ్యాలీ కాఫీ మరో ఘనత సాధించిందని పేర్కొన్నారు. 'ఛేంజ్‌మేకర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించడం శుభపరిణామం అని చెప్పారు. ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో ఇది దక్కిందని పేర్కొన్నారు. గిరిజన రైతుల కృషితో బలమైన సామాజిక స్థానం సాధ్యమైందన్నారు

**- అమరావతి,(నినాదం**

## పదేళ్లు సమయం ఇవ్వండి..

### న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా: సీఎం రేవంత్‌రెడ్డి



*ఫ్యూచర్ సిటీపై కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తనకు ఇక్కడ భూములున్నందు వల్లే ఫ్యూచర్ సిటీ కడుతున్నారని అంటున్నారని పేర్కొన్నారు. తన కోసం కాదు.. భవిష్యత్తు తరాల కోసమే ఫ్యూచర్ సిటీ అని వివరించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. "చంద్రబాబు, వైఎస్‌ఆర్ ముందు తరాల కోసం ఆలోచించారు. ఎన్నాళ్లు న్యూయార్క్, సింగపూర్, దుబాయ్ గురించి చెప్పుకొంటాం.. మనం కూడా అలా తయారు కావాలి కదా. నాకు పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా"*

- హైదరాబాద్,(నినాదం)

భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ

మీర్‌ఖాన్ పేటలో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి శంకుస్థాపన

బాబు, వైఎస్ ముందు తరాల కోసం ఆలోచించారు

చెన్నైకి బుల్లెట్ ట్రైన్‌కి కేంద్రం ఓకే

"70 ఏళ్ల తర్వాత కూడా మన గురించి ప్రపంచం మాట్లాడుకునే పనులు చేయొద్దా? భారత్ ఫ్యూచర్ సిటీకి ఏం తక్కువ? అన్ని అవకాశాలు ఉన్నాయి. ఇక్కడి నుంచి చెన్నైకి బుల్లెట్ ట్రైన్(వయా అమరావతి)కి కేంద్రం ఒప్పుకొంది. ఇక్కడ 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువు తీరాలన్నది నా స్వప్నం. హైదరాబాద్‌లో ప్రస్తుతం 80 ఫార్చ్యూన్ కంపెనీలే ఉన్నాయి. ఫ్యూచర్ సిటీ విషయంలో చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటాం. ఈ విషయాలకు కోర్టులకు వెళ్లి ఇబ్బంది పడవద్దు. అభివృద్ధి పనుల వల్ల నష్టపోయేవారిని అన్నివిధాలా ఆదుకుంటాం. దక్షిణ భారతంలో పోర్టు లేని

2

## యువతకు ఉన్నత విద్యావకాశాలు

గిరిజన విద్యార్థుల ప్రతిభకు బలమైన వేదిక

### కొత్త అధ్యాయనమే సెంట్రల్ యూనివర్సిటీ

రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు), (నినాదం):** యూనివర్సిటీ ఏర్పాటుతో ఇక్కడి యువతకు ఉన్నత విద్యావకాశాలు అందుతాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వవిద్యాలయం కోసం 24 కోట్ల నిధులతో 8.4 కిలోమీటర్ల సమ్మేళనం గోడ నిర్మాణ పనులను ఎంపీలు పోరిక బలరాం నాయక్, జి నాగేష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ములుగు జిల్లాకు ప్రత్యేక గౌరవం లభిస్తుందని తెలిపారు.

02



# గాంధీ హిల్‌కు పూర్వ వైభవం

## ఎంపీ కేశినేని చిన్ని



**విజయవాడ,(నినాదం):** విజయవాడలోని గాంధీ హిల్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడించారు. ఆదివారం విజయవాడలోని గాంధీ హిల్ పునర్నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం గాంధీ హిల్ అభివృద్ధి పనుల పురోగతిపై కమిటీ సభ్యులతో ఎంపీ కేశినేని శివనాథ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత ఎంపీ కేశినేని శివనాథ్ విలేకర్లతో మాట్లాడుతూ.. అక్టోబర్ 2న గాంధీ జయంతిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించనున్నారని తెలిపారు.

ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో నక్షత్రశాలను పునర్నిస్తున్నట్లు చెప్పారు. విజయవాడ అభివృద్ధిలో గాంధీ హిల్‌కు ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. విజయవాడకు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా గాంధీ హిల్ నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గాంధీ హిల్ అభివృద్ధికి తన ఎంపీ నిధులను సైతం కేటాయిస్తానని స్పష్టం చేశారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. గాంధీజీకి సంబంధించిన పూర్తి సమాచారంతో ఒక మ్యూజియంను సైతం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. గాంధీ హిల్స్ సర్వాంగ సుందరంగా అధికారులు తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. మరోవైపు ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆ క్రమంలో విజయవాడ ఉత్సవ్ పేరిట నగరంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. వీటిని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల ప్రజలు భారీగా విజయవాడకు తరలివస్తున్నారు. ఈ ఉత్సవ్ కార్యక్రమానికి రోజుకొక ప్రముఖుడు హాజరవుతున్నారు. ఇప్పటికే భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సైతం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగతి తెలిసిందే. విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం.. దసరా ఉత్సవాలతోనే ముగియనున్నాయి. అంటే డిసెంబర్ 2వ తేదీతో ముగియనున్నాయి.

# సౌర విద్యుత్ గ్రామంగా కొండారెడ్డిపల్లి

విద్యుత్ పరికరాలు బిగించనున్నట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మేనేజర్ కె. మనోహర్ రెడ్డి తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామం సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 10.53 కోట్లు . అందులో రూ.7.96 కోట్ల వ్యయంతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు కేటాయించారు. సౌర విద్యుత్ కు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.3.56 కోట్లు , ప్రీమియర్ ఎనర్జీస్ కంపెనీ నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) నిధుల నుంచి రూ 4.092 కోట్లు భరించారు. మరో రూ 2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చు చేశారు. ప్రతి ఇంటి నుంచి నెలకు 360 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.(ప్రతి కె డబ్ల్యూ కు 120 యూనిట్ల అవుతుంది) ఇండ్ల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను , ఇంటి వినియోగానికి పోగా,మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశారు. గ్రిడ్ కు పంపే విద్యుత్ యూనిట్ కు రూ 5.25 చొప్పున చెల్లించుటకు లబ్ధిదారులతో విద్యుత్ పంపిణీ సంస్థ ఒప్పందం చేసుకున్నది. సెప్టెంబర్ నెలలో విద్యుత్ గ్రిడ్ కు గ్రామం మొత్తం నుండి సుమారు ఒక లక్ష యూనిట్ల విద్యుత్ ఎగుమతి అయింది. తద్వారా రూ 5 లక్షలు ఆదాయాన్ని గ్రామస్తులు ఒక నెలలోనే ఆర్జించారు.

# వైసీపీ చేసిన పాపాలను మోయాల్సి వస్తోంది..

## మంత్రి ఆనం



**కృష్ణ,(నినాదం)::** తిరుమల పరకామణి అంశంపై శాసనమండలిలో వివరణ చేశామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. కృష్ణా జిల్లా తోట్లవల్లూరులో ఆదివారం మంత్రి ఆనం పర్యటించారు. గ్రామంలోని తోటల శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ముందుగా మంత్రికి ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వేద పండితులు, దేవాలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సనాతన ధర్మం పాటిస్తూ.. ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. పూర్తి శాస్త్రోక్తంగా దేవాలయాల్లో భగవంతునికి పూజా కైంకర్యాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తిరుమలలో పరకామణి విషయంలో శాసనసభ స్పీకర్ సమయం ఇవ్వకపోవటం వల్ల మాట్లాడలేకపోయామని చెప్పుకొచ్చారు. శాసన మండలిలో పరకామణి విషయంలో వివరణ ఇచ్చామని పేర్కొన్నారు. సందర్భానుసారంగా రాబోయే రోజుల్లో పరకామణి విషయంలో పూర్తి వివరాలు చెబుతామన్నారు. రాష్ట్రంలో 361 దేవాలయాల పునర్నిర్మాణానికి రూ.500 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

# మళ్లీ భారీ ఎన్‌కౌంటర్

**రాయపూర్, సెప్టెంబర్ 28,(నినాదం)::** ఛత్తీస్‌గఢ్ - ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. కాంకేర్ జిల్లా దుమార్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి ఆదివారం భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా దళాలపైకి కాల్పులు ప్రారంభించారు. ఈ వెంటనే భద్రతా దళాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి.

దీంతో ఇరు వైపులా హెూరాహెూరీగా కాల్పులు జరిగాయి. కొన్ని గంటల తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు ముందుకు వెళ్లాయి. ఈ కాల్పులు జరిగిన ప్రాంతంలో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని స్వాధీనం చేసుకున్నాయి. అలాగే ఈ సంఘటన స్థలంలో కొన్ని ఆయుధాలను సైతం భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ తర్వాత ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం కుంబింగ్ ఆపరేషన్‌ను భద్రతా దళాలు చేపట్టాయి.

2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా మావోయిస్టుల ఏరివేతకు చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి. దీంతో మావోయిస్టుల్లో పలువురు అగ్రనేతలు సైతం వివిధ సమయాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నెలకొరిగారు. అలాగే వందల మంది మావోయిస్టులు మరణించారు. ఇక పలువురు మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో దాదాపు 71 మంది మావోయిస్టులు.. ఒకే సారి రాష్ట్ర ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్ట్రం మహారాష్ట్ర, జార?ండ్‌లలో సైతం అడపాదడపా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్న విషయం విదితమే.

# 8రాష్ట్రాలకు 470 మంది

320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారు. ఎన్నికల పరిశీలకులు బిహార్‌లోని నియోజకవర్గాలతోపాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్), ఘాట్‌సిలా (జారా?ండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), డంపా (జార?ండ్), నువాపడా (ఒడిశా)లో పని చేయనున్నారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల్లో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది. రాజ్యాంగంలోని 324వ నిబంధన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 20బి కింద తమకు లభించిన ప్లీనరీ పవర్స్‌తో పరిశీలకులను నియమించినట్లు ఈసీ తెలిపింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ ఈసీ పర్యవేక్షణ, క్రమశిక్షణ కింద వీరు పనిచేస్తారని వివరించింది.

# యువతుల్ని నమ్మించి తీసుకెళ్లి..

అర్జెంటీనా: ఓ డ్రగ్ డీలింగ్ గ్యాంగ్ దారుణానికి ఒడిగట్టింది. ముగ్గురు యువతుల్ని నమ్మించి తీసుకెళ్లి అత్యంత పాశవికంగా ప్రవర్తించింది. ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లో వారిని చిత్ర హింసలకు గురి చేసి ప్రాణాలు తీసింది. ఈ దారుణ సంఘటన అర్జెంటీనాలో ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బ్యూనోస్ ఎరెస్ ప్రావిన్స్‌కు చెందిన మొరేనా వర్డీ, బ్రెండా డెల్ క్యాస్టిలో, మరో యువతి కుటుంబసభ్యులకు తెలియకుండా పడుపు వృత్తి కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్ అమ్మకాల్లో కూడా భాగం అయ్యారు. కొన్నిరోజుల క్రితం ఆ ముగ్గురు తెలివి తక్కువ పని చేశారు. ఏ డ్రగ్ డీలింగ్ గ్యాంగ్‌లో అయితే పని చేస్తున్నారో ఆ గ్యాంగ్ నుంచి వీరు కొంత మొత్తం డ్రగ్స్ దొంగిలించారు. ఈ విషయం ఆ గ్యాంగ్ లీడర్‌కు తెలిసింది. అతడు ఆగ్రహంతో ఊగిపోయాడు. ఇకపై తన గ్యాంగ్‌లో పని చేసే వారు ఎవ్వరూ డ్రగ్స్ దొంగలించకుండా ఉండటానికి ఓ క్రూరమైన నిర్ణయానికి వచ్చాడు. ముగ్గురు యువతుల్ని నమ్మించి తన డెన్‌కు తీసుకెళ్లిపోయాడు. తర్వాత వారిని ఓ చోట బంధించి చిత్ర హింసలకు గురి చేయటం మొదలెట్టాడు. దీన్నంతా ఇన్‌స్టాగ్రామ్‌లో లైవ్ స్ట్రీమింగ్ పెట్టాడు. వేళ్లు కత్తిరించాడు.. గోళ్లు పీకాడు.. విచక్షణా రహితంగా కొట్టి చంపేశాడు. మంగళవారం వారి శవాలు కుటుంబసభ్యులకు చిక్కాయి. బుధవారం కుటుంబసభ్యులు వారికి అంత్యక్రియలు నిర్వహించారు. ముగ్గురు యువతుల దారుణ హత్యతో బ్యూనోస్ ఎరెస్ ప్రావిన్స్ ఒక్కసారిగా ఉలిక్కి పడింది. జనం పెద్దఎత్తున నిరసనలకు దిగారు. బ్యూనోస్ ఎరెస్ వీధులన్నీ జనాలతో కిక్కిరిసిపోయాయి. ఇక, ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముగ్గుర్నీ డ్రగ్ డీలింగ్ గ్యాంగ్ హింసించి చంపినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఓ నిందితుడ్ని పోలీసులు పట్టుకుని విచారిస్తున్నారు. అతడి వద్ద నుంచి చిత్ర హింసలకు సంబంధించిన ఓ వీడియోను స్వాధీనం చేసుకున్నారు.

# పదేళ్లు సమయం ఇవ్వండి..

రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. అందుకే ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నానికి 12 లేన్ల రోడ్డు వేయబోతున్నాం. ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ, స్కిల్ వర్సిటీలను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. డిసెంబర్ నుంచి ముఖ్యమైన కార్యక్రమాలు ఎఫ్‌సీడీఏ నుంచే చేపడతాం. సింగరేణికి పదెకరాల భూమి ఫ్యూచర్ సిటీలో కేటాయిస్తాం. ఏడాది తిరిగే లోగా సింగరేణి కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలి" అని రేవంత్‌రెడ్డి తెలిపారు

# చైనా మాజీ మంత్రికి మరణశిక్ష..

ఎటువంటి కొత్త నేరాలకు పాల్పడకపోతే ఆయన శిక్షను జీవిత ఖైదుగా మార్చే అవకాశం ఉంటుంది. అవినీతి ఆరోపణలు రావడంతో 2024 నవంబర్‌లో చైనా కమ్యూనిస్ట్ పార్టీ టాంగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించింది. ఆరు నెలల తర్వాత ఆయనను పదవి నుంచి తొలగించింది. అప్పటి నుంచి కేసు విచారణలో ఉండగా తాజాగా న్యాయస్థానం తీర్పు వెల్లడించింది

# యువతకు ఉన్నత విద్యావకాశాలు

గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఇది బలమైన వేదిక అవుతుందన్నారు. విద్యా రంగంలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ కొత్త అధ్యయనం సృష్టిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ గిరిజన సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక వసతులను సమకూర్చుతామని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు, హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. యూనివర్సిటీ ఏర్పాటు వల్ల విద్యా రంగం, జిల్లా అభివృద్ధికి సహకారం ఏర్పడుతుందని విద్యార్థులు, యువత, స్థానికులు అందరూ ఈ యూనివర్సిటీ ద్వారా అద్భుత ఫలితాలను రాణిస్తారన్నారు. ప్రజా ప్రభుత్వం గిరిజన సంక్షేమం, విద్యా అవకాశాలను ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, యూనివర్సిటీ ఏర్పాటు



ములుగు జిల్లాకు గౌరవాన్ని కలిగించడమే కాక, విద్యా రంగంలో కొత్త మైలురాయిని సృష్టిస్తుందన్నారు.

**లోకల్ విద్యార్థులకు 80 శాతం అడ్మిషన్..**

మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు కాబోతున్న సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీలో 80 శాతం స్థానిక విద్యార్థులకు ప్రవేశ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా ప్రాంతీయ ప్రతిభను వెలికి తీయడానికి ముఖ్యమైన వేదికగా మారుతుందని తెలిపారు. స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని గిరిజన యూనివర్సిటీ అన్ని అవకాశాలు అందుబాటులో వస్తాయని అన్నారు. అన్ని హంగులతో ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు, హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటుచేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమ్మక్క- సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ద్వారా, యువత సుస్థిరమైన భవిష్యత్తుకు పునాది వేసినట్లు అవుతుందని సమాజానికి, జిల్లా అభివృద్ధికి, గిరిజన సంక్షేమానికి అభివృద్ధిలో మార్గదర్శిగా నిలుస్తుందని అన్నారు.

**విద్యాభివృద్ధికి పెద్దపీట**

ఆదిలాబాద్ ఎంపీ జి నాగేష్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. రూ.24 కోట్లతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలోని గిరిజనుల విద్యాభివృద్ధి కోసం వారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసేలా, ఆర్థిక అభివృద్ధిలో కూడా యూనివర్సిటీ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. త్వరలోనే క్యాంపస్ నిర్మాణం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని , కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో యూనివర్సిటీ నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి సెంట్రల్ గిరిజన యూనివర్సిటీని మంజూరు చేసినందుకు దేశ ప్రధాని, స్థానిక కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ వేగవంతంగా ఏర్పాటు చేసే విషయంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్ తో కలిసి ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారామ్ నాయక్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం..

దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ ఏడాది నవంబర్ నుంచి యూనిట్‌కు 13పైసలు మేర విద్యుత్ ఛార్జీలు తగ్గనున్నాయని ఆయన వివరించారు. ప్రొవిజనల్ కలెక్షన్ పేరిట 2023 - 24లో యూనిట్ 40పైసలు ధరను జగన్ ప్రభుత్వం ఫిక్స్ చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనిని 13పైసలకు కూటమి ప్రభుత్వం తగ్గించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళికలు లేకుండా షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లతో ప్రజలపై భారం మోపిందని విమర్శించారు.

17 శాతం ఉన్న షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం 6.8 శాతానికి తెచ్చిందన్నారు. స్వాపింగ్ విధానం ద్వారా పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో విద్యుత్ ఇచ్చి పుచ్చుకునే దిశగా పని చేస్తున్నామన్నారు. ఏఐ, ఐటీ పరిజ్ఞానం ద్వారా వాతావరణ పరిస్థితులు అధ్యయనం చేస్తూ విద్యుత్ డిమాండ్ అంచనా వేయగలుగుతున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను ఆదాయ వనరుగా మాత్రమే చూసిందని చెప్పారు. విద్యుత్ రంగంపై సీఎం చంద్రబాబుకు అపార అనుభవం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కారణంగా విద్యుత్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఆదాయం సమకూరుస్తున్నారన్నారు. 2014లో లోటు విద్యుత్‌తో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ ప్రయాణం 2019 నాటికి మిగులు విద్యుత్ సాధించిందని.. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ డిమాండ్ అవసరాలకు తగ్గట్టుగా విద్యుత్ అవసరాలు తీర్చలేక మళ్లీ లోటు విద్యుత్ అందించిందని విమర్శించారు. 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల మీద నేరుగా రూ. 18 వేల కోట్లు ట్రూ అప్ ఛార్జీలు భారం మోపారంటూ వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో రూ. లక్షా 25 వేల కోట్ల మేర జగన్ విద్యుత్ వ్యవస్థకు నష్టం కలిగించారని వివరించారు.

జగన్ పీపీఏ రద్దు చేయటం వల్ల ఉత్పత్తయిన విద్యుత్‌ను వాడుకో లేక పోయామన్నారు. అంతర్జాతీయ సమాజంలో తలదించుకోవటంతో రూ. 9వేల కోట్లు పెనాల్టీగా కట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు. విద్యుత్ వ్యవస్థను అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత వైఎస్ జగన్‌దేనని ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ కుండ బద్దలు కొట్టారు. 15 నెలలుగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి అనతికాలంలో విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందన్నారు. పీఎం సూర్యఘర్, కుసుమ్, బ్యాటరీ స్టోరేజ్ విధానం, డిమాండ్‌కు తగ్గట్టు ఉత్పత్తి పెంచుతూ తీసుకొచ్చిన సంస్కరణలతో ఛార్జీలు తగ్గించగలిగామని వివరించారు. ప్రతీ ఏటా 5 శాతం మేర పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా ఉత్పత్తిపైనా దృష్టి సారిస్తున్నామన్నారు. బ్యాటరీ స్టోరేజీ విధానంతో పాటు, స్వాపింగ్ విధానం వంటి వినూత్న విధానాలతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను తక్కువ ఖర్చుకే ఇస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు.

# అసెంబ్లీలో బాలయ్య వివాదం

## ఓటుకు నోటు కేసుపై పేర్ని

## నాని మళ్లీ సంచలన వ్యాఖ్యలు

**అమరావతి,(నినాదం):** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సైకో అంటూ అసెంబ్లీలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణచేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. అయితే మాజీ మంత్రి పేర్నినాని ఓ చానల్ డిబేట్‌లో మాట్లాడుతూ నిర్మాతపై బాలయ్య జరిపిన కాల్పుల ఘటన గుర్తు చేశారు. డాక్టర్లను మేనేజ్ చేసి మెంటల్ సర్టిఫికెట్ తెచ్చుకున్నారని తెలిపారు. నారా, నందమూరి ఫ్యామిలీలు ప్రాధేయపడటంతోనే బాలకృష్ణను ఆ రోజు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వద%తీ%లేశారని చెప్పారు. అలాగే చంద్రబాబును మాజీ సీఎం కేసీఆర్ కూడా వదిలేశారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో రూ. 50 లక్షలు ఇస్తూ అడ్డంగా దొరికిపోయినా చంద్రబాబును కేసీఆర్ ఏం చేయలేదని తెలిపారు. కేసీఆర్, వైఎస్ వల్లే ఓటుకు నోటు కేసులో చంద్రబాబు, నిర్మాతపై కాల్పుల ఘటనలో బాలకృష్ణ బయటపడ్డారని పేర్ని నాని పేర్కొన్నారు.

## మావోయిస్టులను చంపాలనే

# ఉద్దేశం మాకు లేదు

మావోయిస్టులు ఆయుధాలు విడిచిపెట్టాల్సిందే అని అన్నారు. లొంగిపోవాలనుకుంటే కాల్పుల విరమణ అవసరం లేదని చెప్పారు. లొంగిపోయిన వారికి తప్పకుండా పునరావాసం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. భారత్‌లో మావోయిజం కేవలం ఆయుధాలతోనే అంతం కాదని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం మావోయిజం వెనుక ఉన్న సిద్ధాంతాలపై పోరాటం చేయాలని చెప్పారు. ప్రధాని మోడీ నేతృత్వంలో 2026 మార్చి 31 నాటికి భారత్‌లో పూర్తిగా మావోయిజాన్ని అంతం చేస్తామని పునరుద్ఘాటించారు. మావోయిస్టులను చంపాలనే ఉద్దేశం తమకు లేదని.. అరెస్ట్ చేసే అవకాశం వస్తే తప్పకుండా వారిని అదుపులోకి తీసుకుంటాం. ప్రభుత్వ విధానాలతో 881 మంది సరెండర్ అయ్యారు.. వారికి పునరావాసం కల్పించామని అన్నారు.



# దక్షిణ కొరియాలో మంత్రుల బృందం పర్యటన

## చియాంగ్‌గేచెఒన్ వాగును పరిశీలించిన బృందం

**అమరావతి, సెప్టెంబర్ 28:** రాజధాని అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఆ క్రమంలో రాజధాని నిర్మాణంలో భాగంగా చేపట్టాల్సిన నిర్మాణాలపై స్పష్టత కోసం మున్సిపల్ మంత్రి పి. నారాయణ సారథ్యంలో మంత్రి బీ సీ జనార్దన్ రెడ్డితోపాటు ఉన్నతాధికారుల బృందం తాజాగా దక్షిణ కొరియాలో పర్యటిస్తోంది. అందులోభాగంగా చియాంగ్‌గేచెఒన్ వాగును ఆదివారం ఈ బృందం పరిశీలించింది. ఏపీ ఈడీబీ (ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు) ఆధ్వర్యంలో దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ఈ బృందం పర్యటిస్తోంది.

90వ దశకంలో పూర్తిగా మురుగునీరు, తీవ్ర కాలుష్య కారకంగా ఈ వాగు ఉండేది. ఆ తర్వాత ఈ వాగును అత్యంత పరిశుభ్రంగా మార్చారు. ఈ నేపథ్యంలో ఈ చియాంగ్‌గేచెఒన్వా గును వారు పరిశీలించారు. 2003 %-% 2005 మధ్య కాలంలో సియోల్ నగరంలో మెరుగైన వాతావరణం కల్పించడం కోసం చియాంగ్‌గేచెఒన్ ప్రాజెక్టు పునరుద్ధరణకు స్థానిక ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో ఈ వాగు పరిసర ప్రాంతాలు అత్యంత ఆహ్లాదకరంగా మార్చింది. మరి



ముఖ్యంగా గతంలో అత్యంత మురికిగా.. కాలుష్య కారకంగా ఉన్న చియాంగ్‌గేచెఒన్ వాగులోని నీరు.. ప్రస్తుతం ఎంతో స్వచ్ఛంగా మారింది. అలాగే ఆ ప్రాంతంలోని గాలి నాణ్యత సైతం పెరిగింది. శబ్ద కాలుష్యం తగ్గింది. తద్వారా జీవవైవిధ్యం మెరుగుపడింది. మరోవైపు ఈ పర్యటనలో భాగంగా.. నామీ ద్వీపం సీఈవో మిన్ క్యోంగ్ వూ తో మంత్రుల బృందం సమావేశమైంది. దక్షిణ కొరియాలో సహజ సిద్ధమైన, సాంస్కృతిక, సాంప్రదాయక పర్యాటక ప్రదేశంగా నామీ ఐలాండ్ ఉంది. దేశ రాజధాని సియోల్‌లోనే అతి పెద్ద పర్యాటక ప్రాంతంగా ఈ ఐలాండ్ వర్ధిల్లుతోంది. ఇక్కడి అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లలలో ఏడాది పొడవునా సంగీత ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రపంచ పర్యాటకులను ఈ ఐ ల్యాండ్ విశేషంగా ఆకర్షిస్తుంది.

అలాంటి వేళ.. నామీ ద్వీపం అభివృద్ధి, పర్యాటకులను ఆకట్టుకునేందుకు తీసుకున్న చర్యలపై సీఈవోతో మంత్రి నారాయణ ఈ సమావేశంలో చర్చించారు. 4,60,000 చ.మీ.విస్తీర్ణంలో అందమైన చెట్లు, పూల మొక్కలతో పర్యాటకులను ఈ నామీ ద్వీపం విశేషంగా ఆకర్షిస్తుంది. అమరావతిని బ్లూ - గ్రీన్ సిటీగా రూపుదిద్దడంలో నామీ ఐలాండ్‌లో అనుసరించిన విధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి నారాయణ బృందం నిర్ణయించినట్లు సమాచారం.

ఆంధ్రప్రదేశ్‌లోని నదులు, కాలువలు, వాగులు కాలుష్ కారకంగా మారాయి. ఈ నేపథ్యంలో వాటిని పునరుద్ధరించేందుకు మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తుంది. అలాగే అమరావతితోపాటు పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారు ఈ పర్యటనలో భాగంగా అధ్యయనం చేస్తున్నారు. ఈ పర్యటనలో మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డితోపాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు కన్నబాబు, ఎం. టి. కృష్ణబాబు తదితరులు ఉన్నారు.

## ఎన్‌పీఎస్‌లో అఖిలభారత సర్వీసు అధికారులకు

# ప్రభుత్వం జమ చేసే వాటా పెంపు

**అమరావతి,(నినాదం):** పెన్షన్ స్కీమ్‌లో భాగంగా అఖిల భారత సర్వీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసే వాటా మొత్తాన్ని సర్కారు పెంచింది. న్యూ పెన్షన్ స్కీంలో ప్రభుత్వం జమ చేసే వాటాను 10 శాతం నుంచి 14 శాతానికి పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. పెంచిన వాటాను 2019 ఏప్రిల్ 1 నుంచి వర్తింప జేయాలని ఆదేశాల్లో తెలిపింది. డిప్యుటేషన్ పై రాష్ట్రంలో పనిచేసే ఏఐఎస్, సీసీఎస్ అధికారులకూ ఆదేశాలు వర్తింపజేయాలని నిర్ణయించారు. తగు చర్యలు తీసుకోవాలని మంగళగిరిలోని ట్రెజరీలు, ఖాతాల డైరెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీచేశారు.

# ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక



**అమరావతి,సెప్టెంబర్5(నినాదం)** ఏపీలో కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎగువ ప్రాంతంలోని వరద నీరు అంతా ప్రకాశం బ్యారేజీలోకి చేరడంతో వరద ఉధృతి కొనసాగుతోంది. బ్యారేజీలో ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5.62 లక్షల క్యూసెక్కులకు చేరింది. దీంతో 69 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. ఇప్పటికే లంక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యారేజీ నుండి భారీగా కృష్ణా నదిలో చేరుతుండటంతో వరదల దృష్ట్యా సరిహద్దు మండలాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు. కొల్లూరు మండల కంట్రోల్ రూమ్ నంబర్ 77948 94544 కాగా భట్టిప్రోలు మండల కంట్రోల్ రూమ్ నంబర్ 81798 86300గా ప్రకటించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంప్రదించాలని తెలిపారు.

# అగ్రరాజ్యం సఖ్యతతో ఉండాలి..

## ఆంక్షలతో కాదు: వెంకయ్య నాయుడు

విశాఖపట్నం: ప్రజాస్వామ్య పరిపాలనలో ఆంక్షలు సరికాదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. విశాఖపట్నంలో వైవీ సత్యనారాయణ రాసిన 'బిజినెస్ ఎథిక్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా విధిస్తున్న ఆంక్షలపై వెంకయ్యనాయుడు స్పందించారు. "అగ్రరాజ్యం సఖ్యతతో ఉండాలి కానీ.. ఆంక్షలతో కాదు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న తీరుతో మనపై అమెరికా ఆంక్షల ప్రభావం చూపలేదు. స్వదేశీ వస్తు నియమాన్ని ప్రోత్సహించాలి.. పాటించాలి. ఇప్పటితరం పిల్లలకు నైతికత, విలువలు నేర్పాలి" అని వెంకయ్య నాయుడు అన్నారు.

# వరుణుడు ఉగ్రరూపం..

## కర్నూలు జిల్లా అతలాకుతలం



కర్నూలు: కర్నూలు జిల్లా లో వరుణుడు ఉగ్రరూపం దాల్చాడు. ఎడతెరిపి లేకుండా కురిశాడు. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పలు కాలనీలు నీట మునిగాయి. విద్యుత్ స్తంభాలు సైతం నేలకొరిగాయి. వర్షాల దెబ్బకు పంట పొలాలు ధ్వంసం అయ్యాయి. అత్మకూరులో 10 మండలాల్లో పంటలు పూర్తిగా నీటమునిగాయి. 30 గ్రామాలు జలమయం అయ్యాయి. సిద్దాపురం చెరువులో 21 అడుగులకు వర్షపు నీరు చేరింది. దీంతో ఒక్కసారిగా ఉప్పొంగింది. బైర్లూటి, గాలేరు అలుగులు రోడ్లపైకి పారాయి. దీని ఎఫెక్ట్‌తో అటుగా వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. మొక్కజొన్న, కంది, సోయాబీన్, పత్తి, అరటి, టమాటో,ఉల్లి, పసుపు పంటలు నీళ్ల పాలయ్యాయి. మట్టి మిద్దెలు, పూరిళ్లు నేలకూలిపోయాయి. శ్రీశైలం బ్యాక్ వాటర్ కృష్ణా తీర ప్రాంత గ్రామాలను తాకాయి. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. వర్షాలు తీవ్ర నష్టాలు చేశాయని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని వరద బాధితులు కోరుతున్నారు.

# కన్నుల పండువగా శ్రీవారి గరుడ వాహన సేవ



**తిరుమల:** తిరుమల సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ప్రస్తుతం తిరుమల కొండపై శ్రీవారి గరుడవాహన సేవ కొనసాగుతోంది. తిరుమల వీధుల్లో గరుడ వాహనంపై మలయప్పస్వామి సాక్షాత్కరిస్తున్నారు. దీంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. గరుడవాహన సేవను చూసి తరించిపోతున్నారు. గోదాదేవి సమర్పించిన సుపుష్ప మాలికలను ఈ ఐదవ రోజున స్వామివారు ధరించి ఉన్నారు. మకరకంఠ లక్ష్మీహారం సమగ్ర మాలలను యదదావించి గరుడ వాహనంపై ఉన్న దేవదేవుడిని దర్శించుకుంటున్నారు. గరుడిడిపై ఉన్న స్వామిని మొక్కవోని దీక్షతో భక్తులు చేతులు ఎత్తి నమస్కరిస్తున్నారు. ఇలా చేస్తే ఎంతో పుణ్యాన్ని స్వామివారు ప్రసాదిస్తారని భక్తులు చెబుతున్నా



# శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు

**అమ్మవారిని దర్శించుకున్న జాతీయ బిసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజీ ఆచారి**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 28 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం ఎడవ రోజు గా 37 వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. ఆదివారం 7 వ రోజు శ్రీ శాకాం బరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు, దంపతలచే కుంకుమార్చన కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి పార్టీ నాయకులు శాకాంబరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయనకు దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణ కుంభం తో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ మన పెద్దలు సంపద, సనాతన ధర్మం, హిందూ సంస్కృతి సంప్రదా యాలను మనకు అందించారని ఇప్పుడు సంపదను కాపాడుకుంటూ, సనాతన ధర్మాన్ని మన పిల్లలకు నేర్పాడం లేదు అని అన్నారు, దైవ భక్తి,దేవతల చరిత్ర గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆచారి ని,కండె హరిప్రసాద్ ను, స్థానిక బిజెపి పార్టీ నాయకులను దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. అనతరం పట్టణానికి చెందిన జే ఎస్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు శేఖర్ ఆధ్వర్యంలో చిన్నరులచే నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది డాన్స్ మాస్టర్ శేఖర్ ను చిన్నారులను మెమెంటో తో సన్మానం చేశారు. ఆనంతరం వాసవి క్లబ్ అంతర్జాతీయ ఆధ్వర్యంలో పది, ఇంటర్, డిగ్రీ లో 98 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు 10 వేల రూపాయల స్కాలర్ షిప్ పట్టణానికి చెందిన 5 మంది విద్యార్థులకు వాసవి క్లబ్ అంతర్జాతీయ



ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు, అధ్యక్షుడు బాదం రాఘవేందర్ లు అందజేశారు. ఈసందర్భంగా దేవాలయం చైర్మన్, వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉన్నత చదువులకు ఎంతో సహాయంగా ఉంటుందని తాను ఇలాంటి ప్రోత్సాహం కోసం 5 లక్షలు 50 మందికి కి సహాయం అందించడం జరిగింది అన్నారు. ఆదే విధంగా సంప్రదాయ బద్ధంగా దుస్తులు అలంకారం తో దేవాలయానికి వచ్చిన మహిళల కు లక్కీ డ్రా ద్వారా ఎంపికైన ఇద్దరికీ రాచూరి రాంమోహన్ సహకారంతో బహుమతులు అందజేశారు. ఆనంతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్చరీ ఛాంపియన్ చికిత మహిళలందరికీ రోల్ మోడల్

**ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 28 (నినాదం) :** ఇటీవల కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా (అండర్-21 విభాగం) ఫైనల్ మ్యాచ్ లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్ పై గెలుపొంది వరల్డ్ ఛాంపియన్ గా నిలిచి భారతదేశ ఖ్యాతిని చాటుతూ తెలంగాణ కీర్తి పతాకం ఎగరేసిన పెద్దపల్లికి చెందిన తానిపర్తి చికిత ఆదివారం బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా గత నెల ఆగస్టు నెలలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో చికిత ప్రదర్శించిన ప్రతిభను ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కు వివరించారు.. ఆర్చరీ పోటీల్లో చిఖిత అసాధారణమైన ప్రతిభ, అచంచలమైన విశ్వాసంతో విజయం సాధించి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి దేశానికి, తెలంగాణకు గర్వకారణంగా నిలిచారని ఆయన




ప్రశంసించారు.చికిత సాధించిన ఈ విజయం మహిళల ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలకు నిదర్శనం. ఈ విజయం కేవలం చికిత ఒక్కరిదే కాదు, ఇది దేశం గర్వించదగ్గ విషయం అని కొనియాడుతూ చికితకు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య లక్ష



రూపాయలను ఆర్థికసాయం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆడబిడ్డను క్రీడల్లో రాణించడానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ చికితలోని ప్రతిభను వెలికితీయడానికి తోడ్పడిన ఆమె తల్లిదండ్రులను ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అభినందించారు..

# కాంగ్రెస్ పార్టీ ప్రతి హామీని నెరవేర్చాలి

**ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది**
**50వేల కోట్ల రుణమాఫీని మరిచిపోయారు**
**యూరియా అడిగితే కేసులు పెడుతున్నారు**
**ప్రజలు కాంగ్రెస్ పట్ల విసుగు చెందారు**
**కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ప్రభుత్వం**
**: మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి**

**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 28 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 22 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఆదివారం చివ్వేంల మండలం,ఉండ్రుగొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు . ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో భాగంగా 6 గ్యారెంటీ పథకాలను 420 హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా మీనమేషాలు లెక్కబెడుతుందని విమర్శించారు. 50 వేల కోట్ల రుణమాఫీ




చేయాల్సి ఉండగా కేవలం 17 వేల కోట్ల రూపాయల రుణమాఫీని మాత్రమే విడుదల చేశారని ఆర్థిక శాఖ చెబుతున్నాయని ఇంకా 33 వేల కోట్ల రూపాయలు రైతులకు బాకీ ఉందని అన్నారు. 15 వేల రూపాయల రైతు భరోసా ఇస్తానని నమ్మ పలికారని నేడు ప్రతి ఎకరానికి కాంగ్రెస్ పార్టీ 19 వేల రూపాయలు బాకీ ఉందని కాంగ్రెస్ పార్టీ వచ్చిన మొదటి నెలలోనే ప్రతి గృహినికి 2500 ఇస్తామని చెప్పి నేటి వరకు ఆ హామీని నెరవేర్చలేదని ఆ విధంగా చూస్తే ప్రతి మహిళకు 55 వేల రూపాయలు బాకీ ఉందని అన్నారు. వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు చేయూత



పెన్షన్ పెంచుతామని చెప్పి అధికారులకి రాగానే వాటిని మర్చిపోయారని పేర్కొన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క శాఖ మాత్రం బాగా పనిచేస్తుందని అది కమిషన్ల శాఖ అని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి ప్రశ్నిస్తే కోపం వస్తుందని యూరియా తమకు రాలేదని సోషల్ మీడియాలో పెడితే చోటామోటా నాయకులు ఫోన్ చేస్తే వెంటనే వారిని అరెస్టు చేసి చిత్రహింసలకు గురి చేస్తున్నారని అన్నారు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు ఉందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విసుకు చెందారని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేయాలని కమిషన్లు కేసులు మీద దృష్టి పెట్టకుండా ప్రజలపై దృష్టి పెడితే బాగుంటుందని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై ప్రజల అభిప్రాయం సేకరించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్28(నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లో రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ పై డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. గాజులరామారం చౌరస్తాలోని పలు షాప్స్ లలో షాప్ యాజమాన్యాని, వారి కస్టమర్స్ నుంచి అబిప్రాయం సేకరించడం జరిగింది. నిత్యవసర వస్తువులపై జిఎస్టి తగ్గడం వల్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, గాజులరామారం డివిజన్ అధ్య క్షులు సాయినాథ్ నేత, డివిజన్ ప్రధాన కార్యదర్శి జ్ఞాని ఈశ్వర్, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు మురళీకృష్ణ, డివిజన్ సీనియర్ నాయకులు నరేష్ గౌడ్, బండారి శ్రీధర్, శ్రీనివాస్ పటేల్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# యూని ప్లానెట్" ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ప్రారంభం

**యువత విదేశాల్లో విద్యనభ్యసించినా మన దేశాభివృద్ధికై సేవలందించాలి**
**పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్.. ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ ఫెయిర్ మౌంట్ స్క్వేర్ లో పటోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "యూని ప్లానెట్" ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కేంద్రంను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, ఆంధ్రప్రదేశ్ వైసీపీ నాయకులు బైరెడ్డి సందీప్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశీ విద్యపై రోజురోజుకు పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యా - ఉపాధి వైపుగా యువత దృష్టిసరిస్తున్నారని పేర్కొన్నారు. మన దేశ యువత ఎక్కడ విద్యనభ్యసించినా మన దేశాభివృద్ధికై, యువతకు ఉపాధివైపుగా సేవలందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూని ప్లానెట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భారత్ అన్ని రంగాల్లో ప్రపంచంలోనే సర్వోన్నతంగా
# ఎదిగిన నాడు ఆర్ఎస్ఎస్ లక్ష్యం పూర్తవుతుంది

**అప్పాల ప్రసాద్ జీ**
**ప్రగతినగర్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన విజయదశమి ఉత్సవం**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (నినాదం) :** "రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఏర్పడిన ఈ వంద సంవత్సరాలలో దేశం కోసం ఏమేమి చేశాము, ఇక ముందు ఏమేమి చేయాలి" అన్నది చర్చించుకోవడానికే ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని తెలంగాణ సామాజిక, సమరసత సంయోజక్, అఖిలభారత కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ పేర్కొన్నారు. ప్రగతినగర్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పట్టాభి రామాంజనేయ దేవస్థానంలో జరిగిన విజయదశమి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ పంచపరివర్తన్ విషయాలైన "కుటుంబ ప్రబోధం, సామాజిక సమరసత, పర్యావరణం, స్వదేశీ, పౌర నియమాలు,బాధ్యతలు" అనే ఐదు అంశాలపై వివరంగా, సోదాహరణంగా చర్చించారు. ముస్లిమ్ దురాక్రమణదారుల దాడులు, దండయాత్రల కారణంగా ప్రపంచంలోని ఎన్నో దేశాల నాగరికతలు, ఘన సంస్కృతులు, ఆచార సంప్రదాయాలు పూర్తిగా ఎలా తుడిచిపెట్టుకు పోయాయో వివరించారు. ఎన్నో దుష్టుల దాడులను తట్టుకొని మన దేశం, మన సం స్కృతి బలంగా నిలిచి దినదినప్రవృద్ధమానమవు తున్నదంటే, దానికి కారణం బలమైన వసుధైక కుటుంబ భావనతో కూడిన మన కుటుంబ వ్యవస్థేనన్నారు. అటువంటి కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత, మన పిల్లలకు చదువు, సంపాదన మాత్రమే కాకుండా సంస్కారం, విలువలు నేర్పించాలని బోధించారు. లవ్ జిహాద్ పేరుతో కులాల ప్రకారం ధర నిర్ణయించి మరీ హిందూ అమ్మాయిలను బలి చేస్తున్నారని, అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎన్నో ఉన్నత ఆశయాలు, పరమోన్నతమైన నాగరికత, విజ్ఞానం



కలిగిన ఈ దేశం ఎందుకు ప్రపంచ దేశాలచే పరిహసించబడింది? అని ప్రశ్నిస్తూ, "మనం కేవలం కుటుంబం, చదువు, సంపాదన వరకే చూసుకుంటున్నామని, పక్కవారి కోసం, దేశం కోసం ఏమాత్రం పని చేయడం లేదని" అంటూ, దేశం కోసం కొంత సమయాన్ని కేటాయించాలని కోరారు. స్వదేశీ వస్తువులను కొనవలసిన ఆవశ్యకతను వివరించి, ఉత్తమ పౌరులుగా మన బాధ్యతలను నిర్వర్తించాలని ఉద్బోధించారు. దేశంలో ఉన్న పరిస్థితులను ఆకళింపు చేసుకున్న డా? కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, మన దేశానికి పట్టిన రోగానికి సరైన ఔషధం 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్' రూపంలో ఇచ్చారని, ఆ సంఘం వందేళ్లుగా ఎటువంటి చీలికలు, పేలికలు కాకుండా, నాయకత్వ సమస్యలు లేకుండా నిరంతరం దేశం కోసం పని చేస్తోందని, ఆ సంఘం శతాబ్ది ఉత్సవాలను మనమీనాడు జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా? మేజర్ నిఖిలేశ్ మాట్లాడుతూ సంఘ స్వయంసేవకులు దేశం కోసం నిస్వార్థంగా పని చేస్తూ దేశాన్ని 2047నాటికి ప్రపంచంలో నెంబర్ ఒన్ స్థానానికి తీసుకెళుతున్నారని పేర్కొన్నారు. ఉత్సవానికి ముందుగా మహిళలు లలితా సహస్రనామ పారాయణం కావించారు. కార్యక్రమం మొదట అమ్మవారి పూజ, ఆయుధ పూజ, చివరన ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ గణవేషధారి స్వయంసేవకులతో పాటు పుర ప్రముఖులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Chola
Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ది సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేదీ & చెల్లించవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం.(లు).: HL04ERI000036734<br>1. శ్రీ/శ్రీమతి సాగర్ చెట్టిమల్లె<br>2. శ్రీ/శ్రీమతి సౌమ్య చిట్టిమల్ల<br>చిరునామా: ఇంటి నెం. 19-8-110, లక్ష్మీ నగర్, గోదావరిఖని, రామగుండం, మార్కెట్ దగ్గర, కరీంనగర్, తెలంగాణ-505209 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 19-8-100, సర్వే నెం. 663/ఇంటి నెం. 19-8-100, లక్ష్మీపూర్ ప్రాంత నివాసము, గోదావరిఖని గ్రా॥, రామగుండం మం॥, పెద్దపల్లి జిల్లా-505209, తెలంగాణ రాష్ట్రం, పాత మున్సిపల్ ఆఫీస్ 100 మీటర్లు, కరీంనగర్-505209. | రూ. 16,00,000/- | 15.09.2025 & తేది: 15.09.2025 నాటికి రూ. 20,14,186/- (రూపాయలు ఇరవై లక్షల పద్నాలుగు వేల నూట ఎనభై ఆరు మాత్రమే) | పెద్దపల్లి జిల్లా, రామగుండం మం॥, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనగామ గ్రా॥లో ఉన్న సర్వే నెం. 663 వద్ద 60.55 చ॥గ॥లు దానికి సమానమైన 50.63 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ఇంటి ప్లాట్ ఏరియాలో నిర్మించబడిన ఆస్తి ఇంటి ఆవరణ 19-8-100 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: యేకు రాజయ్య ఇంటి నెం. 19-8-99, పడమర: ఎ మొగిలి ఇంటి నెం. 19-8-101, ఉత్తరం: ఎ మొగిలి ఇల్లు, దక్షిణం: అశోక్ నగర్ రోడ్డు. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరం డిపాజిటర్ సాక్షిగా ఆమె/అతని ఉంచారు. |
| 2. | రుణ ఖాతా నం.(లు).: HL25HBD000098549<br>1. శ్రీ/శ్రీమతి తజుద్దీన్ సయ్యద్<br>2. శ్రీ/శ్రీమతి మహబూబ్ బీ,<br>చిరునామా: ఇంటి నెం. 17-1-182/బి/61, ముంతాజ్ కాలనీ, అబు బకర్ మసీద్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ - 500059 ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం. 24 దక్షిణ భాగము, బాలాపూర్ గ్రా॥ మరియు మం॥, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఎన్‌వి, బాలాపూర్ గ్రా॥, బాలాపూర్ మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 500005. | రూ. 18,70,000/- | 15.09.2025 & తేది: 10.09.2025 నాటికి రూ. 20,03,992/- (రూపాయలు ఇరవై లక్షల మూడు వేల తొమ్మిది వందల తొంభై రెండు మాత్రమే) | బాలాపూర్ గ్రామ పంచాయతీ క్రింద, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, బాలాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 204/1లో 133.33 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 111.47 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 24 దక్షిణ భాగములోని భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 24 ఉత్తర భాగము, దక్షిణం: ప్లాట్ నెం. 25, తూర్పు: ప్లాట్ నెం. 13, పడమర: 40' వెడల్పు రోడ్డు. |
| 3. | రుణ ఖాతా నం.(లు).: HL09KOO000052296<br>1. శ్రీ/శ్రీమతి రఘువీర్ వెనమనగండ్ల<br>2. శ్రీ/శ్రీమతి వెంగన మాధురి<br>చిరునామా: ఇంటి నెం. 4-729/2, చౌరస్తా, ఈజా మం॥, గద్వాల్ జిల్లా, ఈజా చౌరస్తా, మహబూబ్‌నగర్, ఆంధ్రప్రదేశ్ -509127 ఇంకా ఇక్కడ కూడా: ఎస్.నెం. 909, ప్లాట్ నెం. 152, ఈజా శివారు, చౌరస్తా, శ్రీ పార్వతి నిలయం, తెలగణ చౌరస్తా, ఈజా మహబూబ్‌నగర్ - 509127. | రూ. 22,00,000/- | 15.09.2025 & తేది: 10.09.2025 నాటికి రూ. 22,86,338/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ఎనభై ఆరు వేల మూడు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం - 509127, గద్వాల్ జిల్లా, ఎస్ఆర్‌ఓ గద్వాల్, ఈజా మున్సిపాలిటీ పరిధిలో సర్వే నెం. 909 లో 116.6 చ॥గ॥లు లేదా 1050 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 152 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 151, దక్షిణం: ప్లాట్ నెం. 153. |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే సదరు రుణ మొత్తమును వసూలు చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనఖా పెట్టిన ఆస్తులను స్వాధీనము చేసుకొనడమే కాకుండా అట్టి సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుటకు లేదా సదరు చట్టము మరియు రూల్స్ అనుసరించి అన్ని పరిష్కారములు వినియోగించుకొనుటకు హక్కు కలిగియున్నారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు లేదా సీలు చేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించగలరు మరియు చట్టంలోని తదుపరి సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన ఆస్తులను వారి యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) వ్యవహరించుట నుండి నిరోధించబడినారు /నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పనివేళలో పొందవచ్చును.

ప్రదేశం: పెద్దపల్లి/రంగారెడ్డి/గద్వాల్, తెలంగాణ — సం/- అధీకృత అధికారి
తేది: 15.09.2025 — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

# అమ్మ అనుగ్రహంతో అన్నిట విజయాలు సాధించాలి

**పీఏపీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఆ తల్లి ఆజ్ఞ లేనిదే అడుగైనా ముందుకు వేయలేమని, అమ్మ అనుగ్రహం ఉంటే అన్నిట విజయాలు సాధించవచ్చని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ పూజ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ 120 ఫీట్లకు తగ్గించాలి


**డిమాండ్ చేస్తూ తూముకుంటలో భూ నిర్వాసితుల ధర్నా రస్తారోకో..**
**స్వచ్ఛందగా దుకాణాలు మూసివేసి బంద్ లో పాల్గొన్న వ్యాపరస్తులు**




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్28 ( నినాదం ) :** 200 పిట్ల రోడ్డు విస్తరణను 120 ఫీట్లకు తగ్గించాలని జాక్ చైర్మన్ తెలుకుంట సతీష్ గుప్తా, డి బ్లాక్ ఇంచార్జ్ కాసుల ఈశ్వర్ గౌడ్ లు డిమాండ్ చేశారు. ఆదివారం జాక్ ఆధ్వర్యంలో తూంకుంట లో బారి ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ రాస్తారోకోతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అనంతరం, దుకాణదారులు మూసివేసి స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. యజమానులు వారి జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని ముందస్తు భయంతో స్వచ్ఛంద బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత ఏడాది నుంచి హైకోర్టు లో స్టే ఉన్న ప్రభుత్వం మొన్న పత్రిక ప్రకటనలో విస్తరణకు అంత సిద్ధం అని అనడం ఏందని వారు ప్రశ్నించారు. రోడ్డు బాధితులు భయంతో అనారోగ్యాల బారినపడి బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి 200 ఫీట్ల విస్తరణని మానుకొని 120 ఫీట్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. బాధితులను రోడ్డున పడకుండ బాధితులకు భూమికి బదులుగా భూమిని ఇచ్చి ప్రస్తుత వ్యాపార సముదాయం లో పనిచేస్తున్న, ఆస్తి కోల్పోతున్న కుటుంబాలకు తగిన నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వెంటనే ప్రభుత్వం చర్చలకు రావాలని, తగిన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దయ సాగర్, సూర్య ప్రకాష్ రెడ్డి, సుభాష్ గౌడ్, మల్లేష్ గౌడ్, విక్రమ్ గౌడ్, భూ నిర్వాసితులు, తదితరులు పాల్గొన్నారు.

# శక్తి ఆరాధన ద్వారా భయం తొలగి, ధైర్యం పెరుగుతుంది

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సి పాలిటీ పరిధి సాయి కృపా అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శక్తి ఆరాధన ద్వారా భయం తొలగి, ధైర్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), భూలక్ష్మణ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు భగత్ సింగ్ ఆదర్శం

**చేవెళ్ల సెప్టెంబర్ 28 (నినాదం):** భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువతకు ఆదర్శమని, అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిద్దామని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ పేర్కొన్నారు. భగత్ సింగ్ 118వ జయంతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల ప్రాయంలోనే ఉరి



కొయ్యకు ప్రాణాలర్పించిన వీర కిషోరం భగత్ సింగ్ అని కొనియాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భగత్ సింగ్ ఆలోచనలకు విరుద్ధం గా మతోన్మాద విధానాలతో తినే తిండి, కట్టే బట్టపై ఆంక్షలు విధిస్తోందని ఆరోపించారు. భగత్సింగ్ జీవిత చరిత్రను కనుమరుగు చేసేందుకు యత్నిస్తోందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వ హించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సభ్యుడు మాల చందు, డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ ,ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ నాయకులు విష్ణు గుప్తా, ఇర్ఫాన్, ప్రశాంత్, అంకుష్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణకాలనీలో భారీ చోరీకి పాల్పడింది పాత నేరస్తులే

### ఇద్దరు అరెస్టు సూత్రదారితో పాటు మరో ఇద్దరు పరారీ

### సీపీ సాయిచైతన్య

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (నినాదం):** నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బ్రాహ్మణ కాలనీలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఐదు రోజుల్లోనే చేధించారు. పక్క ప్రణాళికతో పక్క కాలనీలో నివాసముండే పాత నేరస్తులే చోరీకి పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. ఇద్దరు పాత నేరస్తులను అరెస్టు చేయగా సూత్రధారితోపాటు మరో ఇద్దరి పరారీలో ఉన్నారు. జల్సాల కోసం అలవాటు పడిన పాత నేరస్తులు చోరీ చేశారని ఆదివారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సాయి చైతన్య తెలిపారు. సాయి చైతన్య తెలిపిన వివరాల ప్రకారం బ్రాహ్మణ కాలనీకి చెందిన పురోహితుడు వేలేటి పవన్ శర్మ ఈనెల 23న కుటుంబ సమేతంగా దుర్గా పూజ కోసం ఇంటికి తాళం వేసి వెళ్లాడు. గంటల



వ్యవధిలో పూజ ముగించుకొని ఇంటికి వచ్చిన పవన్ శర్మ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన ఇంటి తాళాలు పగలగొట్టి పడక గదిలో ఉన్న బీరువా లాకర్ బద్దలు కొట్టి దాదాపు 30 తులాల బంగారం, 25 తులాల వెండి,రూ. 30,000 దొంగిలించారని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ నార్త్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై గంగాధర్ తో కలిసి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. నాగారం దొడ్డి కొమురయ్య కాలనీ చెందిన షేక్ సల్మాన్ అలియాస్ సోను మరాటి ఆకాష్ లను ఆదివారం ఉదయం డబుల్ బెడ్ రూమ్ వద్ద అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. వారిద్దరు ఇచ్చిన సమాచారం మేరకు నాగారం దొడ్డి కొమురయ్య కాలనీకి కాలనీకి చెందిన పాత నేరస్తుడు షేక్ సాదక్,వినోద్ చౌహాన్, ముక్తే సాయినాథ్, షేక్ సల్మాన్ అలియాస్ సోనూ, ఆకాశ్ లు ఐదుగురు ఒక ముఠాగా ఏర్పడి వారి జల్సాలకు డబ్బులు సరిపోక దొంగతనాలు చేయడమే ప్రవృత్తిగా చేసుకున్నారు. ఇందులో ఏ1 షేక్ సాదక్ ముఠాకు లీడర్ గా ఉంటూ ముఠాని నడిపిస్తున్నారు.

ఏ1 షేక్ సాదక్ మీద గతంలో దొంగతనము, గంజా కేసులు ఉన్నాయి. ఎ 2 వినోద్ చౌహాన్, ఏ3 ముక్తే సాయినాథ్ ఇంతకుముందు కూడా వివిధ దొంగతనాల కేసులలో ఉన్నారు.ఈ నెల 23న ఐదుగురు కలిసి ఆటోలో బ్రహణ కాలనీలో తాళం వేసిన ఇళ్లను రెక్కి చేసి, దొంగతనం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అదే క్రమంలో పవన్ శర్మతన ఇంటికి తాళం వేసి దుర్గమత పూజకు వెళ్లారు. ఈకేసు చేధనకు నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు టీంలు ఏర్పాటు చేశారు. ఈ కేసులో నిందితులు గా ఉన్న షేక్ సల్మాన్ అలియాస్ సోనూ, మరాటి ఆకాశ్ ల ను పట్టుకున్నారు. నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని సీపీ పి. సాయి చైతన్య అభినందించారు.

## స్వదేశీ వస్తువులను ఉపయోగిద్దాం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (నినాదం) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 126 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంఠేశ్వర్ మండల బీజేపీ నాయకులతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ పీఎం నరేంద్రమోదీ జాతిని ఉద్దేశించి గొప్ప సందేశంతో పాటు ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారని పేర్కొన్నారు. దేశ ప్రజలందరు స్వదేశీ వస్తువులను ఉపయోగిస్తూ, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మేడ్ ఇన్ ఇండియా మేక్ ఇన్ ఇండియా నినాదంతో ముందుకు సాగుతుందన్నారు. భారతీయ మహిళలు తమ నారీ శక్తితో వివిధ రంగాలలో చూపిస్తున్నారన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ చేసిన సేవలను ప్రధాని గుర్తు చేశారని పేర్కొన్నారు.డా. కేశవ బలిరామ్ హెగ్డేవర్,గురూజీల స్ఫూర్తితో వారి ఆశయాలకు ఆకాంక్షాలకు అనుగుణంగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా స్వయంసేవకులు పని చేయడం జరుగుతుందన్నారు.

## అంతర్గత రోడ్డు మరమ్మతులు చేపట్టండి



**ఖమ్మం, సెప్టెంబర్ 28(నినాదం):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పాండురంగాపురం లో ఉన్న అంతర్గత రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ మాలీదు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానికులతో కలిసి శ్రీ రామాలయం దేవాలయం సమీపంలో కృంగిపోయిన సిసి రోడ్డును పరిశీలించారు. దీంతో ఈ విషయాన్ని ఫోన్ ద్వారా ఖమ్మం కమీషనర్ కు తెలియపరిచారు.రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులుకు గురి అవుతున్నారని దీనిని వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

## రేగుల చిలకలో ఘనంగా అన్నదానం



**ఖమ్మం, సెప్టెంబర్ 28(నినాదం):** రేగుల చిలకలో ఘనంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మండల స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రారంభించారు. ఆదివారం ఖమ్మం నియోజకవర్గ పరిధి లోని రఘునాధపాలెం మండలం రేగులచెలకలో దేవీ నవరాత్రులో భాగంగా ఏర్పాటు చేసిన దేవి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

### నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి పర్యటన



**పాలేరు, సెప్టెంబర్ 28 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా లెక్చరర్స్ కాలనీ (నడిమితండా)లో నూతనంగా ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో నిర్మించనున్న జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉదయం 9 గంటలకు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారు.

# ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల

### మండల ఫార్మస్ రోడ్డుకు రూ.50 కోట్లు మంజూరు చేసిన మంత్రి తుమ్మల

### ఏఎంసీ చైర్మన్ హనుమంతరావు, దీపక్ నాయక్



**ఖమ్మం, సెప్టెంబర్ 28(నినాదం):** ఖమ్మం జిల్లా సంపూర్ణంగా అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు ప్రజలు రుణపడి ఉంటారని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, రఘునాధపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంగుడు దీపక్ నాయక్ అన్నారు. శుక్రవారం ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి చొరవతో బీటీ రోడ్లు మరియు ఫార్మేషన్ రోడ్లు 50 కోట్ల రూపాయలతోమంజూరు చీరలు సంతోషంగా ఉందని అన్నారు.. ఈ కార్యక్రమం రఘునాధపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.రఘునాధపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ అధ్యక్షతన మండల సమన్వయ కమిటీ మండల ముఖ్య నాయకుల సమావేశం . రఘునాధపాలెం మండలం అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో ఇచ్చిన మాట ప్రకారం మండల అభివృద్ధి కొరకు .. అడిగిన వెంటనే సిసి రోడ్లు, ఫార్మేషన్ రోడ్లు, రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్ పైప్లైన్ ద్వారా చెరువులకు నీళ్లు నింపే కార్యక్రమం ద్వారా దాదాపు 300 కోట్ల రూపాయలు రఘునాధపాలెం మండలానికి కేటాయించినందుకు గాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని మరియు ఇంకా మరింత అభివృద్ధికి తోడ్పడే విధంగా మండల సమన్వయ కమిటీ, సీనియర్ నాయకులు పనిచేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు గ, దేవ్ సింగ్ , రామ్మూర్తి నాయక్ బండి నాగేశ్వరావు , బండి వెంకన్న,,నగేష్ , లక్ష్మణ్ సుధాకర్ , సిద్దయ్య రాము నాయక్ , జంపా నాయక్, జోన బోయిన పాపయ్య , సుధీర్ , ప్రేమ్ కుమార్ లింగాల మహేష్ , మరియు మండల కమిటీ సీనియర్ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

# బోనకల్ మండలంలో నిరంతర విద్యుత్ సరఫరా

### ఎస్ఈ శ్రీనివాస చారి

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 28(నినాదం):** బోనకల్ మండల పరిధిలో అంతరాయాలు లేని నిరంతర విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖ నూతన ఏర్పాట్లు చేసింది. ఇప్పటివరకు మధిర 132 కెవి సబ్ స్టేషన్ నుండి బోనకల్ సబ్ స్టేషన్‌కు సరఫరా అవుతున్న 33 కెవి లైన్స్‌కు ప్రత్యామ్నాయంగా, పెద్దగోపతి 132 కెవి సబ్ స్టేషన్ నుండి 33 కెవి లైన్స్ పాలడుగు క్రాస్ రోడ్ వరకు (సుమారు 6.5 కిలోమీటర్లు) కొత్త విద్యుత్ లైన్స్ వేశారు.అదే విధంగా బోనకల్ సబ్ స్టేషన్‌లో నూతన బ్రేకర్స్‌ను ఏర్పాటు చేసి, ఆ విద్యుత్ లైన్స్‌ను ఖమ్మం సర్కిల్ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాస చారి ఈరోజు చార్జింగ్ చేశారు. దీని ఫలితంగా మధిర సబ్ స్టేషన్ నుండి సరఫరా అవుతున్న లైన్స్‌లో ఏమైనా అంతరాయాలు ఏర్పడినపుడు తక్షణమే పెద్దగోపతి సబ్ స్టేషన్ నుండి



బోనకల్ సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరా అందేలా సౌకర్యం కల్పించారు. అంతేకాకుండా బోనకల్ సబ్ స్టేషన్ 33 కెవి లైన్స్ నుండి జానకిపురం, మోటమర్రి, సిరిపురం సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు కూడా ప్రత్యామ్నాయ నిరంతర విద్యుత్ సరఫరా అందించే విధంగా సుమారు 70 లక్షల రూపాయల వ్యయంతో ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డి.ఈ. బండి శ్రీనివాసరావు, వైరా సబ్ డివిజన్ ఏడిఈ పి. కిరణ్ కుమార్, ఏఈ బోనకల్, ఏఈ వైరా రూరల్ మరియు బోనకల్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పించే యాక్ట్ తీసుకురావాలి

### ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (నినాదం) :** యువతకు ఉపాధి కల్పించే భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ తీసుకురావాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో అమర వీరుడు భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ చౌరస్తా వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఏఐఎస్ఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ.. “భగత్ సింగ్ ఆలోచనలు, త్యాగాలు నేటి యువతకు ఆదర్శం కావాలి. సమానత్వం, శోషణ నిర్మూలన, విద్య, ఉద్యోగ హక్కుల కోసం భగత్ సింగ్ పోరాటం నేటికీ ప్రేరణనిస్తోంది. నేటి విద్యార్థి సమస్యలు, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, ఫీజుల పెంపు, కాంట్రాక్టు విధానాలు – ఇవన్నీ కూడా భగత్ సింగ్ కలలు కన్న సమాజానికి విరుద్ధం. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కృషి చేయాలి” అని అన్నారు. అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులలో పోరాట స్ఫూర్తి పెంపొందించాలని, సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్,జిల్లా నాయకులు నవీన్ కృష్ణ,నితిన్,రమేష్, మదు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రంజిత్, ఫిరోజ్ ఆలీ,ఇమ్రాన్ ఆలీ పాల్గొన్నారు.

## బానోతు శ్యామ్ చిత్రపటానికి నివాళి



**ఖమ్మం, సెప్టెంబర్ 28 (నినాదం):** మండల పరిధిలోని ఇమామ్ నగర్ గ్రామపంచాయతీకి చెందిన బానోత్ శ్యామ్ ఇటీవల మరణించగా వారి దశదినకర్మను ఏన్కూర్ లో ఠాగూర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి, భూక్య వీరభద్రం, మరియు రఘునాథపాలెం సిపిఎం పార్టీ మండల నాయకులు బానోతు నాగేశ్వరరావు, గుగులోతు హరి, గిరిజన సంఘం నాయకులు, కృష్ణ కాంత్, తదితరులు పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జగదంబ మాతకు ముక్కుపుడక సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (నినాదం):** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి దంపతులు ఆదివారం డిచ్ పల్లి మండలం సాంపల్లి తాండాలోని జగదంబ మాత, సేవాలాల్ మహారాజ్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో సాంపల్లి తండావాసులు సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిస్తే జగదంబ మాతకు ముక్కుపుడక, ఒడిబియ్యం సమర్పిస్తామని మొక్కుకోగా, ఆ మొక్కును ఎమ్మెల్యే దంపతులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ సాంపల్లి తండాకు కావాల్సిన నిధులు కేటాయిస్తానని, ఇప్పటికే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రహరీగోడ, మహిళా సంఘాల భవనం, అంగన్వాడి భవనం నిర్మాణం కోసం కృషి చేస్తున్నానని హామీ ఇచ్చారు. మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, పంట రుణ మాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందని వివరించారు. మంచి పని రిజర్వాయర్ పాత డిజైన్ ప్రకారమే జీవో త్వరలో వస్తుందని తెలిపారు.బిజెపి, టీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని విమర్శిస్తూ, స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42%, ఎస్టీలకు 10%, ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్



అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి వినోదిని రెడ్డి, మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కంచెటి గంగాధర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డైలీ వేజ్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలని మంత్రికి వినతి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 28 (నినాదం) :** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి పర్మినెంట్ చేయాలని కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా నర్సింహ కు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా ఇంచార్జి పులిజాల పరశురాములు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లకు 212 జీ.ఓ ను సవరించి 2014 నాటికీ ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి వేతనంతో కూడిన వారాంతపు సెలవులు కూడా మంజూరు చేయాలని అన్నారు. పూర్తి కాలం పనిచేస్తున్న వర్కర్లకు పూర్తిగా వేతనాలు చెల్లించాలని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వారికి ఐదు లక్షల తగ్గకుండా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మబ్బు సాయన్న, నేరటి మల్లేష్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్స్ అలివేల, బుజ్జి, యాదమ్మ, బాలకిష్టమ్మ, నర్సమ్మ, పద్మ, జానకమ్మ, నీల, రుకున్నమ్మ, రవి. ఖాజాబీ, తదితరులు పాల్గొన్నారు.



## యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 28:(నినాదం):** మేరా యువ భారత్ ఖమ్మం ఉమ్మడి జిల్లాలు, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యువజన సంక్షేమ మరియు స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేరా భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మేరా యువ భారత్ మరియు యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తి గల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను యువజన సంఘాల ప్రతులను తీసుకొని వచ్చి ఖమ్మం లోని పాత బస్టాండ్ సమీపంలో గల మేరా యువ భారత్ కార్యాలయంలో ఈనెల అనగా సెప్టెంబర్ 30 వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు.

## స్నేహితునికి చేయూతనిచ్చిన తోటి మిత్రులు




**కల్వకుర్తి, సెప్టెంబర్ 28 (నినాదం) :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో మేకల ఆంజనేయులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు వారి ఇంటికి వెళ్లి ఆంజనేయులు ఆరోగ్యం పరిస్థితులను అడిగి తెలుసుకొని,అతనికి 14 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు క్లాస్మేట్లు అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసానిచ్చారు. అందజేసిన వారిలో జగన్మోహన్ రెడ్డి, తిరుమలేష్, నర్సిరెడ్డి, రవి తదితరులు ఉన్నారు.

# ఇంట్లో చోరీ

### ఒకటిన్నర తులం బంగారం, లక్షా 50 వేల నగదు అపహరణ

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని 5వ టౌన్ పరిధిలో మహ్మదీయ కాలనీలో చోరీ జరిగింది. ఈ సంఘటన ఆదివారం ఉదయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నగరంలోని మహమ్మదీయ కాలానికి చెందిన మహమ్మద్ షకీల్ రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబం సభ్యులతో కలిసి వెళ్ళాడు. ఆదివారం ఉదయం తిరిగి ఇంటికి వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి



చోరీకి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. ఇంటి పడక గదిలోని బీరువాను ధ్వంసం చేసి ఒకటిన్నర తులాల బంగారం, 15 గ్రాముల వెండితో పాటు లక్షా 50 వేల నగదును చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. బాధితులు 5వ టాన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని 5 వ టౌన్ ఎస్సై గంగాధర్ పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

## బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే ధన్‌పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (నినాదం):** సద్దుల బతుకమ్మ సందర్భంగా నగరంలో ఉన్న బొడ్డెమ్మ చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు విశేష స్థానం ఉందన్నారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు ప్రకృతిని పార్వతి దేవిగా పూజిస్తూ ఆనందోత్సవాల మధ్య ఆఖరి రోజున సద్దుల బతుకమ్మగా నిమజ్జనం చేయడం అనవయితీగా వస్తుందని అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఇందూర్ నగరంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే నేపథ్యంలో, ఘాట్ వద్ద పరిశుభ్రత, కాంతివంతమైన విద్యుత్ వెలుగులు, త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జనం సమయంలో చిన్న పిల్లల పట్ల తల్లితండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు.ఈ



పండుగను ప్రజలంతా ఆనందంగా, భద్రతగా జరుపు కోవాలని సూచిస్తూ, అవసరమైన అన్ని ఏర్పాట్లను సమయానుకూలంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ సుదర్శన్ రెడ్డి, ఏ ఈ ఇనాయత్ అలీ,మున్సిపల్ సిబ్బంది తాజా మాజీ కార్పొరేటర్లు ఇల్లెందుల మమతా, ప్రభాకర్, వెల్డింగ్ నారాయణ , బీజేపీ నాయకులు చిరంజీవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలను పరిష్కరించాలి

### సిపిఎం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర

**ఖమ్మం, సెప్టెంబర్ 28(నినాదం):** నరంలో ఉన్న మౌలిక సమస్యలను పరిశీలించాలని ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, హవేలీ మండల కన్వీనర్ దొంగల తిరుపతిరావు లు అన్నారు. ఆదివారం నగర పరిధిలోని 6,7 డివిజన్ లో ఉన్న మౌలిక సమస్యలు పరిశీలించాలని కోరుతూ సిపిఎం హవేలీ మండల కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ




సందర్భంగా దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ ఆరో డివిజన్ పరిధిలోని కానాపురం, టేకుపల్లి, శ్రీకృష్ణ నగర్, ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు.

# ఇది ప్రభుత్వానికి చెంపపెట్టు..

## ఏపీ పోలీసుల పనితీరుకు నిదర్శనం

### వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి




**తాడేపల్లి, నినాదం:** సవీంద్ర కేసులో పోలీసుల వ్యవహార శైలిపై సీబీఐ విచారణకు హైకోర్టు ఆదేశించడం గొప్ప విషయమన్నారు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి. పోలీసుల వైఖరిపై హైకోర్టు సుమోటోగా స్వీకరించి సీబీఐకి అప్పగించడం అనేది మంచి పరిణామమన్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అయితే, పోలీసుల పని తీరుకు నిదర్శనమన్నారు. ఈరోజు(ఆదివారం, సెప్టెంబర్ 28వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన ఆయన.. వెంటనే హోంమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 'రాష్ట్ర ప్రభుత్వం పౌరుల హక్కులను కాలరాస్తోంది. హైకోర్టు ఎన్నిసార్లు హెచ్చరించినా పోలీసుల్లో మార్పు రాలేదు. బాలకృష్ణకు మెంటల్ సర్టిఫికెట్ ఇచ్చామని డాక్టర్ కాకర్ల సుబ్బారావే స్వయంగా చెప్పారు. ఆ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. జగన్ పర్యటనలను నియంత్రిస్తున్నారు. జగన్ సభలకు వచ్చే వారిని డ్రోన్ కెమెరాలతో గుర్తించి కేసులు పెడుతున్నారు. సాక్షి విలేరకర్లు, యాజమాన్యం మీద తప్పుడు కేసులు పెట్టారు. తప్పుడు కేసుల విషయంలో డీజీపీని కోర్టుకు పిలిపిస్తామని హెచ్చరించినా పోలీసుల్లో మార్పు రాలేదు. తప్పు చేస్తే కేసులు పెట్టాలిగానీ అరెస్టులు చేయటానికే కేసులు పెడుతున్నారు. పోసాని కృష్ణమురళి, తురకా కిషోర్ సహా అనేకమంది మీద పదుల సంఖ్యలో కేసులు పెట్టారు. ఆరేళ్ల క్రితం ఏదో జరిగిందని ఇప్పుడు కేసులు పెడుతున్నారు. సవీంద్ర కేసులో మఫ్టీలో వెళ్ళి అరెస్టు చేయటంపై హైకోర్టు సీరియస్ అయింది. హైకోర్టు ఉద్యోగి జడ్జీలకు ఫైళ్లను తీసుకెళుతుంటే సీఐ శ్రీనివాస్ దాడి చేశాడు. జడ్జీల ఫైళ్లు ఉన్న వాహనాన్ని కూడా పీఎస్‌కి తరలించారు. ఏపీలో పోలీసుల పనితీరుకు ఇదే నిదర్శనం. టీడీపీ సోషల్ మీడియా వైఎస్సార్ సీపీ నేతల కుటుంబాలపై పెడుతున్న దారుణమైన పోస్టులు ప్రభుత్వానికి కనపడటం లేదా?, ఐ-టీడీపీ ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీపై చర్యలు తీసుకోవాలి. వ్యక్తిత్వ హననం చేస్తూ పెట్టిన పోస్టులపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది?, జగన్ ఫోటో వాట్సప్ డీపీ పెట్టుకుంటే కేసులు పెడుతున్నారు. బైకుల మీద జగన్ బొమ్మ కనపడితే సీజ్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఎల్లోమీడియా పైత్యం బాగా పెరిగింది. జగన్ రాష్ట్రం కోసం అప్పులు చేస్తే సోమాలియా, శ్రీలంక అవుతోందని రాశారు. అదే చంద్రబాబు అప్పులు చేస్తే రుణ సమీకరణ అంటూ ముద్దుగా రాస్తున్నారు' అని ధ్వజమెత్తారు.

## శ్రీశైలం పుణ్యక్షేత్రంపై డ్రోన్..

### పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు



**శ్రీశైలం, నినాదం:** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీశైలంపై ఇద్దరు యువకులు డ్రోన్ ఎగరవేశారు. పరిసరాలను చిత్రీకరించారు. దీంతో భక్తులు ఆందోళనకు దిగారు. ఆలయాలపై డ్రోన్ ఆపరేట్ నిషేధం ఉన్నా ఇద్దరు యువకులు అత్యుత్సాహానికి పాల్పడ్డారని మండిపడ్డారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శివాజీ స్ఫూర్తి కేంద్రం నుంచి డ్రోన్ ఆపరేట్ చేసినట్లు గుర్తించారు. డ్రోన్ ను స్వాధీనం చేసుకుని ఫొటోలు, వీడియోలను పరిశీలించారు. ఆలయ గోపురాలు, దేవస్థానం పరిసరాలు, భక్తుల తాకిడి దృశ్యాలను డిలేట్ చేశారు. సరదాగా చేశారా..? లేదా మరేదైనా ఉందా కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శ్రీశైలం క్షేత్రంలో డ్రోన్ వినియోగం వల్ల భక్తుల భద్రతకు ముప్పు ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఎవరు డ్రోన్ వినియోగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పుష్కరఘాట్‌లో వరద ఉధృతి..

### ఇద్దరు భవానీ భక్తులు గల్లంతు



**రాజమండ్రి, నినాదం:** రాజమండ్రి వద్ద గోదావరికి వరద ఉధృతి కొనసాగుతోంది. అయితే ఈ ఉధృతిలో ఇద్దరు భవానీ భక్తులు గల్లంతయ్యారు. ఎస్డీఆర్ఎస్ బృందాలు గాలిస్తున్నాయి. భక్తులిద్దరూ రాజమండ్రికి చెందిన వారిగా గుర్తించారు. వరద ప్రవాహం ఉండటంతో పుష్కర ఘాట్ వద్ద ప్రవాహం ఉధృతిగా ఉంది. దీంతో అక్కడికి ఎవరిని అనుమతించడంలేదు. ఇద్దరు గల్లంతు కావడంతో పోలీసుల గస్తీ నిర్వహించారు. పుష్కర ఘాట్ల మొత్తం బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ నాలుగు ఉప నదులు పొంగిపొర్లడంతో కాజ్‌లపై గోదావరి నీరు ప్రవాహిస్తోంది. దీంతో పలు చోట్ల కాజ్ వేలు పూర్తిగా మునిగిపోయాయి. ఈ మేరకు పడవల సాయంతో 27 లంక గ్రామాల ప్రజలందరూ పునరావాసాలకు వెళ్తున్నారు.

## అమరావతిలో మరో అద్భుతం..

### మంత్రి నారాయణ పరిశీలన






**అమరావతి, నినాదం:** రాష్ట్ర రాజధాని అమరావతిలో మరో అద్భుతం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సహజసిద్ధమైన సాంస్కృతిక, సాంప్రదాయ పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం పేరుగాంచిన 'నామీ ఐలాండ్‌ను సందర్శించాలని భావించారు. ఈ మేరకు ఏపీ మంత్రుల బృందం దక్షిణ కొరియాలోని సియోల్‌కు వెళ్లింది. తాజాగా 'నామీ ద్వీపం' సీఈవో మిన్ క్యోంగో వూతో మంత్రి నారాయణ భేటీ అయ్యారు. నామీ ఐలాండ్, పర్యాటకులను ఆకట్టుకునే చర్యలపై ఆయనను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 4,60,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అందమైన చెట్లు, పూల మొక్కలతో నామీ ద్వీపం ఏర్పాటు చేసినట్లు సీఈవో మిన్ క్యోంగో వూ తెలిపారు. బ్లూ గ్రీన్ సిటీగా అమరావతిని తీర్చిదిద్దేందుకు నామీ ఐలాండ్ విధానాలను అనుసరిస్తామని మిన్ క్యోంగో వూకు మంత్రి నారాయణ వివరించారు. కాగా సియోల్‌లో ఏర్పాటు చేసిన ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో నామీ ఐలాండ్ ఒకటి. ఈ ఐలాండ్‌లో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ తో పాటు ఏడాది మొత్తం సంగీత ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఇప్పటికీ ఆకర్షిస్తోంది. దీంతో ఇలాంటి ఐలాండ్‌ను కూడా అమరావతిలో ఏర్పాటు చేసి ప్రపంచ దృష్టికి ఆర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం మొదలు పెట్టింది.

## ఆంక్షలు సరికాదు.. సఖ్యత ముఖ్యం

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**అమరావతి, నినాదం:** ఆంక్షలు సరికాదని.. సఖ్యత ముఖ్యమని అగ్రరాజ్యం అమెరికాకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. విశాఖలో నిర్వహించిన వైవీ సత్యనారాయణ రాసిన 'బిజినెస్ ఎథిక్ పుస్తకావిష్కరణ' కార్యక్రమంలో పాల్గొన్న వెంకయ్యనాయుడు... అగ్రరాజ్యం అమెరికా తీరుపై ఆయన మండిపడ్డారు. అగ్రరాజ్యం సఖ్యతతో ఉండాలి కానీ ఆంక్షలతో కాదని చెప్పారు. ప్రధాని మోడీ విధానాలతో భారత్‌పై అమెరికా ఆంక్షలు ప్రభావం చూపలేవన్నారు. స్వదేశీ వస్తు నియమాన్ని ప్రోత్సహించాలని, పాటించాలని పిలుపునిచ్చారు. నేటితరం పిల్లలకు నైతికత, విలువలు నేర్పించాలని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## సమాధానం చెప్పకుండా ప్రభుత్వ పెద్దలు పారిపోయారు

### వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్




**తాడేపల్లి, నినాదం:** అసెంబ్లీ సమావేశాల నుండి ప్రభుత్వం పారిపోయిందని విమర్శించారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్. తమ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రభుత్వం పారిపోయిందని ఎద్దేవా చేశారు. రైతులు గిట్టుబాటు ధరలు, మెడికల్ కాలేజీల గురించి అడిగితే అసలు ఆ సమస్యలే లేవని వ్యాఖ్యానించారని స్పష్టం చేశారు. ఈ రోజు(ఆదివారం, సెప్టెంబర్ 28వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన ఆయన.. రైతులు యూరియా కోసం క్యూ కడుతున్న దృశ్యాలు ప్రభుత్వానికి కనపడలేదని విమర్శించారు. 'యూరియా వాడితే క్యాన్సర్ వస్తుందని చంద్రబాబు, అచ్చెనాయుడు అంటున్నారు. యూరియా అందించలేక ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు. జగన్ హయాంలో వ్యవసాయం పండుగైతే చంద్రబాబు హయాంలో దండగగా మారిపోయింది. రైతుల బాధలను కూడా అవహేళన చేస్తున్నారు. మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేసి పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారు. ఆరువేల కోట్లు కూడా ఖర్చు చేయలేక ప్రయివేటు వ్యక్తుల చేతిలో పెడతారా?, నిధుల్లేకపోతే విడతల వారీగా నిర్మాణాలు పూర్తి చేయొచ్చుకదా?, అదేమీ లేకుండా తమ వారికి దోచి పెట్టటమే పనిగా పెట్టుకుంటారా?, చంద్రబాబు పాలన అంతా ప్రయివేటీకరణ కోసమే. విద్య, వైద్యం ప్రయివేటు వ్యక్తుల చేతిలో ఉంటే ఇక సామాన్యులు బతికేది ఎలా?, ప్రయివేటీకరణే కరక్టని రోడ్డు మీదకు వచ్చి జనం ముందు చెప్పే ధైర్యం ఉందా?, సూపర్ సిక్స్ మేనిఫెస్టోనే మారిపోయింది. ఎన్నికలకు ముందు ఉన్న మేనిఫెస్టోకి, ఇప్పటి మేనిఫెస్టోకి సంబంధం లేకుండా పోయింది. అప్పుల మీద అధికార పార్టీ నేతలు గాలి మాటలు మాట్లాడారు. బాలకృష్ణ తప్పతాగి అసెంబ్లీకి వచ్చారు. నోటికొచ్చినట్టు మాట్లాడి అసెంబ్లీ పరువు తీశారు. మండలి ఛైర్మన్‌కి సరైన గౌరవం కూడా ఇవ్వలేదు. దళితుడన్న కారణంతో అగౌరవంగా చూస్తున్నారు. కూటమి ఎమ్మెల్యేలే అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని దూషిస్తున్నారు. నారా లోకేష్ సకల శాఖా మంత్రిగా వ్యవహరిస్తూ మిగతా మంత్రుల నోళ్లు మూయించారు. ప్రజా సమస్యల పరిష్కారం అయ్యే వారకు మేము పోరాటం చేస్తూనే ఉంటాం' హెచ్చరించారు.

## ప్రజలను వేధించడానికే కూటమి అధికారంలోకి వచ్చింది

### వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కురసాల కన్నబాబు



**కాకినాడ, నినాదం:** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చింది ప్రజలను పీడించడానికే అంటూ ఆరోపించారు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కురసాల కన్నబాబు. రెడ్ బుక్ కోసం పోలీసులను ఆయుధంగా వాడుతున్నారు అని అన్నారు. కొడుకు తప్పు చేస్తే తప్పు అని చెప్పాల్సిన చంద్రబాబే ఆయనే వేధింపులను నేర్పిస్తున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు. కాకినాడ రూరల్‌లో వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్‌ను ఉత్తరాంధ్ర జిల్లాల రిజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ..'కూటమికి అధికా రం వచ్చింది ప్రజల్ని పీడించడానికి.. వైఎస్సార్‌సీపీని అణగదొక్కడానికే. సామాన్యుల నుండి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారు. రెడ్ బుక్ కోసం పోలీసులను ఆయుధంగా వాడుతున్నారు. పోలీసులు ఎందుకు దిగజారి పోయి పని చేస్తున్నారని సాక్షాత్తూ హైకోర్టు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. కొడుకు తప్పు చేస్తే తండ్రి తప్పు అని చెప్పాలి. అలా కాకుండా.. ప్రజల్ని పీడించుకుని, వేధించుకుని తిను అని చంద్రబాబు తన కొడుక్కి నేర్పించాడు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు.. కార్యకర్తలను కాపాడుకోవడం కోసం వైఎస్ జగన్ డిజిటల్ బుక్‌ను ప్రవేశపెట్టారు. ప్రజలకు సంక్షేమం ఇవ్వకుండా వేధిం పులకు గురిచేస్తున్నారు. ఫలానా పథకం రాలేదని అడగాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. ఈ అన్యాయాలు అన్నింటినీ తప్పకుండా డిజిటల్ బుక్‌లో నమోదు చేస్తాం' అని చెప్పుకొచ్చారు.

## సీటు కోసం గొడవ..

### ఆర్టీసీ బస్‌లో వృద్ధురాలిపై దాడి



**అమరావతి, నినాదం:** ఫ్రీ బస్సు పథకం కొందరు మహిళల్లో గొడవలకు దారి తీస్తోంది. ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచితంగా ప్రయాణాలు చేస్తున్నారు. అయితే సీటు కోసం కొందరు మహిళలు ఆగ్రహావేశాలకు గురవుతున్నారు. కొన్ని సమయాల్లో కొట్లాటవరకు వెళుతున్నారు. వృద్ధులని కూడా చూడకుండా పిడుగుద్దులు కురిపిస్తున్నారు. తాజాగా జరిగిన గొడవలో వృద్ధురాలు రోడ్డెక్కారు. అనంతపురం జిల్లా కదిరిలో వృద్ధురాలితో పాటు ప్రయాణికులు బస్సు ఎక్కారు. అయితే సీటు కోసం ఆమెతో ఇద్దరు మహిళలు గొడవకు దిగారు. బూతులు తిడుతూ వృద్ధురాలిపై దాడి చేశారు. దీంతో ఆ వృద్ధురాలు ఏడుస్తూ బస్సు ముందు బైఠాయించింది. వృద్ధురాలైన తనకు సీటు ఇవ్వమన్నందుకు తనపై కొందరు మహిళలు దాడి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఇద్దరు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## పవన్ కల్యాణ్ ఇంటికి సీఎం చంద్రబాబు..



**అమరావతి, నినాదం:** హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇంటికి సీఎం చంద్రబాబు వచ్చారు. గత కొన్ని రోజులుగా వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో మాట్లాడి.. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మరోవైపు.. పవన్ కల్యాణ్ నటించిన ఓజీ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది. తొలి మూడ్రోజుల్లోనే దాదాపు రూ.250 కోట్ల కలెక్షన్లు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇవాళ ఆదివారం సెలవుదినం కావడంతో మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తంగా సోమవారం నాటికి రూ.300 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# భారీగా చేరిన వరదనీరు..

### ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక



**ప్రకాశం, నినాదం:** ఏపీలో కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎగువ ప్రాంతంలోని వరద నీరు అంతా ప్రకాశం బ్యారేజీలోకి చేరడంతో వరద ఉధృతి కొనసాగుతోంది. బ్యారేజీలో ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5.62 లక్షల క్యూసెక్కులకు చేరింది. దీంతో 69 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. ఇప్పటికే లంక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యారేజీ నుండి భారీగా కృష్ణా నదిలో చేరుతుండటంతో వరదల దృష్ట్యా సరిహద్దు మండలాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు. కొల్లూరు మండల కంట్రోల్ రూమ్ నంబర్ 77948 94544 కాగా భట్టిప్రోలు మండల కంట్రోల్ రూమ్ నంబర్ 81798 86300గా ప్రకటించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంప్రదించాలని తెలిపారు.

## చంద్రబాబు పూర్తిగా ఆర్‌ఎస్‌ఎస్ వాదిలా మారిపోయారు

### వైఎస్ షర్మిల ఆమెకు రాష్ట్రంలో ఉండే హక్కు లేదు

### టీటీడీ సభ్యుడు భాను ప్రకాష్



**అమరావతి, నినాదం:** టీటీడీ నిధులతో రాష్ట్రంలోని దళితవాడల్లో 5 వేల ఆలయాలను నిర్మిస్తామని సీఎం చంద్రబాబు చేసిన ప్రకటనపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పూర్తిగా ఆర్‌ఎస్‌ఎస్ వాదిలా మారిపోయారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు. దళితవాడల్లో గుడులు నిర్మించమని ఎవరు అడిగారు.? టీటీడీ వద్ద నిధులు అంత ఎక్కువగా ఉంటే వాటిని దళితవాడల అభివృద్ధికి ఉపయోగించాలని కోరారు. మహిళా సంక్షేమ హాస్టళ్లలో ఉన్న మౌలిక వసతుల కొరతలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. దళితవాడల్లో ఆలయాలు కడితే.. దళితుల్ని పూజారులుగా నియమిస్తారా లేక దళితులకే అవకాశం ఇస్తారా? సీఎం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. టీటీడీ నిధులతో 5 వేల ఆలయాల నిర్మాణంపై షర్మిల చేసిన వ్యాఖ్యల్ని టీటీడీ సభ్యుడైన భాను ప్రకాష్ తప్పుపట్టారు. షర్మిల చేసిన వ్యాఖ్యల్ని ఖండించిన ఆయన.. రాష్ట్రంలో ఆలయాల నిర్మాణాన్ని వ్యతిరేకించడం దారుణమన్నారు. షర్మిల కుటుంబం హిందూధర్మ వినాశనానికి పనిచేస్తోందని ఆరోపించారు. తిరుమల గురించి తెలియనివారికి మాట్లాడే హక్కు లేదన్నారు. అసలు షర్మిలకు ఇక్కడ ఉండే అర్హత లేదని, ఆమె జెరూసలేం వెళ్లాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

# కృష్ణా నదికి పోటెత్తిన ప్రవాహం..

- పల్నాడు జిల్లాలో భారీగా వరదలు



**పల్నాడు, నినాదం:** ఎగువ ప్రాంతాల నుంచి కృష్ణా నదికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రకాశం బ్యారేజ్ వద్ద 15.5 అడుగులకు నీటిమట్టం చేరింది. ఈ మేరకు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు పులిచింతలలో ప్రాజెక్టు 18 గేట్లు ఎత్తి నీరు విడుదల చేశారు. దీంతో కృష్ణానది నీరు పల్నాడు జిల్లాల్లో పలు ప్రాంతాల్లోకి చేరింది. వరద నీరు రోడ్లపైకి చేరడంతో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అమరావతి-పెద్దమద్దూరు రహదారిపైనా వరద నీరు నిలిచిపోయింది. అమరావతి, వైకుంఠపురం, పెద్దమద్దూరు ప్రాంతాల్లోని పంటపొలాలు సైతం నీటమునిగిపోయాయి. దాచేపల్లి రామాపురంలోని మత్స్యకారుల కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకుంది. దీంతో జిల్లా కలెక్టర్ అప్రమత్తమయ్యారు. వరద ప్రాంతాల్లో పర్యటించారు. వరద బాధితులను దగ్గరుండి పునరావాసాలకు తరలించారు.

# ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్..

### తగ్గనున్న విద్యుత్ ఛార్జీలు..



**అమరావతి, నినాదం:** ఏపీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. గత ప్రభుత్వం ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించనున్నట్లు ప్రకటించింది. గత వైసీపీ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజల నుంచి వసూలు చేసిన రూ.923.55 కోట్లను మినహాయించనున్నట్లు తెలిపింది. దీనివల్ల ఈ ఏడాది నవంబర్ నుంచి వచ్చే ఏడాది అక్టోబర్ వరకూ.. ఏడాది పాటు ప్రజలకు విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం కలగనుంది. ఈ మేరకు APERC ఉత్తర్వులు జారీ చేసింది. ట్రూ అప్ ఛార్జీల ప్లేసులో ట్రూ డౌన్ ఛార్జీలను పరిచయం చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. 2024-25 ఫైనాన్షియల్ ఇయర్ కు డిస్కంలు రూ.2,758.76 కోట్లకు ట్రూఅప్ ఛార్జీలకు దాఖలు చేయగా.. APERC రూ.1863.64 కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపింది. డిస్కంలు ప్రజల నుంచి రూ.2787 కోట్లు వసూలు చేయగా.. అందులో నుంచి రూ.1863.64 కోట్లను మినహాయించి.. అదనంగా వసూలు చేసిన రూ.923.55 కోట్లను తిరిగి చెల్లించాలని ఆదేశించింది. వినియోగదారులకు యూనిట్ కు 13 పైసలు చొప్పున లబ్ధి చేకూరనుంది.

## గ్యాస్ వినియోగదారులకు మరో శుభవార్త..

### త్వరలో ఇబ్బందులకు చెక్



**అమరావతి, నినాదం:** గ్యాస్ సిలిండర్ వాడుతున్నారా? మీ ఎల్పీజీ సప్లయర్ తో ఇబ్బందులు పడుతున్నారా? అయితే మీకు శుభవార్త. త్వరలోనే ఈ సమస్యకు చెక్ పెట్టేలా పెట్రోలియం మరియు సహజ వాయువు నియంత్రణ బోర్డు కసరత్తు చేస్తోంది. నచ్చని మొబైల్ నెట్ వర్క్ నుంచి ఇతర నెట్ వర్క్ కు పోర్టబుల్ అయినట్లుగానే ఇకపై వంట గ్యాస్ వినియోగదారులు తమ ప్రస్తుత కనెక్షన్‌ను మార్చకుండానే తమ సరఫరాదారుని మార్చుకునే వీలు కల్పించేలా ఎల్పీజీ పోర్టబులిటీని అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. ఈ మేరకు ఈ ప్రతిపాదనపై అభిప్రాయాలు స్వీకరించేందుకు పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు నోటీసు విడుదల చేసింది. పీఎన్జీఆర్బీ తెలిపిన ప్రకారం స్థానిక డిస్ట్రిబ్యూటర్‌కు సాంకేతిక లేదా నిర్వహణ సమస్యలు ఉన్నప్పుడు వినియోగదారులకు ప్రత్యామ్నాయాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా ఎల్పీజీ ఇంటరాపరబిలిటీ ఫ్రేమ్‌వర్క్ ను తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపింది. ఈ విధానం అందుబాటులోకి వస్తే వినియోగదారులకు మరిన్ని ఎంపికలు, మెరుగైన సేవలను అందుబాటులోకి రానున్నాయి.

## భవానీ భక్తులపైకి దూసుకెళ్లిన కారు..

- ఇద్దరు మృతి




**తూర్పుగోదావరి, నినాదం:** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం పుల్లలపాడులో విషాదం చోటు చేసుకుంది. ఇద్దరు భవానీ భక్తులపైకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు శివ, శ్రీనుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దోసలపాడుకు చెందిన శివ, శ్రీను భవానీ మాల సమర్పించేందుకు విజయవాడ దుర్గమ్మ దగ్గరకు వెళ్తుండగా కారు ఢీకొట్టింది. దీంతో స్పాట్‌లోనే ఇద్దరు మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గుండె జబ్బులపై అవగాహన అవసరం

## సెప్టెంబర్ 29... ప్రపంచ హృదయ దినోత్సవం

ఎడిటోరియల్

హృదయ వ్యాధి ఈ రోజు ప్రపంచం లోనే నంబర్ వన్ కిల్లర్. జీవితంలో కొన్ని చిన్న మార్పులు చేయడం ద్వారా, మన గుండె జబ్బులు మరియు స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ప్రపంచ హృదయ దినోత్సవం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబరు 29 న జరుపుకుంటారు. ఈ దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ లు సంయుక్తంగా నిర్వహిస్తాయి. ఈ రోజున ప్రతి ఒక్కరు గుండె జబ్బులపై అవగాహన పెంచుకొని గుండె జబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసు కోవాలి. గుండెపోటు, గుండె జబ్బులను నివారించడం కోసం 1946లో జెనీవా దేశంలో వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంస్థ ఏర్పాటయింది. 1999లో అప్పటి వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ తొలిసారిగా ఈ దినోత్సవాన్ని జరిపాడు. అలా 2000 నుండి ప్రపంచ వ్యాప్తంగా ప్రారంభించ బడింది. 2010 వరకు సెప్టెంబరు నెలలోని ఆఖరి ఆదివారం నిర్వహించ బడిన ఈ దినోత్సవం, 2011వ సంవత్సరం నుంచి సెప్టెంబరు 29వ తేదీన నిర్వహించ బడుతోంది. గుండె విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి, తగిన జాగ్రత్తలు తీసుకోవడానికి ఈ ప్రపంచ హృదయ దినోత్సవం జరుపు కుంటారు. మన శరీరంలోని మిగిలిన భాగాల కంటే కొద్దిగా భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే ఇతర శారీరక అవయవాలు మన శారీరక ఆరోగ్యానికి చాలా అవసరం అయితే, గుండె మన మానసిక ఆరోగ్యానికి కూడా చాలా అవసరం. ప్రతి సంవత్సరం గుండె జబ్బులు పెరుగు తున్నాయి. గుండెకు సంబంధించిన సమస్యలు ఎక్కువ కావడానికి మన జీవన విధానం ముఖ్యమైన కారణమని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

గుండెను ఆరోగ్యంగా చూసు కోవడం, వ్యాధి రాకుండా అవగాహన కలిగించడం మొదలైన అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజున ప్రచారం చేస్తారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంయుక్తంగా దాదాపు 100 దేశాలలో 196 కార్డియాలజీ సొసైటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం, నడక పరుగులకు సందబంధించిన ఆటలు ఆడించడం, బహిరంగ చర్చలు సైన్స్ ఫోరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.


ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, కుటుంబాలు, సంఘాలు, ప్రభుత్వాలు మొదలైనవి గుండె ఆరోగ్యం, ఇతరుల బాధ్యతలను స్వీకరించే కార్యకలాపాల్లో పాల్గొంటాయి. ఈ ప్రచారం ద్వారా అన్ని దేశాల ప్రజలను ఏకంచేసి, ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య కరమైన జీవితాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ కార్యక్రమాలను నడిపిస్తుంది. గుండె జబ్బులు రావడానికి కారణాలను పరిశీలిస్తే...మారిన ఆహారపు అలవాట్లు, సిగరెట్లు, మందు తాగడం, శరీరానికి అవసరమైన వ్యాయామం లేకపోవడం, ఉబకాయం ఇవన్నీ గుండె జబ్బులకు దారితీస్తాయని వైద్యులు చెపుతున్నారు. దశాబ్ద కాలం క్రితం వరకూ ఆసుపత్రిలో హృద్రోగంతో బాధపడే స్త్రీల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఇప్పుడు పురుషులతో సమానంగా స్త్రీల సంఖ్య కూడా ఉంటోంది. దీనికి ఒకటే కారణం స్త్రీలు కూడా పురుషులతో సమానంగా సిగరెట్లు, మద్యం తాగడం అంటున్నారు నిపుణులు. గుండెకు సంబంధమైన వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటే జీవిత కాలాన్ని మరికొంత కాలం సుఖ సంతోషాలతో గడప వచ్చు. వివిధ రకాల గుండె జబ్బులతో బాధ పడుతున్న వ్యక్తులు సాధారణ చిట్కాలను పాటించటం ద్వారా నివారించ వచ్చు. వ్యాయామం, శారీరక శ్రమ: అంటే మీరు ప్రతి రోజూ చేసే పనిలో శారీరక శ్రమను కూడా భాగం చేసుకోవాలి. అంటే సైకిల్ తొక్కడం, మెట్లను ఎక్కడం, వీలైనప్పుడంతా నడవడం చేయాలి. శుభ్రమైన గాలి పీల్చడానికి నడవాల్సి వస్తే నడవాలి. రోజుకు రెండు సార్లు స్ట్రెచ్చింగ్ వ్యాయామాలు ఐదు నిమిషాల పాటు చేయొచ్చు. ఈ చిన్న చిన్న శ్రమలన్నీ ఆరోగ్య ఖాతాలో పడతాయి. ఆహారం, పండ్లు మరియు కూరగాయలలో ఫైబర్ తో పాటుగా, విటమిన్లు, ఖనిజాలు మరియు అనామ్ల జనకాలు, పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. రక్తపోటు నిర్వహణ విషయానికి వస్తే తినే ఆహారంలో పొటాషియం పెంచడం, సోడియం తగ్గించడం చాలాముఖ్యం. పొటాషియం, సోడియం ప్రభావాలు తక్కువ, అధిక రక్తపోటులకు సహాయం చేస్తాయి. సిట్రస్ పండ్లు, అరటిపండ్లు, బంగాళా దుంపలు, టమాటాలు మరియు బీన్స్ లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అలాగే తేలిక ఆహారాలను తీసుకోవాలి. ఇటీవల ఒక అధ్యయనం ప్రకారం తెల్ల పండ్లు మరియు కూరగాయలు (ఆపిల్స్, దోసకాయలు, కాలీఫ్లవర్ వంటి) అధికంగా తిన్న ప్రజలకు స్ట్రోక్ వచ్చే ప్రమాదం 52 శాతం తగ్గిందని తేలింది. గుండె పోటుకు ప్రధాన కారణం మానసిక ఒత్తిడి. ఒక వ్యక్తి అధిక మానసిక ఒత్తిడికి గురైనప్పుడు, ఆ వ్యక్తికి గుండె పోటు వస్తుందని గమనించి ఉండవచ్చు. కాబట్టి అతిగా ఆందోళన చెందకుండా సంతోష మైనా లేదా విచారకరమైన మానసిక స్థితి కానీ ఎక్కువ ఉద్వేగానికి లోనవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అందుకు యోగా సహాయ పడుతుంది. మన గుండె ఒక పంపులా పనిచేస్తూ శరీరంలోని అన్ని భాగాలకు రక్త సరఫరా చేస్తుంటుంది. మామూలు పంపులు పని చేయటానికి విద్యుత్తు అవసరమైనట్టే మన గుండె నిరంతరం కొట్టు కోవటానికి కూడా శక్తి కావాలి. ఇందుకు గుండె పైగదుల్లో కుడి వ్కెపున సైనో ఏట్రియల్ నోడ్ (ఎస్ఏ నోడ్), ఏట్రియో వెంట్రిక్యులార్ నోడ్ (ఏవీ నోడ్) అనే కేంద్రాలుంటాయి. వీటి నుంచి నిరంతరం విద్యుత్ ప్రేరేపణలు వెలువడు తుంటాయి. 'ఎస్ఏ నోడ్' నుంచి వెలవడే విద్యుత్ ప్రేరణలు గుండె పైగదుల్కెన కుడి కర్ణిక నుంచి ఎడమ కర్ణికకు చేరుకొని.. అవి రెండూ మూసుకునేలా చేస్తాయి. దాంతో రక్తం వేగంగా నెట్టినట్టుగా కింది గదుల్కెన జఠరికల్లోకి వస్తుంది. అప్పుడు 'ఏవీ నోడ్' నుంచి వెలువడే విద్యుత్ ప్రేరణలు జఠరికలు మూసుకునేలా చేస్తాయి. ఇదంతా ఒక క్రమపద్ధతిలో, లయాత్మకంగా, నిరంతరాయంగా జరుగు తుండటం వల్ల రక్తం ధమనుల్లోకి పంప్ అవుతుంది. అయితే కొన్నిసార్లు రకరకాల సమస్యల కారణంగా ఈ విద్యుత్ ప్రేరణలు గతితప్పి, గుండె లయ దెబ్బ తినొచ్చు. దీన్నే 'అరిత్మి యాసిస్' అంటారు. దీంతో గుండె కొట్టుకునే వేగం క్రమంగా తగ్గటం (బ్రాడీకార్డియా), అనూహ్యంగా పెరగటం (టెకీకార్డియా) వంటి పరిస్థితులు తలెత్తవచ్చు. హార్ట్ ఎటాక్ కు కార్డియాక్ అరెస్టుకు తేడా ఉంది.

కరోనరీ ధమనులు (కరోనరీ ఆర్టెరీస్)లో బ్లాకులు ఏర్పడినప్పుడు హార్ట్ ఎటాక్ వస్తుంది. గుండె కండరానికి (కార్డియాక్ మజిల్) రక్త ప్రసరణ చేసే రక్త నాళాలనే కరోనరీ ధమనులు అంటారు. అలా బ్లాకులు ఏర్పడి నప్పుడు గుండెకు ఆక్సిజన్ నిండిన రక్తం అందదు. ఆ బ్లాకులు త్వరగా తెరుచు కోకపోతే మనిషి చనిపోతాడు. ఇక కార్డియాక్ అరెస్టు అంటే...ఒక్కసారిగా గుండె.. రక్త సరఫరాను ఆపేస్తుంది. మెదడుకి ఆక్సిజన్ అందదు. అప్పుడు మనిషి ఒక్కసారిగా కుప్పకూలి, ఊపిరాడక స్పృహ కోల్పోతాడు. గుండె కొట్టుకోవడం పూర్తిగా ఆగిపోతుంది. దీనినే కార్డియాక్ అరెస్ట్ అంటారు. కొందరు తరచూ కెరీర్, ఆర్థిక పరమైన ఒత్తిళ్లు ఎదుర్కొంటూ ఉంటారు. ఈ ఒత్తిడి గుండె పని తీరుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సాధారణంగా ఆరోగ్యంగా ఉన్న మనిషి గుండె నిమిషానికి 70 నుంచి 80 సార్లు కొట్టు కుంటుంది. మనిషి ఒత్తిడికి గురైనప్పుడు గుండె వేగం 120 నుంచి 150సార్లకు పైగా కొట్టు కుంటుంది. గుండె నుంచి ఇతర శరీర భాగాలకు రక్త ప్రసరణ వేగంగా సాగాల్సిన సమయంలో రక్త నాళాలు చిన్నవిగా కుచించుకు పోతాయి. అప్పటి వరకూ రక్తనాళాల్లో బ్లాకులు లేక పోయినా ఒత్తిడి వల్ల అవి కుచించుకు పోయి సడెన్ కార్డియాక్ అరెస్ట్‌కు కారణం అవుతుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# అజరామరాలు... బాలి చిత్రాలు

### సెప్టెంబర్ 29
### వ్యంగ్య చిత్రకారుడు బాలి జయంతి



బాలి అనే పేరు తెలుగు పత్రికా పాఠకులకు వికసించిన వ్యంగ్య చిత్ర కళకు, సృజనాత్మక ఇలస్ట్రేషన్‌కు చెందిన ఒక ప్రతీకగా నిలిచి పోయింది. అసలు పేరు మెడిశెట్టి శంకరరావు. 1941 సెప్టెంబరు 29న ఆంధ్రప్రదేశ్ లోని అనకాపల్లిలో జన్మించి, తన ప్రత్యేక శైలితో తెలుగు పాఠకుల హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించారు. సాహిత్య కథలు, నవలలు, సంపుటాలను అలంకరించిన ఆయన బొమ్మలు కావ్యంతో పాటే భావాన్ని, సామాజిక సత్యాన్ని, వ్యంగ్య స్ఫూర్తిని ఒకే చూపులో పలికించ గలిగే ప్రత్యేకతతో దృష్టిని ఆకర్షించాయి. బాల్యం నుంచే చిత్రలేఖనంపై ఆసక్తి, ఇంటి ముందు సోదరి వేస్తున్న ముగ్గుల రూపు రేఖలు చూడటం ద్వారా పోషితమై అభివృద్ధి చెందింది. విద్యా పరంపర లేదా శిక్షణకు బదులుగా స్వయంకృషి, నిరంతర ప్రయోగం ద్వారా ఆయన తనకు స్వంతమైన లేఖన శైలిని ఏర్పరచు కున్నారు. ప్రారంభంలో ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో క్లర్క్‌గా ఉద్యోగం ప్రారంభించినప్పటికీ, చిత్రకళపై ఉన్న ఆకర్షణ ఆయనకు ఆ ఉద్యోగాన్ని శాశ్వతంగా వదిలి చిత్రకారుడిగా, రచయితగా జీవితాన్ని అంకితం చేయించే దిశగా నడిపించింది.

1970లలో ఆంధ్రపత్రిక నిర్వహించిన ఆర్టిస్టుల పోటీలో వరుసగా మూడు సార్లు బహుమతులు గెలుచుకోవడం వల్ల బాలి మొదటి గుర్తింపును పొందారు. ఈ గుర్తింపు ఆయనను ప్రొఫెషనల్ రంగంలో ప్రవేశ పెట్టింది. కొంతకాలం ఈనాడు దినపత్రికలో కార్టూనిస్టుగా పనిచేసి పాఠకుల పరిచయాన్ని పొందిన ఆయన, ఆ తర్వాత ఆంధ్రజ్యోతి వారపత్రికలో స్టాఫ్ ఆర్టిస్ట్‌గా చేరారు. ఆంధ్రజ్యోతిలో పనిచేయగా అప్పటి సంపాదకులు పురాణం సుబ్రహ్మణ్య శర్మ సూచన మేరకు ఆయన పేరు "బాలి"గా మార్చుకున్నారు, ఇది అతని కళా జీవితానికి ఒక గుర్తింపు చిహ్నంగా మారింది.

బాలి గీతశైలి సరళమైన దైనా, భావ వ్యాప్తి విస్తారమైనది. బాపు వంటి మహా కళాకారుల మధ్య కూడా బాలి తన ప్రత్యేక ధోరణితో నిలిచారు. ఒకే గీతలో పాత్ర స్వభావాన్ని, వాతావరణాన్ని, కథా సారాన్ని ప్రతిబింబించగల సామర్థ్యం ఆయన ప్రత్యేకత. వ్యంగ్యం ఆయన చిత్రాలకు జీవంబీ సామాజిక, రాజకీయ అంశాలను మృదువుగా, కానీ గాఢంగా హాస్య రసంతో ప్రకటించడం ఆయన ప్రత్యేక శక్తి. ఒక చిత్రం ద్వారా పాఠకుని నవ్వింప జేసి ఆలోచింపచేసి సామాజిక వాస్తవాలను సందేశ రూపంలో చేరవేస్తారు.

# అపర ధన్వంతరి దీవి గోపాలాచార్యులు

## సెప్టెంబర్ 29...దీవి గోపాలాచార్యులు వర్ధంతి



వేదముల వలెనే ఆయుర్వేదం బ్రహ్మచే స్వయంగా తెలుసుకొనబడి, బ్రహ్మ నుండి దక్షప్రజాపతి, ఆయన నుండి అశ్వినీ దేవతలు, వారి నుండి ఇంద్రుడు ఆయుర్వేదమును నేర్చుకున్నారన్నది పురాణ వాక్యం. అనేక వ్యాధులను నయం చేయాలన్న సదుద్దేశంతో భరద్వాజ, ఆత్రేయ, కశ్యప, కాశ్యప, నిమి మొదలగు ఋషులు ఇంద్రుని వేడుకోగా, కాయ, బాల, గ్రహ, ఊర్ధ్వాంగ (శాలక్య), శల్య, దంష్ట్ర, జరా, వృష అను 8 విభాగాలతో కూడిన ఆయుర్వేదమును ఆ ఋషులకు ఇంద్రుడు ఉపదేశించగా , ఆ ఋషులు భూలోకమున శిష్యులకు ఉ పదేశించారని, అగ్నివేశుడు మొదటిగా అగ్నివేశ తంత్రము అనే గ్రంథమును రచించగా, ఆయుర్వేద అవతరణ జరిగినట్లు కథనాలు.

"ఆయువిందతివేత్తివా ఆయుర్వేదః" అన్నది నానుడి. అంటే ఆయువును గూర్చిన విజ్ఞానం. ఇది భారత దేశంలో అతి పురాతనకాలం నుండి వాడుకలో ఉన్న వైద్యం. ఆధునిక వైద్యం కారణంగా, ఇది కొంచం వెనకబడినా ప్రస్తుతకాలంలో తిరిగి ప్రాచుర్యాన్ని సంతరించుకుంటున్నది. శస్త్రచికిత్స చేసే కొన్ని వైద్యరీతుల్లో ఆయుర్వేదం ఒకటి. శాఖోపశాఖలుగా విస్తరించిన ఈ వైద్య ప్రక్రియలు ఆధునిక వైద్యానికి లొంగని కొన్ని రకాలైన దీర్ఘకాలిక వ్యాధుల్ని, మొండి వ్యాధుల్ని సైతం నయం చేస్తాయని చెబుతారు.

భారత దేశంలో సహస్రాబ్దుల నుండి ఆచరణలో ఉన్న ఆయుర్వేదంను నిషేధించాలని బ్రిటిష్ ప్రభుత్వం భావించి అది అశాస్త్రీయం అని నిరూపించటానికి కి ఒక సంఘం ఏర్పరచి, దానితో అశ్వగంధ బలాతిబల మొదలైన మహా మూలికలను నిష్ప్రయోజనం అని నిరూపింప

జేసి ఆయుర్వేదాన్ని భూస్థాపితం చేసే తీవ్ర ప్రయత్నం చేసింది. ప్రమాదం పసిగట్టి భారత వైద్య ప్రతినిధిగా ఎదిరించి నిలిచి "ఆయుర్వేద కాంగ్రెస్ " స్థాపించి ఆసేతు హిమనగం, బర్మా, కాబూల్ లలో పర్యటించి, మహా పండితులను ఏకం చేసి ఉద్యమానికి బాసటగా మద్రాస్ లో ఆయుర్వేద కళాశాల స్థాపించి, అనేక ఆయుర్వేద గ్రంథాలకు సులభ వ్యాఖ్యలు రాసి ప్రచురించి ఆయుర్వేదం మహోన్నత వైద్య విధానం అని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి పండిత దీవి గోపాలాచార్యులు. ఆయన ఆనాడు అంతగా కృషి చేయక పోతే, నేడు ఆయుర్వేదం మచ్చుకైనా కనిపించేది కాదు.

దీవి గోపాలాచార్యులు (అక్టోబరు 10, 1872 - సెప్టెంబరు 29, 1920) వైద్య శాస్త్రవేత్త, హిందూ సంప్రదాయ వైద్య పరిశోధకులు, ఆయుర్వేద పండితులు, అఖిల భారత ఆయుర్వేద విద్యాపీఠానికి పూర్వాధ్యక్షులు. ఆయుర్వేద వైద్య చికిత్సకు దేశస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తెచ్చిన అపర ధన్వంతరిగా పేరు సంపాదించారు. ఆధునిక కాలంలో ఆయుర్వేద వైద్య చికిత్సకు పునరుజ్జీవం కల్పించారు. దక్షిణా పథంలో ఆయుర్వేద వైద్యానికి పునఃప్రాణ ప్రతిష్ఠ చేసి, యావద్భారత ఖ్యాతి గాంచిన ఏకైక ఆంధ్రుడు.

ఆయన స్వగ్రామం. కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం (దివిసీమ) లోని భావదేవరపల్లి గ్రామం . అయితే బందరులో 1872, అక్టోబరు 10 న జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసానంతరం 1886 లో తిరుపతి వెళ్ళి మహంతు పాఠశాలలో కొంతకాలం చదివారు. సంస్కృత భాషాధ్యయనం పూర్తి చేసిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేశారు. సామాజిక సేవకు ప్రాచీన హిందూ సంప్రదాయ వైద్య విధానమే ఉత్తమమని నిర్ధారణకు వచ్చారు.

కర్ణాటక రాష్ట్రం చేరి, మైసూరులోని సంస్కృత కళాశాలలో చేరి, ఆయుర్వేద వైద్య విద్యార్థిగా విద్యాభ్యాసం చేశారు. ప్రాచీన హిందూ వైద్య శాస్త్రాలలో ప్రధాన విభాగంగా రూపొందిన ఆయుర్వేద వైద్య చికిత్సా శాస్త్రమును ఔపోసన పట్టారు. 1893 లో వైద్య విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకొని రెండేళ్ళపాటు విస్తృతంగా దేశ పర్యటనలు చేశారు. నగరాలలోని, కుగ్రామాల లోని భిషగ్వర్యులను శుశ్రూషతో సేవించి, వైద్య పరిశోధనలు చేశారు.

ఆయా ప్రాంతములలోని ప్రకృతి వనరులను, మూలికలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఆ సమయంలో (1894-95) కలరా, ప్లేగు వ్యాధులు దేశమంతా వ్యాపించి ఉన్నాయి. సరైన చికిత్స, ప్రామాణిక మందులు లేక వందలాది మంది మృత్యువాత పడటం చూసిన ఈయన మనసు తల్లడిల్లి పోయింది.

బెంగళూరు లోని థియోసాఫికల్ సొసైటీ వారి ఆసుపత్రిలో వైద్యులుగా చేరి చాలాకాలం వైద్య సేవలు అందిస్తూ, ప్రత్యక్ష శాస్త్రానుభవాన్ని సంపాదించారు. 1898-99 లో బెంగళూరు నగరాన్ని కూడా గొప్ప భయంకర ప్లేగు వ్యాధి చుట్టు ముట్టింది. ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. మైసూరు మహారాజు ఈయనను రాష్ట్ర ఆస్థాన చికిత్సకులుగా నియమించారు. ప్లేగు, కలరా వ్యాధుల నిరోధానికి ప్రాచీన హిందూ సంప్రదాయ వైద్యాన్ని ఉపయోగించుకొని "శతధౌత ఘృతం" "హైమాది పంక్రమ్ (పానకం)" అనే రసాయ నాలను సృష్టించి ఔషధ రూపంలో వ్యాధిగ్రస్తులకు అందించారు. ఆ విధంగా ప్రజలకు ఎంతో మేలు ఒన కూర్చారు.

తర్వాత చెన్నపట్టణం చేరి, శ్రీకన్యకా పరమేశ్వరి ఆయుర్వేద కాలేజి అండ్ హాస్పిటల్ లో ప్రొఫెసర్ గా, వైద్యులుగా పనిచేశారు. ఇంగ్లీషు రాకున్నా ఎనిమిది భారతీయ భాషలు మీద సాధికారత సంపాదించు కున్నారు. వైద్యులుగా పనిచేస్తున్న సమయం లోనే మద్రాసులోనే ఆయుర్వేదా శ్రమమును నెలకొల్పి, మరణించే వరకు అక్కడే ఉన్నారు. మద్రాసు ఆయుర్వేద కాలేజీకి కొంతకాలం ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఆయుర్వేదాంగ శల్యతంత్రము అనే గ్రంథం రచించారు.

దేశీయ ఆయుర్వేద వైద్యానికి ప్రాచుర్యం తీసుకు రావాలనే మహదాశయంతో "ఆయుర్వేదా శ్రమ గ్రంథమాల"ను ఏర్పాటు చేసి వివిధ భారతీయ భాషలలోని ప్రాచీన గ్రంథాలను సేకరించి, ఎంతో అరుదైన వాటిని అనువదింప జేశారు. ఈ గ్రంథమాల నుంచి దాదాపు 22 అతి ముఖ్యమైన వైద్య శాస్త్ర గ్రంథాలు వెలువడినాయి. వాటిలో మాధవ నిదానం, అర్క ప్రణాళిక, ఆయుర్వేద వైద్య పరిభాష, రస ప్రదీపిక, భేషకల్పం మొదలైన శీర్షికలతో ప్రాచీన హిందు వైద్య గ్రంథాలకు తెలుగులో చక్కని వ్యాఖ్యానాలు జోడించి, వివరించారు. ఆయన వైద్య సేవలు గుర్తింపుగా, నాసిక్ (ప్లేగు వ్యాధితో అట్టుడికి పోయిన పట్టణం) లో "ఆయుర్వేద మార్తాండ", కలకత్తాలో "భిషజ్ఞణి" బిరుదులు అందుకున్నారు (1907), ఐదవ జార్జి బ్రిటీష్ పాలక ప్రభుత్వం తరపున "వైద్యరత్న" బిరుదును అందించి (1913) ప్రతిష్ఠాత్మక గౌరవ మన్ననలు అందించారు.

ఆయుర్వేద వైద్య జగత్తుకు ప్రచారం కల్పించటానికి అహరహం కష్టించారు. ఆయన జీవితమే భారతదేశ ఆయుర్వేద చరిత్రగా భాసిల్లింది. 1901లో మద్రాసు ఉ మ్మడి రాష్ట్రంలో తొలి ఆయుర్వేద కళాశాలను స్థాపించారు. 1902లో చెన్నపురి ఆయుర్వేద ప్రచారిణి సభ ప్రారంభించారు. 1905 లో ఆయుర్వేద కళాశాల తొలి పట్ట భద్రుల బృందం బయటికి వచ్చింది. 1917లో ఆయన అఖిల భారతా యుర్వేద విద్యాపీఠానికి అధ్యక్షత వహించి దేశ వ్యాప్తంగా ఆయుర్వేద అభివృద్ధికి కృషిచేశారు. వైద్యరత్న, ఆయుర్వేద మార్తాండ భిష్మణి బిరుదు పొంది ప్రఖ్యాతిచెందారు. దేశవ్యాప్తంగా ఆయుర్వేదాన్ని ప్రచారం చేయడంలో, విస్తృతమైన వ్యాప్తికి కృషిచేయడంలోనూ ప్రశస్తిపొందారు. పలు జాతీయ సదస్సుల్లో, కార్యకలాపాల్లో ప్రసంగాలు చేశారు. 1919 లో "శ్రీ ధన్వంతరి" పక్ష పత్రికను స్థాపించి ఆంధ్ర దేశమంతటా వ్యాపింప జేశారు. ఆయుర్వేద వైద్య ప్రచారానికి తమ సంపాదనంతటినీ ఖర్చు చేశారు. "ఆల్ ఇండియా ఆయుర్వేదిక్ కాంగ్రెస్"కు అధ్యక్షులుగా కొద్దికాలం ఉన్నారు.

ఆయుర్వేద వైద్య ప్రక్రియలో నూతన ఆవిష్కారాలు చేసిన ఈయన 1920, సెప్టెంబరు 29 న మృతి చెందారు.



# పూల సింగిడి

వినీలాకాశం విస్తు పోయేలా కనికట్టు చేసే
కట్లపూల హొయలు నా బతుకమ్మ..
అతివలు కొట్టే చప్పట్ల లయలు నా బతుకమ్మ..
డప్పుల దరువులు నా బతుకమ్మ..
తంగేడుపూల తన్మయం నా బతుకమ్మ..
పసుపంటి పవిత్రతను పంచిపెట్టే గుమ్మడిపూల
గుభాలింపు నా బతుకమ్మ..

ముద్ద గోరంటల ముసిముసి నవ్వులు..
గుసగుసలాడే గునుగుపువ్వులు..
జాజిమల్లెల జాతర నా బతుకమ్మ..
మంచి గంధపు పరిమళాలు నా బతుకమ్మ..
పరికిణీ కట్టి పాడే పట్టుకుచ్చుపూల పరవశం నా
బతుకమ్మ...

ఇంతుల ఆరాటం..
చేమంతుల కోలాటం..
బంతిపూల కాంతులు నా బతుకమ్మ..
పూబంతుల చెండులు నా బతుకమ్మ..
ఆంగనలు కలిసి
అమ్మను కొలుస్తూ ఆడే ఆటలు నా బతుకమ్మ..
చప్పట్లతో పాడే పాటలు నా బతుకమ్మ..
గాజుల గలగలల జతులు నా బతుకమ్మ..
సుతారంగా చేసే శృతులు నా బతుకమ్మ..

ధవళకాంతుల దగదగలు..
వెన్నెల విరుల నిగ నిగలు..
అల్లిపూల ఆటలు..
మందార మాలలు..
గౌరమ్మ పూజలు నా బతుకమ్మ..
గంగమ్మ నెలవులు నా బతుకమ్మ..
అవనికొచ్చిన అందం నా బతుకమ్మ..
హద్దులు ఎరుగని ఆనందం నా బతుకమ్మ..
సకల వర్ణశోభను పంచే భోగం నా బతుకమ్మ..
బడుగు బతుకులకు
భాగ్యం తెచ్చిన త్యాగం నా బతుకమ్మ..!

అంబరాన ఆవిష్కారమయ్యే సింగిడివోలె ఈ భువిన
సాక్షాత్కారించే పూలసింగిడి నా బతుకమ్మ..

బి.ప్రభాకర్ రెడ్డి, టీచర్,
మహాదేవపూర్,
జయశంకర్ భూపాలపల్లి
7569975383



# భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న (బయోటెక్నాలజీ) జీవ సాంకేతిక రంగం

**వరల్డ్ హార్ట్ డే సందర్భంగా.**

మానవాళి అవసరాలకు సూక్ష్మజీవులు, వృక్ష జంతు కణాలను లేదా కణాల భాగాలను పారిశ్రామికంగా అభివృద్ధి పరిచి ఉత్పత్తి చేసే పరిజ్ఞాన్ని జీవసాంకేతిక లేదా బయోటెక్నాలజీగా పిలుస్తారు. ఉదాహరణకు హార్మోన్లు ఎంజైములు టీకాలు వృద్ధి కార్యక్రమాలు జీవరాసుల వినియోగం ద్వారా వైద్యరంగం ఇతర రంగాల్లో మానవాళి అవసరాలు తీర్చగలిగే పదార్థాలను ఉత్పత్తి చేసే పరిజ్ఞాన్ని జీవ సాంకేతిక లేదా బయోటెక్నాలజీ పరిజ్ఞానం అంటారు. జీవ సాంకేతిక పరిజ్ఞానంలో వినియోగించే పద్ధతులు పరికరాల వల్ల దీని బయో ఇంజనీరింగ్, బయో మెడికల్, ఇంజనీరింగ్ బయో మ్యానుఫ్యాక్చరింగ్ మాలిక్యులర్ ఇంజనీరింగ్ వంటి విభాగాలుగా అరుదైన పేర్లతో పిలవచ్చు. జీవ సాంకేతిక అనే పదాన్ని 1919లో ప్రతిపాదించిన వారు హంగరీ శాస్త్రవేత్త కార్ల్ 20వ శతాబ్దం చివర 21వ శతాబ్దం మొదట్లో జీవ సాంకేతికలో వచ్చిన పరిశోధనలు అభివృద్ధి ఫలితంగా మరిన్ని శాస్త్ర విభాగాలు విస్తృతంగా వెలుగులోకి వచ్చాయి. ఉదాహరణకు జినోమిక్స్, రికమండి,అప్లైడ్ ఇమినాలజీ రోగనిర్ధారణ పద్ధతిలో మొదలగునవి వ్యవసాయానికి సంబంధించిన చరిత్రను పరిశీలిస్తే రైతులు తమకు తెలియకుండానే తమ పంటలను నూతన వాతావరణ పరిస్థితిలో సాగు చేయడం కావలసిన లక్షణాలను పంట ఉత్పత్తులను ఆపాదించడం కోసం చేసే బ్రీడింగ్ వంటి ప్రక్రియలను జీవ సాంకేతిక పరిజ్ఞానంగా గుర్తించవచ్చు. ప్రాచీన కాలం నుంచే బీరు ఉత్పత్తికి కిన్వనం వంటి జీవ సాంకేతిక పద్ధతులు ప్రాచీన మెసపటోనియా, చైనా ,ఈజిప్ట్ భారతదేశంలో గమనించవచ్చు. ఇవే పద్ధతులు నేటికీ మనం వినియోగిస్తున్నాం. ప్రాచీన యుగాల్లో ఇథనాల్ ఉత్పత్తి లాప్టిక్ సోయా సాసులను అధిక కాలం పాటు చెడిపోకుండా ఉంచడానికి ఈ జీవ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కెన్వన ప్రక్రియ వాడినట్లు తెలుస్తుంది. 1857లో లూయిా పాశ్చర్ పాశ్చరైజేషన్ ద్వారా కిన్వన ప్రక్రియ పూర్తి మొదలగు వివరాలు ప్రపంచానికి తెలియ వచ్చాయి. ఈ ప్రయోగశాలతో ఆహారాన్ని రూపంలోకి జీవ సాంకేతిక విధానాల ద్వారా మార్చవచ్చని తెలిసింది. 1917లో పారిశ్రామికరణ జీవ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విస్మన్ శాస్త్రవేత్త మొక్కజొన్న లోని పిండి పదార్థాల నుండి క్లస్ట్రీయం టెక్క బోటి అనే బాక్టీరియా ఆధారంగా కింద ప్రక్రియ సహాయంతో పదార్థాలను రూపొందించాడు. జీవ సాంకేతిక సహాయంతో 1928లో యాంటీబయాటిక్ ఉత్పత్తి సాధ్యమైంది. 1940 నాటికి మానవుడులో బ్యాక్టీరియా సంక్రమణలు సమర్థవంతంగా ఎదుర్కొనేలా వైద్యరంగంలో పెన్సిలిన్ వినియోగం ఆరంభమైంది. వైద్యరంగంలోనే కాకుండా శక్తి రంగంలోనూ జీవ సాంకేతిక అనువర్తనాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. ఉదాహరణకు పెరుగుతున్న జీవ ఇంధనను డిమాండ్ చెప్పవచ్చు. అమెరికాలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఎనర్జీ వారి ప్రకారం ఇథనాల్ వినియోగం పెరగడం వల్ల 2030 నాటికి పెట్రోల్ ఆధారిత ఇందన వినియోగం 30% వరకు తగ్గుతుందని అంచనా. జీవ సాంకేతిక అనువర్తనాలను ప్రధానంగా వైద్యరంగం, పంట దిగిబడులు వ్యవసాయం ఆహార ఆహార ఇతర పంటలు ఇతర దిగుమతులు పర్యావరణ రంగాల్లో అధికంగా మనం చూడవచ్చు. దీనికి ఉదాహరణగా జీవ సాంకేతిక ద్వారా సూక్ష్మజీవుల సహాయంతో కార్బన్ పదార్థాలైన బీరు పాల ఉత్పత్తులను తయారు చేయడం మరొక ఉ దాహరణగా సహజ సిద్ధ వాతావరణంలో పెరిగే బ్యాక్టీరియా సహాయంతో గనుల్లో పరిశ్రమల్లో చేపట్టే బయోలీచింగ్ ప్రక్రియ అని చెప్పవచ్చు. వ్యర్థాల సమర్థ నిర్వహణకు జీవ ఆయుధాల తయారవులోనూ జీవ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా భారత దేశంలో దినదినాభివృద్ధి చెందుతున్న మానవాళికి అవసరమైన వాటిని




పారిశ్రామికంగా పెద్ద మొత్తంలో తయారు చేయడానికి జీవ సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో సహాయపడుతుంది. ఈ క్రమంలోనే జీవ సాంకేతిక పరిజ్ఞానం పలు నూతన శాఖలకు ఆవిర్భావం వేసింది. జీవ సాంకేతిక వల్ల డాలి అనే గొర్రెపిల్ల క్లోనింగ్ ద్వారా రూపొందించిన మొదటి క్షీరథం కావడం విశేషం. ఈ జీవ సాంకేతిక విధానం వల్ల మూలకణాలు పలు వ్యాధులు నివారణలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. జీవకణ సాంకేతిక వల్ల వైద్యరంగంలో అనేక అద్భుతాలు చోటు చేసుకుంటున్నాయి. జీవ కన సాంకేతిక వల్ల మధుమేహ వ్యాధి కీళ్లవాపు జబ్బు నరాలు కండరాల బలహీనత జబ్బు మెదడులోని కణాలు నిర్జీవని చెందే జబ్బు, ఎముకలు జబ్బు మెదడు సంబంధ వ్యాధులను నివారణ పుట్టుకతో వచ్చే రుగ్మతల కారణంగా నేర్చుకోవడంలో ఏర్పడే వైట్ కలర్ ని తొలగించడంలో వెన్నముఖ గాయాలు నయం చేయడంలో వృద్రోగ సంబంధ వ్యాధుల చికిత్సలు క్యాన్సర్ వ్యాధులను నయం చేయడంలో విరిగిపోయిన చెడిపోయిన దంతాలను తిరిగి రూపొందించడంలో దృష్టి ధారణ సంబంధ సమస్యలను నివారించే దృష్టిని పునరుద్ధరించడంలో వినికిడి సమస్యలను తొలగించడంలో వినికిడి సంబంధ వ్యాధులు నివారించడంలో గాయాలను త్వరగా మాన్పించడంలో ఆమ్యూట్రాఫిక్ లెటర్ చికిత్సలో వంధ్యత్వ నివారణలో ఇటీవల కాలంలో శాస్త్రవేత్తలు పిండ సంబంధం మూలకానాలను వేరు చేయడం వర్ధనం చేయడంలో సఫలీకృతులయ్యారు. ఇవేకాకుండా సోమాటిక్ సెల్ న్యూక్లియర్ ట్రాన్స్ఫర్ విధానంలో మూలకాలాలు తయారు చేయడం తదితర వ్యాధులను నివారించడం ముఖ్యంగా హృద్రోగ సంబంధ వ్యాధులను చికిత్సలో ఈ బయో టెక్నాలజీ రంగం ఎంతగానో ఉపయోగపడుతుందని అతిశయోక్తి లేదు. వరల్డ్ హార్ట్ డే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటాం ఈ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం హృదయ సంబంధిత వ్యాధుల గురించి అవగాహన కలిగించడం వాటిని నివారించడానికి ప్రజలను ప్రోత్సహించడం. ముఖ్యంగా గుండె ఆరోగ్యం గురించి ప్రజల్లో అవగాహన కలిగించడం ఆరోగ్యకరమైన జీవన శైలి రూపొందించడం. ప్రస్తుతం బయోటెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందడం వల్ల గుండెజబ్బుల నివారణ కు వేగంగా హార్ట్ సర్జరీల ద్వారా మరణాలను వీలైనంతవరకు భారత్ లో తగ్గించగలుగుతున్నాం.



పందిరి: శ్రీనివాసులు. ఎంఏ (జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజే (జర్నలిజం) పిజిడిసిజే (జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ

## ఈ ఆకులు అమృతం కన్నా

# పవర్‌ఫుల్..

దెబ్బకు ఆ వ్యాధులన్నీ పరారే..



దేశంలో తులసి మొక్కను పవిత్రమైనదిగా భావిస్తారు.. దీనిలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. అందుకే.. తులసిని ఆయుర్వేదంలో తల్లిలాంటి మూలికగా పరిగణిస్తారు. ఇది మతపరంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ముఖ్యమైనది. తులసిని తీసుకోవడం వల్ల వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తులసిలో.. జలుబు, ఫ్లూ, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, ఒత్తిడిని తగ్గించడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. తులసిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, యూజినాల్ వంటి ఫైటోకెమికల్స్ ఉంటాయి.. ఇవి మొత్తం ఆరోగ్యానికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే.. తులసి కషాయం తాగితే.. ఎన్నో సమస్యలకు చెక్ పెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**తులసి కషాయం ..**

తులసి కషాయం అనేది అల్లం, నల్ల మిరియాలు, దాల్చిన చెక్క, అతిమధురం వంటి ఇతర ఔషధ సుగంధ ద్రవ్యాలు.. మూలికలతో తులసి ఆకులను మరిగించి తయారుచేసే ఆయుర్వేద పానీయం. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా కాలానుగుణ ఇన్ఫెక్షన్ల నుండి కూడా రక్షిస్తుంది.

**ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం తక్కువ..**

వర్షాకాలంలో ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.. ఎందుకంటే వర్షాకాలంలో ధూళి, కలుషితమైన నీరు, క్రిములు వేగంగా వ్యాపిస్తాయి. తులసి కషాయం దాని యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాల కారణంగా వీటి నుండి రక్షిస్తుంది. అంతేకాకుండా.. శీతాకాలంలో జలుబు, దగ్గు వ్యాధులు సర్వసాధారణం అవుతాయి.. ఇది జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. తులసి కషాయం దగ్గును తొలగిస్తుంది.. అంతేకాకుండా శరీరానికి వెచ్చదనాన్ని అందిస్తుంది. దీనితో పాటు, ఇది వ్యాధులకు శరీర నిరోధకతను పెంచడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇది పిల్లలు – వృద్ధులకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

**తులసి కషాయాన్ని ఎలా తయారు చేయాలి:**



తులసి కషాయాన్ని తయారు చేయడానికి, ఒక గ్లాసు నీరు తీసుకొని 5–7 తులసి ఆకులు జోడించండి. 1 అంగుళం అల్లం ముక్క, 3–4 నల్ల మిరియాలు, కొద్దిగా దాల్చిన చెక్క జోడించండి. నీరు సగం తగ్గే వరకు మరిగించండి. కావాలనుకుంటే, రుచి కోసం చల్లబడిన తర్వాత కొద్దిగా తేనె జోడించండి. ఈ కషాయాన్ని రోజుకు 1–2 సార్లు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.

**తులసి కషాయం ఈ వ్యాధులను నయం చేస్తుంది..**

తులసి కషాయం జలుబు – దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. శ్లేష్మం, కఫాన్ని తొలగించడం ద్వారా గొంతును క్లియర్ చేస్తుంది.. వైరల్, మలేరియా వంటి జ్వరాలకు ప్రయోజనకరంగా ఉంటుంది.. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది.. గ్యాస్, అజీర్ణం, కడుపు నొప్పిని తగ్గిస్తుంది. ఇది శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది.. ఇంకా గుండె, శ్వాసకోశ వ్యవస్థను రక్షిస్తుంది.


చరక సంహిత తులసిని ఒక క్రిమినాశక, కఫహరమైనదిగా వర్ణించగా, సుశ్రుత సంహిత దీనిని శ్వాసకోశ వ్యాధులకు ఔషధంగా, విరుగుడుగా వర్ణిస్తుంది. తులసి మొక్కలు పగలు, రాత్రి ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి.. ఇవి ఇతర మొక్కలలో ప్రత్యేకంగా ఉంటాయి. తులసి H1N1, డెంగ్యూ, మలేరియా, సాధారణ జలుబుకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆధునిక పరిశోధన నిరూపించింది. దీని ఫైటోకెమికల్స్ సెల్ DNA విచ్ఛిన్నతను నిరోధిస్తాయి. ఇది సహజ క్యాన్సర్ నిరోధక ఏజెంట్‌గా మారుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

## బాబోయ్.. నిద్రలేమి కాదు..

# 9 గంటల నిద్ర..!

సాధారణంగా మనం తక్కువ నిద్రపోవడం ఆరోగ్యానికి హానికరం అని అనుకుంటాము. కానీ నిజం ఏమిటంటే మనం ఎక్కువసేపు నిద్రపోయినా కూడా ఆరోగ్య ప్రమాదాల భయం ఇంకా ఉంటుంది. అవును, నేటి ఆధునిక జీవనశైలి, బిజీ లైఫ్ కారణంగా చాలా మంది రాత్రుళ్లు ఆలస్యంగా నిద్రపోతున్నారు. ఉదయం కూడా అంతే ఆలస్యంగా నిద్రలేస్తుంటారు. కానీ, ఇటీవలి అధ్యయనం ప్రకారం, మీరు ఎన్ని గంటలు నిద్రపోతారనేది, నిద్ర నుండి మేల్కొనే దానికంటే తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటుందని నిరూపించాయి. నిద్రలేమి, అతి నిద్ర రెండూ ఇప్పుడు అకాల మరణానికి ఎక్కువ ప్రమాదంతో ముడిపడి ఉన్నాయి. మనం తేలికగా తీసుకునే నిద్ర జీవితంలోని అత్యంత శక్తివంతమైన మందులలో ఒకటిగా నిపుణులు చెబుతున్నారు.





**9 గంటల కంటే ఎక్కువ నిద్రపోవడం వల్ల కలిగే ప్రమాదాలు:**

పబ్‌మెడ్‌లో ప్రచురితమైన ఒక సమీక్ష ప్రకారం, రాత్రికి 7 గంటల కంటే తక్కువ నిద్రపోయే పెద్దలకు సిఫార్సు చేయబడిన 7 నుండి 8 గంటలు నిద్రపోయే వారి కంటే 14శాతం ఎక్కువ మరణ ప్రమాదం ఉంది. రాత్రికి 9 గంటలు లేదా అంతకంటే ఎక్కువ నిద్రపోయే వారికి 34శాతం ఎక్కువ ప్రమాదం ఉంది. ఆసక్తికరంగా పురుషుల కంటే మహిళలు ఎక్కువసేపు నిద్రపోవడం వల్ల ఎక్కువగా ప్రభావితమవుతారు.

**రాత్రిపూట బాగా నిద్రపోవడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

మీ విశ్రాంతి సమయం వివిధ శరీర విధులను ప్రభావితం చేస్తుందని అమెరికన్ స్లీప్ ఫౌండేషన్ సూచిస్తుంది. నిద్ర శరీరానికి విశ్రాంతి ఇవ్వడం కంటే ఎక్కువ చేస్తుంది. ఇది జ్ఞాపకశక్తి, మానసిక స్థితి, జీవక్రియ, గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. తగ్గిన నిద్ర రక్తంలో చక్కెర స్థాయిలను మరింత తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది.

మరోవైపు, ఎక్కువ నిద్రపోవడం వల్ల కలిగే నష్టాలు:
ఎక్కువ నిద్రపోవడం వల్ల మంట, ప్రారంభ అభిజ్ఞా క్షీణత కూడా వస్తుంది. ప్రతి శరీరానికి దాని స్వంత నమూనా ఉన్నప్పటికీ చాలా మంది ఆరోగ్యకరమైన పెద్దలకు ప్రతి రాత్రి 7 నుండి 9 గంటల నిద్ర అవసరం. ముఖ్యంగా స్థిరత్వం అవసరం. చాలా తక్కువ, ఎక్కువ నిద్ర మధ్య వ్యత్యాసం. ముఖ్యంగా కాలక్రమేణా శరీరానికి



గందరగోళ సంకేతాలను పంపుతుంది.

**మంచి నిద్ర రావాలంటే ఏం చేయాలి?:**

**1. నిద్రవేళ, మేల్కొనే సమయాన్ని సెట్ చేసుకోండి:**
వారాంతాల్లో, సెలవు దినాల్లో కూడా మీ శరీరం అదే దినచర్యను ఇష్టపడుతుంది కాబట్టి, అదే మేల్కొనే, నిద్రవేళ సమయాన్ని కంటిన్యూ చేసుకోండి.

**2. లేట్ నైట్ గాడ్జెట్స్ ని దూరంగా ఉంచండి:**
గతంలో టీవీ విలన్ గా ఉండేది. ఇప్పుడు ఫోన్, ల్యాప్ టాప్ అన్నీ కూడా మీ నిద్రకు శత్రువులే. నిద్రపోవడానికి గంట ముందు వీటిని ఆపివేయండి. ప్రశాంతమైన నిద్ర కోసం తప్పనిసరి.


**3. సూర్యరశ్మిని లోపలికి రానివ్వండి:**
ఉదయం నడక లేదా ఎండ పడే కిటికీ దగ్గర కూర్చోవడం వల్ల మీ అంతర్గత గడియారం రీసెట్ అవుతుంది.

## రూ. 300కే రోజుకి

# 3జీబీ డేటా!

### కొత్త రీఛార్జ్ ప్లాన్స్‌పై మీరూ ఓ లుక్కేయండి!


**బీఎస్ఎన్ఎల్ సంస్థ 4జీ నెట్వర్క్‌లోకి లేట్‌గా ఎంట్రీ ఇచ్చినా లేటెస్ట్‌గా ఇచ్చింది. క్లౌడ్ బేస్డ్ ఫ్యూచర్ రెడీ 4జీ టెక్నాలజీని రెడీ చేసింది. అంటే ఫ్యూచర్ లో ఎటువంటి అంతరాయం లేకుండా 5జీకి అప్‌గ్రేడ్ చేసుకునే వీలుంటుంది.**




కొత్త ప్లాన్స్

4జీ నెట్వర్క్ మొదలుపెట్టిన సందర్భంగా బీఎస్ఎన్ఎల్ కొత్త రీఛార్జ్ ప్లాన్స్ ను అనౌన్స్ చేసింది. ఇందులో రూ.225 ప్లాన్ చాలా పాపులర్ అవుతోంది. రూ.225 కే రోజుకు 2.5జీబీ డేటా, అన్‌లిమిటెడ్ లోకల్ కాల్స్, రోజుకు 100 మెసేజ్ లు పొందొచ్చు. ఈ ప్యాక్ నెల రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. రూ.229 ప్లాన్ తో రోజుకు 2జీబీ డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్, 100 మెసేజ్ లు, నెల రోజుల వ్యాలిడిటీ, అలాగే రూ.199 ప్యాక్ తో రోజుకు 2జీబీ డేటా, 28 రోజుల వ్యాలిడిటీ ఉంటుంది. అలాగే ఈ లిస్ట్ లో మరికొన్ని ప్లాన్స్ కూడా ఉన్నాయి. వాటి వివరాల్లోకి వెళ్తే..

రూ.2399 ప్యాక్‌తో రోజుకు 2జీబీ డేటా, 365 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.
రూ.1999 ప్యాక్ తో రోజుకు 1.5 జీబీ డేటా, 330 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.
రూ.997 ప్యాక్ తో రోజుకు 2 జీబీ డేటా, 160 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.
రూ.599 ప్యాక్ తో రోజుకు 3 జీబీ డేటా, 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.
రూ.347 ప్యాక్ తో రోజుకు 2 జీబీ డేటా, 50 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.
రూ.299 ప్యాక్ తో రోజుకు 3 జీబీ డేటా, 30 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.
రూ.247 ప్యాక్ తో 50 జీబీ డేటా, 30 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.
రూ.239 ప్యాక్ తో రోజుకు 2 జీబీ డేటా, 1 నెల వ్యాలిడిటీ లభిస్తుంది.
రూ.197 ప్యాక్ తో మొత్తం 4 జీబీ డేటా, 300 నిమిషాల కాలింగ్ టైం , 54 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.
రూ.153 ప్యాక్ తో రోజుకు 1 జీబీ డేటా, 25 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.
రూ.147 ప్యాక్ తో మొత్తం 10 జీబీ డేటా, 25 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.



నినాదం మార్కెట్

# 5 రోజుల్లో రూ.16 లక్షల కోట్ల నష్టం..

గత వారం (సెప్టెంబర్ 22 నుండి 26 వరకు) స్టాక్ మార్కెట్లో నష్టాలు కొనసాగుతున్నాయి. ఈ కాలంలో భారత స్టాక్ మార్కెట్ తీవ్ర క్షీణతను నమోదు చేసింది.

ఈ క్షీణత చాలా తీవ్రంగా ఉండటంతో పెట్టుబడిదారులు కేవలం ఐదు రోజుల్లోనే రూ.16 లక్షల కోట్లు కోల్పోయారు. శుక్రవారం ఒక్క రోజే సుమారు రూ.7 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. శుక్రవారం సెన్సెక్స్ 733.22 పాయింట్లు లేదా 0.90% పడిపోయి 80, 426.46 వద్ద ముగిసింది. దీనితో గత వారంలో దాదాపు 2,587 పాయింట్ల క్షీణ తను నమోదు చేసింది. ఇంతలో నిఫ్టీ 50 కూడా 236.15 పాయింట్లు లేదా 0.95% పడిపోయి 24,654.70 వద్ద ముగిసింది.

**స్టాక్ మార్కెట్ ఎందుకు పడిపోయింది?**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ H-1B వీసాల కోసం ఫీజులను పెంచాలని తీసుకున్న నిర్ణయం కారణంగా ఐటీ స్టాకులు ఒత్తిడిలో ఉన్నాయి. దీని కారణం గా ఐటీ స్టాకులు అత్యధికంగా క్షీణించాయి. దీని కారణంగా శుక్రవారం నిఫ్టీ ఐటీ అత్యధికంగా నష్టపోయింది. టీసీఎస్, హెచ్‌సీఎల్‌టెక్, ఇన్ఫోసిస్ వంటి భారతీయ ఐటీ కంపెనీల షేర్లు శుక్రవారం వరుసగా ఆరో సెషన్‌లో క్షీణతను నమోదు చేశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 8% తగ్గింది. టీసీఎస్ అతిపెద్ద నష్టాన్ని చవిచూసింది. టీసీఎస్ 52 వారాల కనిష్ట స్థాయికి పడిపోయింది.



అలాగే ఈ వారం మార్చి 2020 తర్వాత టీసీఎస్‌కు అత్యం త దారుణంగా ఉంది. ఐటీ స్టాక్ లలో ఆరు రోజుల క్షీణత మార్కెట్ క్యాప్‌లో రూ.2 లక్షల కోట్లకు పైగా నష్టాన్ని కలిగించింది.

బ్రాండెడ్, పేటెంట్ పొందిన ఔషధాల దిగుమతులపై అక్టోబర్ 1 నుండి 100% సుంకాన్ని ట్రంప్ ప్రకటించారు. దీని తరువాత సన్ ఫార్మా, లుపిన్, అరబిందో ఫార్మా, గ్లాండ్ ఫార్మా, సిప్లాతో సహా అనేక భారతీయ ఔషధ కంపెనీల షేర్లు శుక్రవారం 10% వరకు తగ్గాయి. ఈ సుంకాలు ఈ కంపెనీల పోర్ట్‌ఫోలియోలలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉన్న జనరిక్ ఔషధాలను కూడా కవర్ చేస్తాయనే భయాలు కూడా ఉన్నాయి. వోకార్డ్, కాప్లిన్ పాయింట్ వంటి చిన్న ఔషధ కంపెనీల షేర్లు 10% వరకు పడిపోయాయి. సన్ ఫార్మా షేర్లు 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.

స్టాక్ మార్కెట్ క్షీణతకు విదేశీ పెట్టుబడిదారులు అమ్మకాలు జరపడం కూడా ఒక ప్రధాన కారణం. శుక్రవారం విదేశీ పెట్టుబడిదారులు రూ.16,057.38 కోట్ల విలువైన దేశీయ వాటాలను విక్రయించారు. అదే సమయంలో భారతీయ పెట్టుబడిదారులు కూడా రూ.11,464.79 కోట్ల విలువైన వాటాలను విక్రయించారు.

గతవారం ఇండెక్స్ 1,000 పాయింట్ల లాభానికి నిఫ్టీ బ్యాంక్ అతిపెద్ద సహకారి. అయితే నిఫ్టీ బ్యాంక్‌కు బ్యాంకింగ్ ఇండెక్స్ నుండి తక్కువ మద్దతు లభించింది. నిఫ్టీ బ్యాంక్ 55,700 స్థాయినిపైకి నిలబెట్టడంలో విఫలమవడమే కాకుండా 55,000 మార్క్, కీలకమైన 54,500 సపోర్ట్ జోన్ కంటే దిగువకు పడిపోయి నిఫ్టీపై ఒత్తిడిని పెంచింది.
సోమవారం నుండి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణించడం కూడా స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ దాదాపు 88కి బలహీనపడింది.

**వచ్చే వారం మార్కెట్‌కు కీలకం..**
రెండవ త్రైమాసిక వ్యాపార అప్‌డేట్‌లు వచ్చే వారంలో రావడం ప్రారంభమవుతుంది. అక్టోబర్ 1 నుండి ఆటో రంగ అమ్మకాల డేటా కూడా విడుదల అవుతుంది. ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీ కూడా వచ్చే వారం సమావేశం కానుంది. ఇక్కడ రెపో రేటుపై అప్‌డేట్‌ను ఆశించవచ్చు. అక్టోబర్ 9న TCS త్రైమాసిక ఫలితాల ప్రకటనతో త్రైమాసిక ఫలితాల సీజన్ ప్రారంభమవుతుంది. గురువారం సెలవు దినం కావడంతో తదుపరి వారం కూడా తక్కువగా ఉంటుంది.

## ఉత్తమమైన వడ్డీ రేట్లు..

# ఏ బ్యాంకు ఎంతో తెలుసా?




బ్యాంక్ ఎఫ్‌డీలు ఎల్లప్పుడూ గొప్ప పెట్టుబడి ఎంపిక. బ్యాంక్ FD మీ డబ్బును కోల్పోతామనే భయం ఉండవు. ఇంకా, రాబడి ముందే నిర్ణయించబడి ఉంటుంది. అందుకే బ్యాంక్ FD లు పెట్టుబడిదారులలో బాగా ప్రాచుర్యం పొందాయి. దేశవ్యాప్తంగా వివిధ బ్యాంకులు వేర్వేరు ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను అందిస్తున్నాయి. అదనంగా బ్యాంకులు NRIల కోసం ప్రత్యేకంగా NRI FDలను అందిస్తాయి. తద్వారా వారు తమ డబ్బును సురక్షితంగా పెట్టుబడి పెట్టడానికి, మంచి, స్థిర రాబడిని సంపాదించడానికి వీలు కల్పిస్తుంది. ఎన్ఆర్ఐలు అంటే విదేశాల్లో నివసించే భారతీయులు. ఈరోజు NRIలకు తమ ఎఫ్‌డీలపై ఉత్తమ రాబడిని అందించే దేశంలోని అగ్రశ్రేణి బ్యాంకుల గురించి తెలుసుకుందాం.

ఇది కూడా :
**ఇండస్‌ఇండ్ బ్యాంక్:**
ఇండస్‌ఇండ్ బ్యాంక్ తన ఎన్ఆర్ఐ ఎఫ్డీలపై చాలా మంచి వడ్డీ రేట్లను అందిస్తుంది. ఇండస్‌ఇండ్ బ్యాంక్ 1 సంవత్సరం ఎన్ఆర్ఐ ఎఫ్డీపై వడ్డీ రేటు 7 శాతం.
**కోటక్ మహీంద్రా బ్యాంక్:**
కోటక్ మహీంద్రా బ్యాంక్ NRI FD పై వడీ రేటు 6.6 శాతం. ఈ వడ్డీ రేట్లు 1 సంవత్సరం కాలానికి ఉంటాయి.

HDFC బ్యాంక్: HDFC బ్యాంక్ 1–సంవత్సరం ఎన్ఆర్ఐ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు కూడా 6.6 శాతంగా ఉన్నాయి. ఇది ఒక అద్భుతమైన పెట్టుబడి ఎంపిక.

**ఐసిఐసిఐ బ్యాంక్:** ICICI బ్యాంక్ 1–సంవత్సరం NRI FD వడ్డీ రేట్లు కూడా 6.6 శాతంగా ఉన్నాయి. ఇది ఒక అద్భుతమైన పెట్టుబడి ఎంపిక.

**యాక్సిస్ బ్యాంక్:** యాక్సిస్ బ్యాంక్ 1–సంవత్సరం ఎన్ఆర్ఐ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు కూడా 6.6 శాతంగా ఉన్నాయి. ఇది ఒక అద్భుతమైన పెట్టుబడి ఎంపిక.

SBI:
ఎస్‌బీఐ బ్యాంక్ ఒక సంవత్సరం ఎన్ఆర్ఐ ఎఫ్‌డీ వడ్డీ రేటు కూడా 6.6 శాతం. దీనివల్ల పెట్టుబడి పెట్టడానికి ఇది ఉత్తమ ప్రభుత్వ రంగ బ్యాంకుగా నిలిచింది. బ్యాంక్ ఆఫ్ బరోడా, పీఎన్‌బీ కూడా 6.6 శాతం ఒక సంవత్సరం ఎన్ఆర్ఐ ఎ ఫ్‌డీ వడ్డీ రేట్లను అందిస్తున్నాయి.

**కెనరా బ్యాంక్:**
కెనరా బ్యాంక్ ఒక సంవత్సరం ఎన్ఆర్ఐ ఫిక్స్‌డ్ డిపాజిట్స్ (ఎఫ్‌డీ) వడ్డీ రేటు 6.5%. దీనివల్ల పెట్టుబడి పెట్టడానికి ఇది ఒక అద్భుతమైన ప్రభుత్వ రంగ బ్యాంకుగా నిలిచింది.

# రాత్రిళ్లు ఫోన్ ఎక్కువగా చూస్తే..!

**అర చేతిలోకి ఫోన్ వచ్చాక మనలో చాలా మంది ఉదయం నుంచి రాత్రి వరకు దానితోనే గడిపేస్తుంటాం. క్రమంగా ఇది మన రోజువారీ జీవితంలో ఒక భాగమై పోతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యుల కంటే స్మార్ట్‌ఫోన్‌లు, ఇతర గాడ్జెట్‌లు అన్ని సమయాలలో విస్తృతంగా ఉపయోగించడం నేటి కాలంలో సాధారణమై పోయింది.**

స్మార్ట్‌ఫోన్‌లు వాడకంతో ప్రపంచం ఒక్కసారిగా మీ అర చేతిలోకి వచ్చింది. కానీ ఇవి నెమ్మదిగా, అత్యంత రహస్యంగా మీ ఆరోగ్యంపై దారుణంగా దెబ్బకొడతాయని మీకు తెలుసా? అవును.. థానేలోని హారిజన్ ప్రైమ్ హాస్పిటల్‌లో కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుహీల్ ధన్సే దీని గురించి ఏం చెబుతున్నారంటే..

ఎక్కువసేపు స్క్రీన్ సమయం తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తాయని చెబున్నారు. ఉక్కువసేపు ఫోన్ స్క్రీన్ చూడటం.. ఎక్కువసేపు కూర్చోవడం, సరైన భంగిమ లేకపోవడం, రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవడం, సరైన బ్రేక్ ఫాస్ట్ తీసుకోకపోవడం వంటి వాటితో ముడిపడి ఉంటుంది. ఇవన్నీ తీవ్రమైన గుండె రోగాలకు దారితీస్తాయని అంటున్నారు. మీరు ఎక్కువసేపు స్క్రీన్‌లను చూడటం వల్ల వచ్చే కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. దీనిని సాధారణ అలసటగా తోసిపుచ్చవచ్చు. కానీ తరచుగా అవి కనిపిస్తే మాత్రం వెంటనే అలర్ట్ అవ్వాలని డాక్టర్ ధన్సే అంటున్నారు. ముఖ్యంగా అలసట, తలనొప్పి, నిద్ర లేకపోవడం, దడ, మాటల్లో చెప్పలేని ఆందోళన వంటివి ముందస్తు హెచ్చరిక సంకేతాలు. రాత్రిపూట ఫోన్ నుంచి వెలువడే నీలి కాంతి వల్ల శరీర గడియారం కూడా దెబ్బతింటుంది. ఇది అధిక రక్తపోటు, బరువు పెరగడం, మధుమేహం వంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది. ఇవన్నీ గుండె జబ్బులకు దారితీసే ప్రమాద కారకాలే.

స్క్రీన్‌టైమ్ మీ మొత్తం ఆరోగ్యంపై బహుముఖ ప్రభావాన్ని చూపుతుంది. వంగి ఉన్న భంగిమ వల్ల మెడ నొప్పి, నిరంతరం స్క్రోలింగ్ చేయడం వల్ల మణికట్టు బిగుసుకుపోవడం వంటి తీవ్రమైన హృదయ సంబంధ ప్రమాదాలకు దారి తీస్తాయి. సుదీర్ఘకాలం ఒకే చోట




కూర్చుని నిష్క్రియాత్మకంగా ఉండటం వల్ల రక్త ప్రసరణ తగ్గుతుంది. దీనివల్ల సిరల్లో రక్తం గడకట్టే ప్రమాదం పెరుగుతుంది. నిశ్చల జీవనశైలి రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయానికి దారి తీస్తుంది. ఇవన్నీ గుండెపోటు, స్ట్రోక్‌లకు బలమైన కారకాలు. అధిక ఒత్తిడి, స్క్రీన్‌ను అతిగా ఉపయోగించడం వల్ల నిద్రలేమి వేధిస్తుంది. ఇలాంటి వ్యక్తులలో క్రమరహిత గుండె లయలను (అరిథ్మియా) ప్రేరేపిస్తాయని డాక్టర్ ధన్సే తెలిపారు. అనేక అధ్యయనాల ఆధారంగా, స్క్రీన్‌లపై 4 నుండి 6 గంటల కంటే ఎక్కువ సమయం గడిపే వారికి మెటబాలిక్ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇది కరోనరీ ఆర్టరీ వ్యాధి వచ్చే అవకాశాన్ని నేరుగా పెంచుతుంది.

ఎలా నివారించాలి?
గుండెను కాపాడుకోవడానికి దినచర్యపై తగిన శ్రద్ధ పెట్టాలని కార్డియాలజిస్ట్ డాక్టర్ ధన్సే సూచించారు. ప్రతి 30–40 నిమిషాలకు చిన్న విరామాలు తీసుకోవాలి. ఈ సమయాన్ని క్రమంగా సాగదీయాలి. నిద్ర చక్రాన్ని భంగం కలగకుండా నిద్రవేళకు ఫోన్ పక్కన పెట్టేసి సహజంగా నిద్రను ఆహ్వానించాలి. శారీరక శ్రమ, సమతుల్య భోజనంకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే 6 నెలలకు ఒకసారి సాధారణ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

## బాబోయ్.. జీలకర్ర మంచిదని

# అతిగా వాడితే అనర్థమేనట..!

### వీళ్లు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది..

ప్రతి ఇంట్లోనూ జీలకర్రను తప్పనిసరిగా ఉపయోగిస్తారు. ప్రతి వంటకం పోపులో జీలకర్రను వాడటం వల్ల ఆహారం రుచి మారుతుంది. రుచిని పెంచడమే కాకుండా, జీలకర్రను ఉపయోగించడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి.

ఆయుర్వేదంలో జీలకర్ర ఒక ముఖ్యమైన ఔషధంగా పరిగణించబడుతుంది. జీలకర్ర చాలా ఉపయోగకరమైన మసాలా దినుసు. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం మరియు ఇనుము వంటి ఖనిజాలు కనిపిస్తాయి. జీలకర్రలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, కొవ్వు, విటమిన్లు మరియు ఫైబర్ కూడా ఉంటాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అలాగే, కొన్ని నష్టాలు



కూడా ఉన్నాయి.
**అలెర్జీ:** జీలకర్ర తినడం వల్ల కొంతమందికి దురద, చర్మంపై దద్దుర్లు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. అలాంటి వారు జీలకర్రను తినకూడదు. వారికి జీలకర్ర అంటే అలెర్జీ ఉండవచ్చు.

**అధిక రక్తంలో చక్కెర తగ్గింపు:**
జీలకర్రను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి.

హైపోగ్లైసీమియా లేదా తక్కువ రక్తంలో చక్కెరతో బాధపడేవారు జీలకర్రను తినకూడదు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అధికంగా తగ్గిస్తుంది.

**గర్భస్రావం ప్రమాదం:** గర్భిణీలు పెద్ద పరిమాణంలో జీలకర్రను తినకూడదు. ఇది వారికి సురక్షితం కాకపోవచ్చు. జీలకర్రను అధికంగా తీసుకోవడం వల్ల గర్భిణీలలో గర్భాశయం ఉద్దీపన చెందుతుంది. ఇది గర్భస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది.

**హార్మోన్ల అసమతుల్యత:** జీలకర్రను అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. జీలకర్రను అధికంగా తీసుకోవడం వల్ల మహిళల ఋతు చక్రాలను ప్రభావితం చేయవచ్చు.

# కాలనీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం, సెప్టెంబర్ 28 (నినాదం) : చర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, కోశాధికారి తాళ్ళ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు సుధన్ రెడ్డి, కాలనీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కొలను హనుమంత రెడ్డి సమక్షంలో

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (నినాదం) : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ ( జేఎన్ఎన్‌యుఆర్ఎం) బి ఆర్ ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు, బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది కార్యకర్తలు ఆదివారం ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరా జ్, కమల మ్మ, వెంకటష్, రాజు ఆధ్వ ర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంత రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షే మమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బి య్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజ లకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధిలో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి , 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం



మహేశ్వరం సెప్టెంబర్ 28 (నినాదర్) : అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని మంత్రి దుద్దిల్ల దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రగతిలో ప్రతిష్టాత్మకమైన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేటలో ఫ్యూచర్ సిటీ ప్రధాన కార్యాలయం భవనం నిర్మాణం మరియు రావిర్యాల నుంచి ఆమన్ గల్ వరకు గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ నిర్మాణాలకు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఉప ముఖ్యమంతి వర్యులు మల్లు భట్టి విక్రమార్క , గౌరవ మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ముఖ్యమంత్రి సలహాదారులు నరేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి, శాసనమండలి సభ్యులు బొగ్గారపు దయానంద్ గుప్త, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చెన్న గారి లక్ష్మా రెడ్డి, ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు శ్రీ మల్ రెడ్డి రామ్ రెడ్డి గారు, శ్రీ చల్లా నరసింహ రెడ్డి, నిర్మల జగ్గా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శరన్నవ రాత్రి ఉత్సవాలు : హాజరైన సీఐ



అల్వాల్, సెప్టెంబర్ 28 (నినాదం) : అల్వాల్ సర్కిల్ పరిధిలోని దసరా పర్వదినం పురస్కరించు కొని నిర్వహించిన శ్రీదేవి శరన్న వ రాత్రి ఉత్సవాలలో అల్వాల్ సిఐ ప్రశాంత్. ఎస్సై లు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. దేవి శరన్నవ రాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో శాంతి సౌభాగ్యాలతో జీవించాలని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, మంటప నిర్వాహకులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చాలి

### ఉద్యమకారులకు సంఘీభావంగా పాదయాత్ర



కీసర, సెప్టెంబర్ 28, (నినాదం) : తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారుల రక్తాన్ని చిందించి,1200 మంది పైగా అమరులై సాధించిన తెలంగాణ కెసిఆర్ కుటుంబానికి 10 సంవత్సరాలు రాజభోగాలుగా మారింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల హామీల ఉద్యమకారులకు 250 గజాలు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చి గద్దె నెక్కి 21 నెలలు అవుతున్నా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈసీఐఎల్ చౌరస్తా అంబేద్కర్ సాక్షిగా అక్కడి నుండి నాగారం మున్సిపాలిటీ మీదుగా కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానం వరకు వందలాది మంది ఉద్యమకారులు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి ఉద్యమకారులకు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, యాదిరెడ్డి, సురేష్ రెడ్డి, రవి, నవీన్ చారి, రాము, తిరుపతిరెడ్డి, వందలాది మంది ఉద్యమకారులు ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

# శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా సప్తశతి చండీయాగం

సిద్దిపేట (నంగునూరు) నినాదం: శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా సప్తశతి చండీయాగం ఘనంగా నిర్వహించారు. నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలో ది రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజు శ్రీదేవి శరన్న నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహా చండీ దేవి అవతారంలో దర్శనం ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా మండపం ప్రాంగణంలో సప్తచతి చండీయాగం ఘనంగా నిర్వహించారు. పురోహి తులు అజయ్ శర్మ,పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ సప్తశతి చండీయాగంలో పాల్గొన్న వారికీ శ్రీ మహా చండీ దేవి అనుగ్రహంతో ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, సిద్దిస్తాయని అన్నారు. ఈ కార్య క్రమంలో చల్లారం సుధాకర్ రెడ్డి ,ఎల్లారెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, వెంకట్ రాజిరెడ్డి , రవీందర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, అంజిరెడ్డి ది రాక్ స్టార్ యూత్, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రతీకగా అమీన్పూర్ మున్సిపాలిటీ

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
### మూడు కోట్ల 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పటాన్ చెరు. సెప్టెంబర్. 28( నినాదం) : అమీన్పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము, టైలర్స్ కాలనీ, వందనపురి కాలనీ, మల్లికార్జున హిల్స్, సృజన లక్ష్మీ నగర్ కాలనీలలో మూడు కోట్ల 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు,. యూజీడి పనులకు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.. దశాబ్దాల కాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టామని తెలిపారు.. మున్సిపల్ పరిధిలో ఐదు రిజర్వాయర్లు నిర్మించి ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు అందిస్తున్నట్లు తెలిపారు.. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నంగునూర్ మండల నూతన
# తాహసీల్దార్‌గా టీ.మాధవి



సిద్దిపేట (నంగునూరు) నినాదం: నంగునూరు మండలం నూతన తాహాసిల్దారుగా టీ. మాధవి ఆదివారం రోజు తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. గత నంగునూరు తాహసిల్దారుగా పనిచేస్తున్న సరిత మర్కుక్ మండలానికి బదిలీ కావడం జరిగింది. నూతనంగా వచ్చిన తాహసిల్దార్ మాధవి నారాయణరావు పేట మండలం నుండి నంగునూరు మండలానికి బదిలీ పై రావడం జరిగింది. నూతనంగా వచ్చిన తాహసిల్దార్ కి ఆర్ఐ లు లింగం,జైసూర్య లు కార్యాలయ సిబ్బంది ఆపరేటర్లు పుష్ప గుచ్ఛా ము సుస్వాగతం పలికారు.

# దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





పటాన్‌చెరు, సెప్టెంబర్.28 (నినాదం) : సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏడాది దుర్గాభవాని అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రత్యేకంగా నిర్వహిస్తూ సమాజానికి సేవ చేయడం అసోసియేషన్ సంప్రదాయంగా కొనసాగిస్తోంది. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం తీసుకుని, ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులతో నిండిన ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి అమ్మవారికి మహామంగళహారతి సమర్పించారు. తరువాత అన్నదానం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, బిజెపి డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్ హాజరై అన్నదానంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ మహోత్సవంలో కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి, జనరల్ సెక్రటరీ విట్టల్, బాలిరెడ్డి, నాగేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటస్వామి, భద్రయ్య, రాజాతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు
# నిర్వహించిన కేఎం ప్రతాప్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (నినాదం) : దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అయోధ్య నగర్ లో తిరుపతమ్మ తల్లి ఆలయం వద్ద రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్ అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగించాలని అమ్మ వారి ని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ తల్లి ఆలయ ధర్మకర్తలు అచ్చిబాబు, శరబయ్య, సుభాష్ నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిలి కృష్ణ, తిరుపత మ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ధనరాజ్, సురేష్,అరుణ్ గౌడ్, గౌరీ, కామేశ్వరరావు, బాలాజీ, జానకి,రామ్, ఏసుబాబు, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక్ నగర్ డివిజన్ సాయి నగర్ లో మహిళలు దేవి విగ్రహం ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ఆది వారం జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్య లక్ష్మి పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. ప్రజలంత సుఖ శాంతులతో కలసి మెలసి వుండాలని కోరుకున్నట్టు ఆమె పేర్కొన్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్27,(నినాదం)



# శరన్నవరాత్రి ఉత్సవాల్లోఎమ్మెల్యే



అల్వాల్, సెప్టెంబర్ 28 (నినాదం) : ల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సందర్భం మల్కాజ్గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ , మచ్చ బొల్లారం డివిజన్ లలో పలు ప్రాంతాలలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగస్వాములై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల మద్దతుతో మరియు భక్తుల ఆశీస్సులతో ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలతో మమేకమై దేవి ఆశీస్సులు పొందారు.అయన సందర్శించిన ప్రముఖ దేవి నవరాత్రి ఉత్సవ పాల్గొన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ సిటిజన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ వాసులు సంపత్, విగ్నేష్, అనురాధ , సులోచన ఆధ్వర్యంలో మచ్చ బొల్లారం డివిజన్: శ్రీ గణేష్ ఎంక్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీనివాస్ , జశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో మచ్చ బొల్లారం డివిజన్ జనప్రియ ఆర్ యు బి సమీపంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం సమీపంలో పవన్ ఆధ్వర్యంలో అల్వాల్ డివిజన్ ఓల్డ్ ఆల్వాల్ శివశక్తి యువ సంఘం సభ్యులు ఓం ప్రకాష్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించ ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "నవరాత్రులు , శక్తి, ధర్మం, మరియు విజయానికి ప్రాతినిధ్యం వహిస్తాయి. ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలలో భాగస్వాములై సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలి," అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహకులు సంపత్ విగ్నేష్ అనురాధ సులోచన, శ్రీనివాస్ జస్వంత్ రెడ్డి పవన్ సతీష్, బొబ్బిలి రంగారెడ్డి కాలనీవాసులు కిషోర్ ఓం ప్రకాష్, బిఆర్ఎస్ నాయకులు పవన్ ప్రశాంత్ రెడ్డి ,లక్ష్మణ్ యాదవ్ ,అరుణ్ రావు, నిఖిల్ రెడ్డి శరణగిరి సురేష్ అరుణ్ సాయి తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

### మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్



జవహర్ నగర్, సెప్టెంబర్ 28 (నినాదం): దివ్యాంగుల సంక్షేమం వారి సర్వతో ముఖాభివృద్ధియే కేంద్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ చౌరస్తాలో జవహర్ నగర్ ఈస్ట్ బిజెపి అధ్యక్షులు జోగారావు ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ విచ్చేసి దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. అనంతరం బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమే నని వారి మనస్సుకు కాదని అన్నారు. దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం పెద్దపేట వేస్తోందన్నారు. దివ్యాంగులే సమాజానికి మార్గ నిర్దేశకులని వారి పట్ల సమాజంలో చిన్న చూపు తగదని హితవు పలికారు. రాష్ట్ర దేశ అభివృద్ధిలో దివ్యాంగుల పాత్ర కీలకమని వారి సేవలు దేశానికి ఎంతో అవసరమన్నారు. అనంతరం కార్పొరేషన్ పరిధిలోని దివ్యాంగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్, పశ్చిమ శాఖ అధ్యక్షులు కమలాకర్, రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు చంద్రమౌళి, రంగుల శంకర్ ,తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్, లక్ష్మీనారాయణ, పుణ్యరాజు ,సన్నీ, రామ్ నాయక్, జ్ఞానేశ్వర్ గౌడ్, వెంకన్న, డాక్టర్ యాదగిరి ,అనిల్ గుప్త, విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్, శ్రీధర్ ,రాజు, కనకరాజు, రాజు నాయక్, దివ్యాంగుల ఉపాధ్యక్షుడు నేతి శ్రీధర్, రమేష్, సమ్మయ్య, నరసింహ, డప్పు శ్రీను ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ, భవన నిర్మాణ, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు శంకుస్థాపన

### సీఎం రేవంత్ రెడ్డితో రంగారెడ్డి
### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్



చేవెళ్ళ సెప్టెంబర్ 28(నినాదం): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడం ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు రావిర్యాల టాటా ఇంటర్ చేంజ్ నుండి ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్డు, ఆమన్ గల్ వరకు గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన నిర్మాణానికి ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంఎల్ ఏ మల్ రెడ్డి రంగారెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పెట్ మాజీ మేయర్ పారిజాత నరసింహ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత తదితరులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వానికి ప్రతీక ఓనం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : ఓనం పండుగ సౌభ్రాతృత్వానికి, సౌభాగ్యానికి, ఐక్యతకు చిహ్నమని, వివిధ కులాలు, మతాల ప్రజలు కలిసి కుల మత భేదం లేకుండా ఈ పండుగను జరుపుకుంటారని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఆదివారం బీహెచ్ ఈఎల్ లోని అన్నపూర్ణ ఆడిటోరియం వేదికగా ఓనమ్ పండుగను పురస్కరించుకుని నాయిర్ వెల్ఫేర్ అసోసి యేషన్ వారి ఆధ్వర్యంలో ఓనమ్ ఉత్సవాలు వైభవంగా నిర్వ హించారు. ఈ వేడుకలకు శేరిలింగం పల్లి కార్పొ రేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ ప్రతి సంవత్సరం పాతాళ లోకం నుంచి తన ప్రజలను సందర్శించడానికి వచ్చే పురాణ చక్రవర్తి మహా బలికి స్వాగతం పలుకుతూ వేడుకలు నిర్వహిస్తారని అన్నారు. ఈ పండుగ కేరళ ప్రజల సంస్కృతి, ఐక్యత, దయ, కృతజ్ఞత వంటి విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఓనమ్ పండుగలో ప్రధానమైన చివరి రోజు తిరువోణం నాడు కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఓనసాధ్య విందులో పాల్గొంటారని, ఈ పండుగ కేరళ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, యువ నాయకులు పృథ్వీ రాజ్, నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మెన్ శివ శంకరన్, ప్రెసిడెంట్ మధుసుధన్, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్, నాయర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ శారద రాత్రులన్నీ శక్తి మయమే

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : లోకాలన్నింటా నిండి ఉన్న శక్తి స్వరూపిణి అమ్మవారు అని, ఈ శారద రాత్రులన్నీ శక్తి మయమేనాని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ ఎన్‌క్లేవ్ రోడ్డులో గల శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో చండీ హోమం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేసి స్వాములకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజ లందరూ భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓ వెంకటేష్, కాజా, పాత్రికేయ మిత్రులు మల్లేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట నినాదం: సద్దుల బతుకమ్మ సందర్భంగా జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాల న్నారు.. ఎంగిలి పూలను వెదజల్లుకొనే అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు అడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలు, తీరొక్క రంగులతో బతుకమ్మ అడుకొని నేడు జరుపుకునే పెద్ద బతుకమ్మ గొప్పగా చేసుకుంటామని చెప్పారు. దేశంలో పూలతో చేసుకొనే ప్రకృతి దేవతగా పూజించే, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, మహిళల ఆత్మగౌరవాన్ని, ప్రకృతి ప్రేమకు ప్రతీక గా కొలిచే గొప్ప పండుగ బతుకమ్మ అని ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలో ఉందని చెప్పారు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించారన్నారు , రాష్ట్ర పండుగగా గుర్తించామని చెప్పారు. ప్రతి ఏటా బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరలు పంపిణీ చేసామని గుర్తు చెసారు.. ఈ పండుగను ప్రజలందరు వేడుకగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత తమ లక్ష్యాలను సాధించాలి

**-మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్**



**కరీంనగర్, సెప్టెంబర్ 28 (నినాదం):**
స్వాతంత్ర్య సమరయోధుడు, వలసవాద వ్యతిరేక విప్లవ కారుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని భగత్ నగర్ లో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ మేయర్ సర్దార్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ,బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యువ కిశోరం, భరతమాత స్వేచ్ఛ కోసం ఉరికంబాన్ని ఆనందంగా ముద్దాడిన వీరకేసరి అని కొనియాడారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ, భారతీయుల గుండెల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన సింహనినాదం అని చెప్పారు. అలాగే నన్ను చంపగలరు కానీ నా ఆలోచనలను చంపలేరు అంటూ, ఆంగ్లేయుల గుండెల్లో భయాన్ని పుట్టించిన విప్లవ కెరటం అంటూ. షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆ త్యాగధనుడికి నమస్సుమాంజలులు అని సర్దార్ రవీందర్ సింగ్ కొనియాడారు .దేశానికి స్వాతంత్ర్యోద్యమ ఊపిరులు ఊదడమే టార్గెట్ గా చెలరేగిన భగత్ సింగ్ ఉరి తీస్తున్న క్షణంలో కూడా చెరగని చిరునవ్వుతో బ్రిటిషర్లకు వెన్నులో వణుకు పెట్టించాడని పేర్కొన్నారు.దేశమాత విముక్తి కోసం విజయం, వీరమరణం అంటూ యువతను ఉత్తేజపరిచి తప్పించుకునే మార్గాలు మిక్కుటంగా ఉన్నా వెరికితనం చూపక ధైర్యంగా పట్టుబడి ఉరికొయ్యలను ముద్దాడిన మహోన్నత వ్యక్తి , మహోన్నత విప్లవకారుడు సర్దార్ భగత్ సింగ్ అంటూ 25 ఏళ్ళ వయసులోనే ఉరిశిక్ష పడుతుందని తెలిసినా భగత్ చేసిన సాహసం అసామాన్యం. ఇప్పటి యువత, రాజకీయ నాయకులు భగత్ సింగ్ని కచ్చితంగా ఆదర్శంగా తీసుకోవాలనీ అన్నారు .మనిషిని మనిషి దోచుకునే విధానం పోవాలని, దేశాన్ని,దేశం దోపిడీ చేసే విధానం ఉండకూడదని , దీనికోసం భారతీయ యువత సంఘటితమై కొట్లాడాలనీ భగత్ సింగ్ పిలుపునిచ్చారు . భారత యువత ఉప్పొంగే నెత్తుటి నరాలలో ప్రవహించే ఉత్తేజం భగత్ సింగ్, భారతదేశ చరిత్రలో అతని పేరు చిరస్మరణీయం అంటూ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. భారతదేశంలో నేటి యువత ఏమీ తెలియని కూడలిలో నిలబడి ఉందనీ సర్దార్ రవీందర్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్,మద్యం,మాదక ద్రవ్యాల మత్తులో మునిగి తేలుతుందనీ , యువతే దేశానికి ఆయువుపట్టు. నేటి యువతకు భగత్ సింగ్ జీవితమే ఒక ప్రేరణగా నిలుస్తుంది, అన్నారు. ఈ కార్యక్రమం లో గుంజపడుగు హరిప్రసాద్, భాస్కర్ రావు,తోట మధు, డాక్టర్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్**



**కరీంనగర్, సెప్టెంబర్ 28(నినాదం):**
తెలంగాణ రాష్ట్ర మహిళలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా యావత్తు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆదివారం రోజున పట్టణంలోని తెలంగాణ చౌక్లో బిఆర్ఎస్ పార్టీ నగరశాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం. తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయకపోవడానికి నిరసిస్తూ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. దాంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలియజేస్తూ, బతుకమ్మ పాటలను ఆడి పాడారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ పండుగకు పంపిణీ చేసిన చీరలను బిఆర్ఎస్ పార్టీ మహిళలు ధరించి వచ్చి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్నీ అదేవిధంగా మహిళలను , రైతులను ప్రతి ఒక్కరిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని తెలంగాణ ప్రజలకు అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను నైవం చనకు గురిచేసిందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. మహిళలకు 2500 రూపాయలతోపాటు, కళ్యాణ లక్ష్మి పథకం లో తులం బంగారం, గ్యాస్ సబ్సిడీ, రైతు బంధు, ఎరువులు.. ఇలా ఏ విభాగం తీసుకున్న ఏది కూడా పూర్తిగా అమలు చేయలేని, చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని. ప్రతి బతుకమ్మ పండుగకు మహిళలందరికీ చీరలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు గంది మహేష్ మాధవి, ఎడ్ల సరిత అశోక్, గుగ్గిల్ల జయశ్రీ శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, నందెల్లి రమాదేవి, మర్రి భావన సతీష్, తాటి ప్రభావతి, వాల రమణారావు, కంసాల శ్రీనివాస్, కుర్ర తిరుపతి, దిండిగాల మహేష్, బోనాల శ్రీకాంత్, తోటరాముడు ,ఏవి రమణ, ఐలేందర్ యాదవ్, దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మైనార్టీ నగర అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, నాయకులు నవాజ్ హుస్సేన్, మరియు ఆయా డివిజన్ల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరించేది ప్రతిపక్ష పార్టీలు

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు**



**జమ్మికుంట సెప్టెంబర్ 29 (నినాదం):**
ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ఉన్నదని ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే వరకు పోరాటాలు చేసేది ప్రతిపక్ష పార్టీలు అని జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు అన్నారు. బిజెపి పార్టీ పక్షాన జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో అభివృద్ధి పనులు బిజెపి పోరాటం వల్లనే సాధ్యమైందని నేను సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుకు స్పందించిన కాంగ్రెస్ నాయకులు శనివారం అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ అని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని రాజు అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వమే ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రతిపక్ష నాయకులు ఆ సమస్యలను అధికల దృష్టికి తీసుకువెళ్లడం వారి బాధ్యత అని తెలిపారు. అందులో భాగంగానే మూడో వార్డులో డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్ల విషయంలో గతంలో పలుమార్లు అధికారులకు వినతిపత్రం ఇచ్చి సమ స్యను పరిష్కరించాలని కోరామని వారు స్పందించి సమస్యను పరిష్కరించారని దానిని కూడా కాంగ్రెస్ నేతలు మరో రకంగా ప్రచారం చేయడం సరికాదని అన్నారు. సమస్య పట్ల మున్సిపల్ అధికారుల ను కలిసి సమస్యను పరిష్కరించాలని లేకపోతే కార్యాలయం ముట్టడిస్తామని గతంలో తీవ్ర ప్రయత్నం చేశామని తెలిపారు. మా కాలనీ వాసుల సమస్యను పరిష్కరించినందుకు మున్సిపల్ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపామని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతల తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, రాజేష్ ఠాకుర్, కైలాసకొటి గణేష్, బచ్చు శివన్న, అప్పాల రవిందర్, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృభూమి సేవ కోసమే ఆర్ఎస్ఎస్

**జిల్లా ప్రచార ప్రముక్ గీకూరి శ్రీనివాస్**



**కరీంనగర్, సెప్టెంబర్ 28(నినాదం):**
భారతదేశాన్ని ఆర్ఎస్ఎస్ మాతృభూ మిగా భావిస్తుందని, మాతృభూమి సేవకో సమే వందేళ్ళుగా ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందని జిల్లా ప్రచార ప్రముక్ గీకూరి శ్రీనివాస్ జి తెలిపారు. తిమ్మాపూర్ ఖండ విజయదశమి ఉత్సవము ఆదివారం రోజున మహత్మ నగర్ లో గల శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘం ప్రారంభించి ఈ విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకో బోతుందన్నారు. డాక్టర్ హెగ్డేవార్ 16 మంది బాలలతో నాగపూర్ కేంద్రంగా ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ నేడు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. దేశంలోని అన్ని జిల్లాలు , మండలాలు, గ్రామాలలో ఆర్ఎస్ఎస్ శాఖలు కొనసాగుతున్నాయని , కోట్లాదిమంది స్వయం సేవకులు నిరంతరం సమాజ , దేశసేవ కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ వంద సంవత్సరములలో భాగంగా పంచ పరివర్తన్ దేశానికి ఎంతో అవసరమని ఆర్ఎస్ఎస్ భావిస్తుందన్నారు. అందులో భాగంగా సామాజిక సమరసత, ప్రకృతి పర్యావరణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ లను వివరించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ శతాబ్ది ఉత్సవంలో భాగంగా స్వయం సేవకులు తమ తమ ప్రాంతాలలో పంచ పరివర్తన్ కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతున్నారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి ఆధ్యాత్మిక గురూజీ , గోకులం గోశాల వ్యవస్థాప కులు రాకాడి మాట్లాడారు. ప్రోగ్రాంలో భాగంగా ఆయుధ పూజ, అందరికీ షమ్మీ బంగారం అందించారు. ఈ కార్యక్రమంలోఖండ కార్యవహా ఆవుల కుమార్ జి, ఖండ శరీరక్ ప్రముఖ్, కొయ్యడ రవిచంద్ర, ఖండ వ్యవస్థ ప్రముఖ్ కొంటు సంపత్, ఖండ సేవా ప్రముఖ్ గాజుల అజయ్, రావుల సత్యానారాయణ,మురళి,తిమ్మాపూర్ ఉపమండలం ప్రముఖ్ కన్నం సాయి కృష్ణ , స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక నూతన ప్రెస్ క్లబ్ కార్యా వర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం):**
వీణవంక మండల నూతన టీయూడబ్ల్యూజే ( ఐజేయు) ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకోగా, ఆదివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వీణవంక ప్రెస్ మిత్ర బృందం హుజురాబాద్ క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలుసుకొని, మండలం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పూల గుచ్ఛాము అందజేస్తూ, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన వీణవంక ప్రెస్ కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు బాసటగా వెలిచాల



**కరీంనగర్, సెప్టెంబర్ 28(నినాదం):**
రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ యువకులకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బాసటగా నిలిచారు. ఆదివారం ఉదయం కొత్తపల్లి మండలం రానిపూర్ కు చెందిన ఇద్దరు యువకులు వినోద్ రెడ్డి అవినాష్ ద్విచక్ర వాహనంపై కరీంనగర్ కు వస్తుండగా కొత్తపల్లి శివారులో కుక్క అడ్డు రావడంతో దాన్ని తప్పించబోయి కింద పడ్డారు. దీంతో స్వల్పంగా గాయపడ్డారు. అదే సమయంలో కరీంనగర్ నుంచి కొత్తపల్లి ప్రజా కార్యాలయానికి వస్తున్న వెలిచాల రాజేందర్ రావు రోడ్డు ప్రమాదాన్ని గమనించి ఘటన స్థలం వద్ద ఆగారు. వెంటనే అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి వారిద్దరినీ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తన కార్యాలయ సిబ్బంది ద్వారా తరలించారు. వారికి మెరుగైన వైద్య సేవలందించాలని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో రాజేందర్రావు మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ తమను వెంటనే ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వెలిచాల రాజేంద్ర రావుకు వినోద్ రెడ్డి అవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడే సద్దుల బతుకమ్మ

**- ఏర్పాట్లు పూర్తి చేసిన మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో బతుకమ్మ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సద్దుల బతుకమ్మ ఆడుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశామని బతుకమ్మ ఆటలు ఆడేందుకు ఘాట్ల వద్ద మహిళలకు లైటింగ్, బతుకమ్మ ఘాట్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ మహిళల సాంప్రదాయ పండుగైన బతుకమ్మ ఏర్పాట్లను మున్సిపల్ శాఖ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 14 చోట్ల బతుకమ్మ ఆటలు మహిళలు ఆనందోత్సాహాలతో నిర్వహించుకునేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

**కొత్తపల్లిలో ఏర్పాట్లను పరిశీలించిన మార్కెట్ వైస్ చైర్మన్...**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ వేడుకలకు అధికారులు సర్వం సిద్ధం చేశారని ఏర్పాట్లను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి ఆదివారం పరిశీలించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం):**
జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులగా పనిచేస్తున్న సోమనగేష్ అనే ఉపాధ్యాయులు ఈ మధ్యకాలములో అనారోగ్యముతో మృతి చెందగా జమ్మికుంట మండలములోని ఉపాధ్యాయులందరి సహకారముతో 90వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం వారి స్వగృహమైన కమలాపూరలో సహచర ఉపాధ్యాయులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగేష్ లేనిలోటు వారి కుటుంబానికి తీరని లోటని ఉపాధ్యాయులు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు అవాల నరహరి, మర్రి అవినాష్, డబ్బెట రవీందర్, కోడిగూటి తిరుపతి, జి.బలరాం, కొండపాక తిరుపతి, ఆకుల వేణుగోపాల్,దేవోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నగేష్ కుటుంబానికి మానవతా దృక్పథము తో ఆర్థిక సహకారన్ని అందించిన జమ్మికుంట మండల ఉపాధ్యాయ బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు నగేష్ కుటుంబ సభ్యులు తెలియజేశారు. టి టి యు కరీంనగర్ జిల్లాశాఖపక్షాన 10వేల రూపాయల నగదు సహకారన్ని దేవోజు నాగరాజు ఆధ్వర్యములో అందించడం జరిగింది.

## ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది

**ప్రతి ఇంటికి మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి**

**మంత్రుల,ఎమ్మెల్యేల సహకారంతో గత ప్రభుత్వంలోని పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తాం**

**బతుకమ్మ చీరల కోసం బిఆర్ఎస్ ధర్నా చేయడం సిగ్గుచేటు**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 28(నినాదం):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించి తీరుతుందని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏదో ఒక విధంగా లాభం జరుగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి మేలు జరిగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి మోసకాకుండా ప్రజల నెత్తిపై మోయలేనంత అప్పుల భారం మోపిందని విమర్శించారు. 2014 లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో ఆటుపోట్లు ఎదురుకొన్నామని ఆనాటి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా అరెస్టులు నిర్భంధాలను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని కరీంనగర్ లో పార్టీ బలోపేతం కోసం కృషి చేశామనీ 2020 జనవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నో ప్రలోభాల మధ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ చేశారని ఆర్టిసి సమ్మెలో కార్మికులకు మద్దతుగా పోరాటం చేశానని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా ఒకవైపు నియంతృత్వ బిఆర్ఎస్ పార్టీకి మతతత్వ బిజెపి పార్టీకి వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతూనే పార్టీని బలోపేతం చేశామని నరేందర్ రెడ్డి అన్నారు.ఆనాడు మేము ధర్నా చేసి ఆనాటి ప్రభుత్వం తీసుకపోయినా పరిష్కారం కాని సమస్యలను ఇప్పుడు మేము పరిష్కరిస్తున్నామని సు డా చైర్మన్ గా కరీంనగర్ నియోజకవర్గంతో పాటు సుడా పరిధిలో ఉన్న అన్ని నియోజక వర్గాలకు నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఇప్పటికే పది హేను కోట్ల రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.
రాబోయే రోజుల్లో మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టిన పెండింగు పనులన్నీ, పలు కూడళ్లు సుందరీకరణ చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జిడి రమేష్,దండి రవీందర్,అనిల్ కుమార్, కుర్ర పోచయ్య,పెద్దిగారి తిరుపతి,షభానా మహమ్మద్, ముల్కల కవిత,ఊరడి లత,అస్తపురం తిరుమల, తోట అంజన్న,లింగ మూర్తి, బషీర్, జ్యోతి రెడ్డి, రాజ్కుమార్,వెంకట్ రెడ్డి,పర్వతం మల్లేశం, ఆంజనేయులు,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజవర్గ ప్రజలందరికీ సద్దులబతుకమ్మ శుభాకాంక్షలు : ప్రణవ్

**పూలను, ప్రకృతిని దైవంగా భావించే గొప్ప పండుగ బతుకమ్మ**

**మానవ జీవన విధానానికి ఈ పండుగ నిదర్శనం**




**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం) :**
పూలను దైవంగా భావిస్తూ ప్రకృతిని కాపాడుతూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని,ఎంగిలిపూలతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు తీరొక్క పువ్వులను పూజిస్తూ జరుపుకుంటారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని ఇక్కడ జరుపుకునే బతుకమ్మ పండుగ చిన్న,పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంట్లో ఆనందంగా జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమే

**అభివృద్ధిలో అన్ని పార్టీలతో కలిసి పనిచేస్తాం**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డవేణి గోపి**



**వేములవాడ, సెప్టెంబర్ 28 (నినాదం) :**
రాజకీయాలు అనేవి కేవలం ఎన్నికల వరకు మాత్రమేనని, అభివృద్ధిలో అన్ని పార్టీలతో కలిసి పనిచేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డవేణి గోపి అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నూతన బోరు మోటారు ఏర్పాటుకు ఆదివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ వేములవాడ పట్టణానికి మరిన్ని నిధులు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, సంటి మహేష్, రేగుల రాజ్ కుమార్, పిస్నింటి హనుమాన్లు, రేగుల సంతోష్, గుడిసె మనోజ్, మెరుగు లక్ష్మణ్, మైలారం శ్రీను, చిక్కుడు మల్లేశం, జడల నరసయ్య, చిలువేరి బాబు, లాలా శేఖర్,పాల్గొన్నారు.

## ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**ప్రశాంతమైన వాతావరణంలో బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలి**

**మహిళలు బంగారు ఆభరణాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి**

**బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన సీఐ**





**జమ్మికుంట, సెప్టెంబర్ 28 (నినాదం) :**
జమ్మికుంట పట్టణ మండల ప్రజలకు ముందస్తు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్. ఆదివారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను ఆయన తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, నేడు జరగబోయే సద్దుల బతుకమ్మ వేడుకలకు మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావ రణంలో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ విలువైన బంగారు ఆభరణాలను జాగ్రత్తగా చూసుకోవాలని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అయినప్పటికీ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వర్షాలు భారీగా పడుతున్న నేపథ్యంలో బతుకమ్మ వేడుకలకు చీకటి పడక ముందే వేడుకలకు హాజరై బతుకమ్మ పండుగను జరుపుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య ఏర్పడితే స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందించాలని లేకపోతే 100 కు ఫోన్ చేయాలని తెలిపారు.

**చిన్నపిల్లలతో క్రికెట్ ఆడిన సీఐ...**
బతుకమ్మ వేడుకల పనులను పరిశీలించడానికి వచ్చిన సీఐ గ్రౌండ్లో చిన్నపిల్లలు సరదాగా క్రికెట్ ఆడుతుంటే వారితో కలిసి క్రికెట్ ఆడారు. సీఐ తమతో క్రికెట్ ఆడటంతో పిల్లలు సంతోషంతో కేరింతలు కొట్టారు. వారి ఉత్సాహాన్ని చూసి సీఐ రామకృష్ణ గౌడ్ సరదాగా కాసేపు క్రికెట్ ఆడారు.

## ఆస్ట్రియాలో సద్దుల బతుకమ్మ సంబరాలు



**వేములవాడ, సెప్టెంబరు 28(నినాదం) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆస్ట్రియాలో ప్రవాస భారతీయులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆస్ట్రియా లోని వియన్నా నగరంలో ఆదివారం తెలంగాణ మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో పండుగ వాతావరణాన్ని అలరించారు. పూల సోయగం, సాంప్రదాయ గీతాల మాధుర్యం, తాళం పట్టి వేసిన ఆటలు వేదికను తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించాయి. భారత రాయబార కార్యాలయం ఐఎఫ్ఎస్ అధికారి నిధి ధిమన్ ముఖ్య అతిథిగా హాజరై, మహిళలతో కలిసి బతుకమ్మ చుట్టూ ఆడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంత దూరం దేశంలో కూడా భారతీయులు తమ మూలాలను గుర్తుంచుకుంటూ పండుగలు జరుపుకోవడం నిజంగా అభినందనీయం అన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి



**దోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 28(నినాదం):** యువత రాజకీయాల్లోకి వచ్చి, నిజాయితీ కలిగిన నేతలుగా ఎదిగే అవకాశం స్థానిక ఎన్నికలో కలిగింది.తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లు మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలం స్థానిక సర్పంచ్ ఎస్సీ జనరల్ రావడం జరిగింది.నరసింహుల పేట మండలంలో అందరికి సుపరిచితులు యువ నాయకులు చెలిమెల గణేష్ స్థానిక సర్పంచ్ పోటీలో నిలబడడానికి ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారు.కిసాన్ పరివార్ స్వచ్ఛంద సేవలో పని చేసుకుంటూనే గ్రామ అభివృద్ధి కోసం బతుకమ్మ విగ్రహాన్ని నెలకొల్పారు.తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు.కావున బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో మహిళలు ఎంతో సంతోషించారు.ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులకు ఆర్గానిక్ పంటలు,సేంద్రీయ ఎరువులపై ఊరు ఊరు తిరుగుతూ తన వంతుగా అవగాహన కల్పిస్తున్నారు.బతుకమ్మ పండగ సందర్భంగా మహిళలకు ఆట పోటీలు నిర్వహించి పట్టు చీరలను బహుమతిగా అందజేసినారు. పదవ తరగతి విద్యార్థులకు పేన్ ప్యాడ్ లు అందజేసి,క్రీడ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఏట నిర్వహించి గ్రామంలో ఉన్న అందరి ఆశీస్సులు పొందారు.నేటి యువత రాజకీయాల్లో ఆసక్తి కనబరుస్తున్న యువతకు అండగా నిలబడి గెలుపు దిశగా అడుగులు వేసే విధంగా సహాయ శక్తుల పనిచేయాలని యువ నాయకులు చెలిమెల గణేష్ కోరారు.చదువుతోపాటు సమాజంలో మంచి చెడుల రాజకీయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఒక్క యువతకు మాత్రమే ఉందన్నారు. నర్సింహులపేట గ్రామం పై పూర్తి అవగాహన ఉందని,గ్రామానికి కావాల్సిన అభివృద్ధి చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని,గ్రామ ప్రజలు,యువత అండగా నిలవాలని కోరారు.

## హరీష్ రావుకు ముందస్తుగా దసరా శుభాకాంక్షలు

### మాజీ మంత్రి రెడ్యానాయక్



**దోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 28 (నినాదం):** దోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి రెడ్యానాయక్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి అడ్వాన్స్ గా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.వారితో పాటుగా మరిపెడ మండల మాజీ కోఆప్షన్ మెంబర్ ఆయుబ్ పాషా పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగాలి



**నల్లబెల్లి సెప్టెంబర్ 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో గత సంవత్సరం దసరా ఉత్సవాల సందర్భంగా చోటు చేసుకున్న చిన్నపాటి గొడవలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గోవర్ధన్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, రూరల్ సీఐ సాయి రమణ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దసరా ఉత్సవాలను శాంతి, సఖ్యత, సమానత్వం వాతావరణంలో జరపాలని, ఎటువంటి వాదనలు, గొడవలకు అవకాశం ఇవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, బత్తిని మహేష్, ఫుల్ సింగ్, గుమ్మడి వేణు తదితరులు పాల్గొన్నారు. అధికారుల పిలుపుకు స్పందిస్తూ కమిటీ సభ్యులు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## రాజును సన్మానించిన గ్రంథాలయ చైర్మన్



**మహాదేవపూర్ సెప్టెంబర్ 28,(నినాదం):** పర్యాటకరంగా ఛాయాచిత్రం ఫోటోగ్రఫీలో ఉత్తమ అవార్డు అందుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ పంతకాని రాజును జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్ లు ఆదివారం నాడు ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ శిల్పారామం సాంప్రదాయ వేడుకలలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకల్లో మహాదేవపూర్ కు చెందిన ఫోటోగ్రాఫర్ పంతకాని రాజు రాష్ట్రపర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఉత్తమ ఛాయ చిత్రం అవార్డు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందమైన ఆకర్షణీయమైన ఛాయాచిత్రాలు తీయడం వల్ల రాష్ట్ర చరిత్ర సాంస్కృతి పర్యటక ప్రదేశాల గురించి తెలుసుకోవాలని ఆసక్తి కలుగుతుందని గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. ప్రతిష్టాత్మకమైన పర్యాటక రంగం ఫోటోగ్రఫీలో రాజు రాణించడం మహాదేవపూర్ వాసికి అవార్డు రావడం చాలా గర్వంగా ఉందని వారన్నారు.

# బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాం

### ఎస్సైపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కిని వెంకటయ్య



**మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (నినాదం) :** సిద్దు పై అకారణంగా కులం పేరుతో దూషించి, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని విధుల నుండి సస్పెండ్ చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఎస్ ఐ ను సస్పెండ్ చేయడమే కాకుండా, సమగ్ర విచారణ జరపాలన్నారు. యూరియా కోసం ధర్నా చేసిన విషయంలో ఈ నెల 9 న ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సాయి సిద్దును విచారణ పేరుతో పిలిపించి తనను కులం పేరుతో దూషించడమే కాకుండా, కొట్టారని రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆదివారం రాష్ట్ర ఎస్ సి ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నల్గొండ జిల్లా,దామరచర్ల మండలం,కొత్త తండాలో బాధితుడు సాయి సిద్దు ఇంటికి వెళ్లి పరామర్శించారు. అకారణంగా కొట్టడమే కాకుండా,వారి కుటుంబంపై తీవ్ర పదజాలంతో దూషించడం థర్డ్ డిగ్రీ ప్రయోగించడం తగదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఎస్ఐ ఈ రకంగా ప్రవర్తిస్తే కంచే చేను మేసిన తీరుగా ఉందని తెలిపారు. అన్యాయం జరిగినప్పుడు ఫిర్యాదు చేసేందుకు ప్రజలు పోలీసుల దగ్గరికి వస్తే పోలీసు లే ఇలా ప్రవర్తిస్తే ఎవరికి చెప్పుకోవాలని అన్నారు.ప్రజలను కాపాడాల్సిన ఎస్ఐ తప్పు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఎవరైనా తప్పు చేస్తే శిక్షించేందుకు చట్టం ఉందని, కొట్టాల్సిన అవసరం లేదని ,కొట్టే అధికారం కూడా లేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం పోలీసులను ఫ్రెండ్లీ పోలీస్ గా ఉండాలని సూచిస్తున్నారని అన్నారు. ఎస్పీ ,లంబాడా అని సాయి సిద్దు ను తిట్టడం దారుణం అని, సాయి సిద్దు పై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణం అని తెలిపారు.

అందువలన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ని తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్పీని ఆదేశించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ నిర్వహించాలని, ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడుతానని తెలిపారు. ఫోన్ ద్వారా రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ మంత్రి ,నల్గొండ ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో మాట్లాడటం జరిగిందని, సాయి సిద్దు కుటుంబాన్ని ఆదుకోవాలని, వైద్య పరంగా అయ్యే ఖర్చులు ప్రభుత్వం ఇవ్వాలని, ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సాయి సిద్దు కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఎస్సీ కమిషన్ అండగా ఉంటుందని తెలిపారు.ఎస్ సి కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాథోడ్ రాంబాబు, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి శశికళ, గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, డిఎస్పి రాజ శేఖర్ రాజు, తహసిల్దార్ జవహర్ లాల్, తదితరులు ఉన్నారు.

## కోల్పోయిన భూమికి బదులు భూమి కొనివ్వాలి



**మునుగోడు సెప్టెంబర్ 28 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, గట్టుప్పల్ మండలం, వెల్మకన్నె గ్రామంలో, టిడిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కాని నరసింహులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టీడీపీ మండల పార్టీ ఆధ్వర్యంలో, తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, టిడిపి బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ట్రిబుల్ ఆర్ భూముల విషయంలో భూమి కోల్పోయిన రైతులకు భూమి కి బదులు భూమి కొని ఇవ్వాలని లేదా ప్రభుత్వ భూమైన ఇవ్వలని అన్నారు. అలైన్మెంట్ మార్పు చేసి రైతులని ఇబ్బంది పెట్టడం సరికాదని, రైతుల పక్షాన తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్నప్పుడే హైదరాబాద్ అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య వాదిగా పేరొందిన గొప్ప వ్యక్తి అని అన్నారు. నల్గొండ పోరాటల గడ్డ లో గతంలో ఎన్టీఆర్ పోటీ చేసిన ప్రాంతమని అన్నారు. చంద్రబాబు నిర్ణయం మేరకు వచ్చే స్థానిక ఎన్నికల్లో పోటీ ఉంటుందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలని కోరారు. స్థానిక ఎన్నికలలో, అన్ని గ్రామ పంచాయతీలలో పోటీ చేసి టిడిపి సత్తా ఏంటిదో చూపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మేస్థితిలో ప్రజలు లేరని ప్రతి గ్రామంలో నికార్సైన టిడిపి కార్యకర్తలు ఉన్నారని, టిడిపి ఓటు బ్యాంకు ఎక్కడికి పోలేదని, పొటిచేసిన ప్రతిచోట గెలిచి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో, భువనగిరి పార్లమెంటు మాజీ అధ్యక్షుడు కుందారపు కృష్ణమాచారి, నియోజకవర్గ ఇంచార్జి బడుగు లక్ష్మయ్య, టీడీపీ రాష్ట్ర నాయకులు గోసుకొండ వెంకటేశం, కొలను వేణుగోపాల్ రెడ్డి, ఎండి షరీఫ్, మండల అధ్యక్షుడు గడ్డం, కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి పాషా, గ్రామ శాఖ అధ్యక్షుడు కంపె శ్రీశైలం, పెట్టుగాళ్ల ఆంజయ్య, పార్వతమ్మ , మురళీధర్, జయేందర్ ,చింతకాయల రాజు, సూరపల్లి నరసింహ, అన్ని మండలల అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్లర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడు కార్యదర్శులుగా గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి ఏకగ్రీవం**

**ఉపాధ్యక్ష, కోశాధికారికి పదవికి ఎన్నికలు..**

**రామ్ శేఖర్, గందె రాము ఎన్నిక**




**మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (నినాదం):** మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గం 2025-27 స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగాయి. ఎన్నికల అధికారిగా రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పందిరి రవీందర్ వ్యవహరించారు. మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా గౌరు శ్రీనివాస్, కార్యదర్శి 1 వెంకటరమణ చౌదరి (బాబి) కార్యదర్శి టు గా పోలిశెట్టి ధనుంజయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిల్లర్స్ ఎన్నికల్లో మొత్తం 90 ఓటర్లు.. ఉపాధ్యక్ష పదవి కోసం మా శెట్టి శ్రీనివాస్, గోళ్ళ రామ శేఖర్ పోటీ పడగా జరిగిన ఎన్నికల్లో మా శెట్టి శ్రీనివాస్ కు 15 ఓట్లు, రామ్ శేఖర్ 69 ఓట్లు రాగా రామ్ శేఖర్ విజయం సాధించారు. కోశాధికారి పదవికి జరిగిన ఎన్నికల్లో చిల్లం చర్ల శ్రీనివాస్, గందె రాము పోటీ పడగా శ్రీనివాస్ కు 42 ఓట్లు, రాముకు 44 ఓట్లు వచ్చాయి దీంతో రాము కోశాధికారిగా విజయం సాధించినట్లు ప్రకటించారు. 10 మంది డైరెక్టర్ల పదవి కోసం 30 నామినేషన్లు రాగా "డ్రా" పద్ధతిలో పది మందిని ఎంపిక చేశారు.గౌరు శంకర్, నీలా పాపారావు, పోతుగంటి కృష్ణ, మలిగిరెడ్డి మాధవ రెడ్డి, రాయిని శ్రీనివాస్.కొమ్మన పట్టాభిరామ్ గుంటి గోపి, ఆతుకూరి గురునాథం,గుర్రం వెంకటరత్నం,. శ్రీరంగం నర్సయ్య ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి రవీందర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, గుడిపాటి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు చిలంచర్ల విజయ్ కుమార్, మంచుకొండ వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ భార్గవ్, తదితర రైస్ మిల్లర్లు, పాల్గొన్నారు. కొత్త పాలకవర్గం కు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు తినిపించారు.

## రాజుకు అవార్డు



**మహాదేవపూర్ సెప్టెంబర్ 28.(నినాదం):** ఉత్తమ ఛాయా చిత్రం ఫోటో గ్రాఫీలో మహాదేవపూర్ కు చెందిన పంతకాని రాజు ఉత్తమ టూరిజం ఎక్సలెంట్ అవార్డు అందుకున్నారు. హైద్రాబాద్ హైటెక్ సిటీ శిల్పారామం సంప్రదాయ వేదిక లో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 శనివారం రోజున జరిగిన "టూరిజం ఎంక్లేవ్"వేడుకల్లో మహాదేవపూర్ ముద్దుబిడ్డ వర్ధమాన ఫోటోగ్రాఫర్ పంతకాని రాజు పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా "ఫోటో కాంటెస్ట్" ఉత్తమ ఛాయాచిత్రంగా "టూరిజం ఎక్సలెంట్ అవార్డు" "తృతీయ బహుమతి" అందుకున్నారు. పర్యాటక రంగం ఫోటోగ్రఫీలో రాణించి, మహాదేవపూర్ గ్రామ కీర్తిని చాటిచెప్పిన పంతకాని రాజు కు పలువురు ప్రముఖులు,గ్రామస్తులు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు. అందమైన, ఆకర్షణీయమైన ఛాయాచిత్రాలు తీయడం వల్ల రాష్ట్ర చరిత్ర,సంస్కృతి పర్యాటక ప్రదేశాల గురించి తెలుసుకోవాలనే ఆసక్తి కలుగుతుందని, మరింతగా పర్యాటకులను ఆకర్షించేలా చేస్తుందని,ప్రతిష్టాత్మకమైన పర్యాటక రంగం ఫోటోగ్రఫీ లో రాణించడం ఫోటోగ్రాఫర్ గా చాలా గర్వంగా ఉందని పంతకాని రాజు అన్నారు.ఉత్తమ ఛాయాచిత్ర పోటీలు నిర్వహించి,నాలాంటి ఔత్సాహిక ఛాయాచిత్ర కారుల్లో ప్రతిభను వెలికితీసిన తెలంగాణ పర్యాటక శాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పంతకాని రాజు అన్నారు.

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను

## సన్మానించిన పాస్టర్లు



**మహాదేవపూర్ సెప్టెంబర్ 28.(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట లో క్రైస్తవ ప్రార్థన మందిరంలో ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కటకం అశోక్ ను చర్చి పాస్టర్లు సంఘ సభ్యులు ,కాత్రేవుల నవీన్ యాదవ్, దేవేందర్ యాదవ్ లు ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా పాస్టర్లు ప్రకాష్ సురేష్ లు మాట్లాడుతూ దేవుని కృప నిండుగా వారిపై, వారి కుటుంబం పై ఉండాలని దేవుని కృపలో ఉన్నత పదవులు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, కుదురుపల్లి మాజీ సర్పంచ్ కోట సమ్మయ్య, మండల సీనియర్ నాయకులు బుర్రి శివరాజ్, మోతే సాంబయ్య. తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘ భవనానికి

# రూ.50 లక్షలు మంజూరు చేయాలని మంత్రికి వినతి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలో గౌడ సంఘం బిల్డింగు కు 50 లక్షల రూపాయలు మంజూరు చేయాలని మిర్యాలగూడ గౌడ సంఘం ఆధ్వర్యంలో మంత్రి కొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఆదివారం మిర్యాలగూడ డివిజన్ గౌడ సంక్షేమ సంఘం పెద్దలు మిర్యాలగూడకు విచ్చేసిన రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసి మిర్యాలగూడలో ఎమ్మెల్యే సహకారంతో 3 కోట్ల అంచనాతో నిర్మాణం చేస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న కౌండిన్య భవనం పనుల గురించి సంఘం అధ్యక్షుల గుండు శ్రీరాములు గౌడ్ .ప్రభుత్వ పరంగా సహాయాన్ని అందించాలని కోరారు. మంత్రి మాట్లాడుతూమీ ఎమ్మెల్యే సహకారంతో వారి చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న భవన నిర్మాణం కోసం 50 లక్షల రూపాయలను ఇప్పిస్తానని మంత్రి అన్నారు. మీరు యదేచ్చగా పనులు చేయించుకోండి అని పూర్తి భరోసా ఇచ్చారు అని అన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భవనం నా సహకారంతో చేయిస్తున్నాను.మంత్రి ద్వారా అట్టి 50 లక్షల రూపాయలు ఇచ్చే బాధ్యత పూర్తిగా నాదేనని అన్నారు .ఒక్క నెల లోపల మీకు నచ్చిన విధంగా అందించడం జరుగుతుందని అని మంత్రి వాగ్దానం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఉదయ భాస్కర్ గౌడ్, చౌగాని వెంకన్న చౌగాని యాదగిరి గౌడ్ ,గౌడ్ సంగం నాయకులు పందిర్ల గురుమూర్తి గౌడ్,పెద్ది శ్రీనివాస్ గౌడ్ ,జెర్రిపోతుల రాములు గౌడ్,మంత్రి ఎమ్మెల్యే లకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసారు.

## యువత భగత్ సింగ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి




**మిర్యాలగూడ సెప్టెంబర్ 28( నినాదం):** స్వాతంత్ర సమరయోధుడు. విప్లవ వీర కిశోరం షాహిద్ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత ఉద్యమించాలని గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుబంటు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 118 జయంతిని పురస్కరించుకొని ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో నూనుగు మీసాల వయసులోనే భగత్ సింగ్ విరికంబాన్ని ముద్దాడిన విషయాన్ని గుర్తు చేశారు. యువత దేశ సంపద అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలై కుటుంబాలకు భారంగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్. ఐ ఎన్ ఎస్ ఏ ఎఫ్ జిల్లా నాయకులు సమీకాద్రి. శ్రీను. సైదులు. శ్రవణ్. వెంకటేశ్వర్లు. నాగరాజు. లలిత మంగమ్మ. పాల్గొన్నారు.

## అమ్మవారి అనుగ్రహం

# అందరిపై ఉండాలి

### చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్



**మునుగోడు సెప్టెంబర్ 28 (నినాదం):** అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా అందరిపై ఉండాలని బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్(బివికె)పేర్కొన్నారు. మునుగోడు నియోజక వర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి కమాన్ దగ్గర భగత్ సింగ్ నగర్ కాలనీలో, గత 4 సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలను వైభవపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వారి చేతుల మీద నిర్వహిస్తారు. ఈ కార్యక్ర మంలో, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, భావన్లోపల్లి ఆనంద్, సతీష్, లింగస్వామి, శివశంకర్, రాజశేఖర్, నరేందర్, అంకిత్, మచ్చేందర్, మరియు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల గడువు పొడిగింపు

**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 28 ( నినాదం) :** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ అధ్యయన దరఖాస్తుల తేదీని అక్టోబర్ 10 వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి .వెంకటేశు లు, కోఆర్డినేటర్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల డిప్లమా కోర్సు పాస్ అయిన విద్యార్థులు braou on line.in దరఖాస్తు చేసుకోవచ్చని ఇతర వివరాల కొరకు 9440194909, 8106 089325 నెంబర్లను సంప్రదించాలని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అన్నదానాలు పుణ్యకార్యాలు



**కోదాడ, సెప్టెంబర్ 28 (నినాదం):** అన్నదానాలు పుణ్యకార్యాలని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని తిలక్ నగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్న తిలక్ నగర్ వాసులను అభినందించారు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

## పాత జ్ఞాపకాలతో... మరుపురాని తీపి గుర్తులతో..



**నూతనకల్ సెప్టెంబర్ 28నినాదం:** తమ స్నేహితులు,చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు.చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు.మండల పరిధిలోని తాళ్లసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సరం పూర్వ విద్యార్థుల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమ గురువులను సన్మానించి వారి ఆశీర్వాదాలను పొందారు. ఉన్నత స్థానాలను ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు.తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నా విద్యార్థినీవిద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనంద వ్యక్తం చేశారు. ఈనాటి కార్యక్రమంలో లింగస్వామి,మల్లేష్,హర్ష కిరణ్, సంధ్య,సైదులు,సైదా,శ్రీను, శ్రీనివాస్ రెడ్డి,సంపత్,తదితరులు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు

### ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు

### శాంతియుతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలి

### ఎమ్మెల్యే విజయ రమణ

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28( నినాదం):పట్టణంలోని ఎల్లమ్మ గుండ మ్మ చెరువు వద్ద సోమవారం బతుకమ్మ వేడుకలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ ఆడే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ఉండే దుకు తగు ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, సద్దుల బతుకమ్మ పండగలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో,నిమజ్జనం చేసే ప్రాంతాల్లో స్థలాలు చదును చేయడం,లైటింగ్, ఇతర సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు.బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే విజయరమణ రావు పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పండుగల సందర్భంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,మున్సిపల్ ఏ.ఈ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు, అధికారులు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయండి

మంథని సెప్టెంబర్ 28( నినాదం): మంథని నియోజకవర్గ కేంద్రం లోని మున్నూరు కాపు సంఘం కార్యకలాపాల కోసం, శుభ కార్యాల నిర్వహణ కోసం, రాబోయే తరాలకు అవసరమైన డిజిటల్ లైబ్రరీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణం కోసం కోటి రూపాయలు ప్రభుత్వ నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మున్నూరు కాపు సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలోని నేతలు వినతిపత్రం అందించారు. ఈ మేరకు హైదరాబాద్ లో గల హైటెక్ సిటీలోని ఒక హోటల్లో జరిగిన ఓ ప్రయివేట్ కార్యక్రమంలో ఇంటిదిల్ మంత్రిని కలిసిన మున్నూరు కాపు సంఘం నేతలు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలో గల 10 మండలాల్లో వ్యవసాయం, ఇత ర వృత్తులను నమ్ముకొని పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు నాయకులు ఉన్నారని, అదేవిధంగా జనాభా ప్రకారంగా కూడా



మంథని నియోజకవర్గ పరిధిలో ము న్నూరు కాపులు అధిక సంఖ్యలో ఉన్నా కూడా రాజకీయంగా , ఆర్థికంగా, సామాజికంగా మున్నూరు కాపు సంఘం సభ్యులు ఇప్పటికీ వెనుకబడిలోనే ఉన్నారని అన్నారు. మున్నూరు కాపు కుల సంఘం ఐక్యత కోసం గత కొన్ని ఏండ్లుగా గ్రామగ్రామాన కుల సంఘాలు ఏర్పాటు చేసుకొని ఉన్న మంథని డివిజన్ కేంద్రంలో సంఘం అవసరాల కోసం, సమావేశాల నిర్వహణ కోసం, శుభ కార్యక్రమాల నిర్వహణ కోసం సొంత స్థలం కానీ, భవనం కానీ లేకపోవడం చాలా ఇబ్బందిగా ఉందని,మొదటి నుండి కూడా బలహీన వర్గాలపై అందునా మున్నూరు కాపులకు అధిక ప్రాధాన్యత ఇచ్చే తమరి హయాంలో మున్నూరు కాపు సంఘం నిర్మాణ కోసం అవసరమైన స్థలాన్ని మంథని డివిజన్ కేంద్రం ఐన మంథని లో కేటాయించి సంఘ భవన, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కోటి రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరుకు కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వుడు స్థానాల్లో అత్యధిక స్థానాలు కేటాయించి మున్నూరు కాపులకు తగు ప్రాధాన్యత ఇచ్చి రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు మహాసభ కన్వీనర్, హై కోర్టు న్యాయవాది ఇనుముల సతీష్, మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐయిలి ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, మంథని మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, మాజీ ఎంపీటీసీ ఎడ్ల సత్యనారాయణ, మంత్రి వ్యక్తిగత సహాయకులు ఇనుముల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ లు ఐయిలి శ్రీనివాస్, నేమంతుల ఓదెలు, కుడుదుల కోటేశ్వర్, సింగిల్ విండో డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, మంథని పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు, మంథని డివిజన్ కు చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు కూర కోటేష్,ఐయిలి రవి, బొద్దు శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, లైకెల్లి రాజు, బాసాని రమేష్, నరెడ్ల ఓదెలు, సిలివేరు మహేందర్, తొగరి ఓదెలు, తుంగల సత్యయ్య, కుడుదుల మహదేవ్, ఎడ్ల సుమంత్, కొండ మహేందర్, బీసిరి శెట్టి రాజన్న, చాట్లపల్లి సంతోష్, సుంకరి మల్లికార్జున్, ఇనుపల్లి నారాయణ, ఇనుపల్లి శ్రీను, మానెం రాజేందర్, పెరుగు తేజ, కోడవేన రవి, దొడ్డ కమలాకర్, దొబ్బల రమేష్, కూర శంకర్, కురుమ శెట్టి సతీష్, లక్కాకుల సత్యనారాయణ, బొగుల సాగర్, చెరుకు తోట సురేష్, సంఘం నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### లోకమాన్య సహకార సంఘం చైర్మన్‌గా

## మూడోసారి భూసారపు గంగాధర్



నిర్మల్ ప్రతినిధి,సెప్టెంబర్ 28 (నినాదం): లోకమాన్య పరస్పర సహాయక పంపతి, సహకార సంఘం లిమిటెడ్ నిర్మల్ జిల్లా పాలకవర్గ సభ్యుల ఎన్ని కలు ఆదివారం నిర్మల్ పట్టణంలోని స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఘనంగా జరి గాయి. ఈ ఎన్నికలు సంఘం రెండవ వార్షిక మహా సభ సర్వసభ్య సమావేశం సందర్భంగా నిర్వహిం చారు. ఎన్ని కల అధికారిగా ఉప్పులూటి రవికు మార్ హాజరై ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు ప్రక టించారు. భూసారపు గంగాధర్ మూడవసారి సంఘం చైర్మన్గా ఎన్నికయ్యారు. పాలకవర్గంలో వైస్ చైర్మన్గా శివరాం వెంకటేష్, జనరల్ సెక్రటరీగా మాజన్ సతీష్, క్యాషియర్గా అన్నం వసుదేవరెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఇర్రి నరేందర్ రెడ్డి, జాయింట్ ట్రెజరర్గా జటాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే, డైరెక్టర్లుగా అనురాధ పంపట్ వార్, ఓటారికారి విద్యాసాగర్, కుంచెం వార్ మోరేశ్వర్లు ఎన్నిక య్యారు. పెద్దల కమిటీ సభ్యులుగా నూకల విజయ్ కుమార్, నార్లపురం రవీందర్, మంచిరాల నాగభూష ణంలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ తుమ్మల ప్రమోద్ చంద్ర రెడ్డి హాజరయ్యారు. సహకార భారతి తెలంగాణ రాష్ట్ర క్రెడిట్ సెల్ ప్రముక్ ఆవుల బాబు చంద్ వక్తగా హాజరై ప్రసంగించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు, చైర్మన్ భూసారపు గంగాధర్‌కు ఈ సందర్భంగా వారు అభినందనలు తెలియజేశారు.

### గుర్తింపు సంఘం ఎన్నికలతోనే

## స్థానికులకు కార్మికులకు న్యాయం



కాగజ్ నగర్ నినాదం సెప్టెంబర్ 28: సిర్పూర్ పేపర్ మిల్ కార్మికులకు వార్షిక దసరా బోనస్ కార్మికులకు త్రివ అన్యాయం చేశారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మిక చట్టాల ప్రకారం మిల్లు నష్టాల్లో ఉన్నప్పటికీ కనీసం 8.33 % శాతం బోనస్ ఇవ్వాలని కార్మిక చట్టాలు చెబుతున్నప్పటికీ కార్మిక చట్టాల ఉల్లంఘన జరుగుతుందన్నారు. గత ఎస్పిఎం నీళ్లు 8 మిషన్లు రోజు మూడు టన్నుల ప్రొడక్షన్ దాదాపు 5000 మంది కార్మికులు ఉన్న అప్పటి యజమాన్యం కార్మికులకు బోనస్ విషయంలో ఎప్పుడు అన్యాయం చేయలేదని. మిల్లు మూతబడిన తర్వాత. 2018లో పునః ప్రారంభమైన అప్పటినుండి జెకె యజమాన్యం 2018 నుండి 2025 వరకు బోనస్ విషయంలో అన్యాయం చేస్తుందని. 4 మిషిన్లు రోజు నాలుగు టన్నుల ప్రొడక్షన్ లాభాల్లో ఉన్నప్పటికీ పర్మినెంట్ కార్మికులు 400,కాంట్రాక్ట్ కార్మికులు 300 మంది మొత్తంగా దాదాపు 700 మందికి 10 వేల నుండి 16,000 వరకు బోనస్ ఇవ్వడం దురదృష్టకరమని. మిల్లు లాభాల్లో వాటా ఇవ్వకుండా కనీసం నోటీసు వేయకుండా ఇటు కార్మిక చట్టాలను ప్రభుత్వం నుంచి కోట్ల సబ్సిడీ తీసుకొని ప్రభుత్వాన్ని కార్మికుల్ని మోసం చేస్తూ ఇష్టానుసారంగా జెకే మిల్ యజమాన్యం అవలంబిస్తుందని. జెకె పేపర్ మిల్లు ప్రముఖ రాజకీయ నాయకుల షేర్లు ఉండడం వలన స్థానిక నాయకులు ప్యాకేజీలు తీసుకొని మిల్లు చుట్టుపక్కల కూడా రావడం లేదని. కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిల్లులో క్యాంటీన్ సౌకర్యం లేదని. మిల్లులో తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయని కార్మికులు మృతి చెందుతున్నారని. నష్టపరిహారం యజమాన్యం గోప్యంగా ఉంచుతూ నిరం కుశంగా వ్యవహరిస్తుందని. కార్మిక కమిటీ యాజమాన్యం కుమ్మక్కై నాలుగు సంవత్సరాల అగ్రిమెంట్ చేశారని. నాలుగు లీవులు కూడా తొలగించారని. కమిటీ రద్దు కొరకు విన్నపాలు చేసిన ఎవరు పట్టించుకోవడంలేదని. గుర్తింపు సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మంథని సెప్టెంబర్ 28 (నినాదం): మంథని పట్టణంలో రామయ్య పల్లి గ్రామానికి చెందిన శ్రీ సరస్వతి విద్యా మందిర్ 2008-09 పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పినటువంటి గురువులను వారు ఆత్మీయంగా సన్మానం చేశారు. చాలా కాలం తర్వాత స్నేహితులంతా ఒకచోట కలవడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరడానికి గురువులే కారణమని, తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు పునర్జన్మనిచ్చారని, వారిని మర్చిపోకూడదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పూర్వ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ నిర్మాణమే దేశ నిర్మాణం ఆర్ఎస్ఎస్ లక్ష్యం

ధర్మారం, సెప్టెంబర్ 28,(నినాదం) : వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక ప్రముఖ్ తీర్పాటి చంద్ర శేఖర్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ ఎస్ ధర్మారంశాఖ ఆధ్వర్యంలో స్థానిక వైశ్యభవన్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక



సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం ,పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కామని శ్రీనివాస్,రాజేశం పాల్గొన్నారు.

### అడెల్లి మహా పోచమ్మ

## గంగ నీళ్ల జాతర వైభవం



నిర్మల్ ప్రతినిధి, (దిలావర్పూర్ బిసారంగాపూర్) సెప్టెంబర్28 (నినాదం): నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని చారిత్రక అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి గంగ నీళ్ల జాతర ఆదివారం అత్యంత వైభవంగా కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం అశేష భక్తజనంతో జరిగే ఈ జాతర, శనివారం ఉదయం ప్రారంభమైంది. జాతరలో భాగంగా అమ్మవారి ఆభరణాలు మరియు గంగ నీళ్లతో కూడిన ఊరేగింపు బయలుదేరింది. సాంగ్వి నుండి మంగళ హారతులతో తిరుగు ప్రయాణంఉదయం ప్రారంభమైన ఈ ఊరేగింపు సాయంత్రానికి దిలావర్‌పూర్ మండలంలోని సాంగ్వి గ్రామానికి చేరుకుంది. సాంగ్వి గ్రామంలో అమ్మవారి నగల శుద్ధి కార్యక్రమం నిర్వహించిన అనంతరం, భక్తులు ఆ ఆభరణాలతో తిరుగు ప్రయా ణం ప్రారంభించారు. అడెల్లి గ్రామానికి తిరిగి చేరుకునే క్రమంలో, మార్గ మధ్యంలో ఉన్న పలు గ్రామాలలో భక్తులు అమ్మవారికి ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల ప్రజలు అమ్మవారికి మంగళ హారతులు సమర్పించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల నినాదా లు, పూజలతో ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగి పోయాయి.

**పటిష్ట బందోబస్తు మధ్య నేటితో జాతర ముగింపు**

ఆదివారం ఉదయం బయలుదేరి సాయంత్రానికి అమ్మవారి ఆభరణాలు, గంగ నీళ్లతో కూడిన ఊరేగింపు తిరిగి అడెల్లి మహా పోచమ్మ ఆలయానికి చేరుకోవడంతో ఈ గంగ నీళ్ల జాతర అధికారికంగా ముగుస్తుంది. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎక్కడికక్కడ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటున్నారు. వేలాది మంది భక్తులు పాల్గొన్న ఈ జాతర జిల్లా ఆధ్యాత్మిక శోభను పెంచింది.

## రోడ్డు పై నాట్లు వేసి నిరసన తెలిపిన బిజెపి శ్రేణులు

గోదావరిఖని సెప్టెంబర్ 28 (నినాదం): రోడ్ల పై వర్షపు నీరు నిలుస్తుండడంతో నాట్లు వేసి నిరసన తెలిపిన బిజెపి శ్రేణులు.ఎమ్మెల్యే మరియు మున్సిపల్ అధికారులకు విధ్వంసం మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని ఆరోపించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్.గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఎల్బీనగర్ వెళ్లే సాక్రెట్ హార్ట్ స్కూల్ ముందు వర్షపు నీరు నిలవడం, రోడ్డు పూర్తిగా విధ్వంసం కావడాన్ని నిరసిస్తూ బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు నిలిచిన నీటిలో నాట్లు వేసి మొక్కలు నాటి వినూత్నంగా నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, సేవా అభియాన్ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ 6 గ్యారంటీలు, 66 అబద్ధపు హామీలతో గద్దనెక్కిన రాష్ట్ర సర్కార్ లో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శాసన





సభ్యులైన మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అభివృద్ధి చేస్తాను అని చెబితే తమ సొంత కష్టంతో నిర్మాణం చేసుకున్న భవనాలను స్వయంగా కూల్చుకొని సైతం గోదావరిఖని సమాజం స్వాగతించిందని, కానీ ఎమ్మెల్యేకు కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని, వేలాది మంది నిత్యం ప్రయాణించే మరియు అనేక స్కూలు కలిగి స్కూల్ జోన్ కారిడార్ గా ఉన్న వన్ టౌన్ నుండి ఎల్బీనగర్ మీదుగా వెళ్లే రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని, చిన్న వర్షాలకే రోడ్లపై నీళ్లు నిలిచే పరిస్థితి ఉందని తక్షణమే దసరా సెలవుల నేపథ్యంలో భవిష్యత్తులో విద్యార్థులు ఇబ్బంది పడకుండా రోడ్డు నిర్మాణం చేపట్టి నీటి నిల్వ కాకుండా చూడాలని స్థానిక శాసనసభ్యులు, మున్సిపల్ అధికారులను భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా అభియాన్ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, తిలక్ నగర్ మండల అధ్యక్షులు ఐత పవన్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రంజిత్, అందే రాజ్ కుమార్, మెరుగు శ్రీనివాస్, రాకేష్, మామిడి రమేష్ పాల్గొన్నారు.

## నేడే సద్దుల బతుకమ్మ



సుల్తానాబాద్, సెప్టెంబర్ 28(నినాదం): సుల్తానాబాద్ పట్టణం, మండలం లో సోమవారం రోజే సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకోవా లని అర్చకులు నిర్ణయించారు. స్థానిక శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో సమావేశమైన అర్చకులు, పుర ప్రముఖులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అర్చకులు శ్రావణ్ కుమార్, వేణు, పారువెల్ల రమేష్, సంతోష్, వల్లకొండ మహేష్, వ ల్లకొండ రమేష్, గురుమూర్తి, వినయ్,ఆలయ క మిటీ చైర్మన్లు పల్లా మురళీధర్, అల్లెంకి సత్యనా రాయణ, ఓదెల దేవస్థానం ధర్మకర్తల మండలి డైరెక్టర్ సామల యమునా హరికృష్ణ, భక్తులు తుమ్మ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్‌తోనే సంక్షేమం

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**కనగర్తిలో రూ. 24.30 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు**

**మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘం భవనం ప్రారంభం**





సుల్తానాబాద్, సెప్టెంబర్ 28 (నినాదం): కాంగ్రెస్ పార్టీకి తోనే ప్రజా సంక్షేమం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామం లో 24.30 లక్షల రూపాయల నిధులతో మహిళా సమాఖ్య భవనం, పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక కాంగ్రెస్ శ్రేణు లతో కలిసి ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ, మహి ళల అభ్యున్నతి కోసం మహిళా సంఘాల భవనాలు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో తాను ఎమ్మె ల్యేగా ఎన్నికైనప్పటి నుండి రూ. 1. 03 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందని అన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూ డా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరా మంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించా లని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్ను కుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకు వెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, అల్ల సుమన్ రెడ్డి, చికట్ల మండేయ్య, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్ , యూ త్ కాంగ్రెస్ నాయకులు మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రిని

## కలిసిన జూలపల్లి బీజేపీ శ్రేణులు

**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు అమర గాని ప్రదీప్ కుమార్ గౌడ్**



సుల్తానాబాద్, సెప్టెంబర్ 29(నినాదం): బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా అమరగాని ప్రదీప్ కుమార్ ని య ా వ ా కా ని క సహకరించిన కేంద్ర హోమ్ శాఖా మంత్రి బండి సంజయ్ కుమార్ ని కలిసి కృతజ్ఞతలు తెలపడానికి ఉమ్మడి జిల్లా కరీంనగర్ జిల్లా కేంద్రానికి జూలపల్లి బిజెపి మండల శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జూలపల్లి బిజెపి నాయకులతో బండి సంజయన్న మాట్లాడుతూ, జూలపల్లి మండల పరిషత్తు కైవసం చేసుకోవా లని ప్రతి కార్యకర్త కృషి చేయాలని, తాను అండ గా ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో జూలప ల్లి మండల బిజెపి నాయకులు వేల్పుల ఓదెలు, పొన్నం వెంకటేష్, తీగల అశోక్ గౌడ్, కొల్లూరి స్వా మి, కొమ్మ ఐలయ్య, వేంసాని కొమురయ్య, అలు బోజు శ్రీనివాస్, దొడ్డ రాజయ్య, గడ్డం తిరుపతి రెడ్డి, మారం ఐలయ్య, అమరగాని పర్శరాములు, లక్ష్మీరాజం, సాగర్ యాదవ్, ఇంజపురి సోను, వేల్పుల సతీష్, గుమ్మడి నరేష్, రాజు, రాజేశం, స త్యనారాయణ వంద మందికి పైగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయాలి

**-బీసీ సంక్షేమ సంఘం డిమాండ్**



నిర్మల్ ప్రతినిధి,సెప్టెంబర్ 28 ( నినాదం): 2016లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి నిర్మల్ జిల్లా విడిపోయినప్పటికీ, కొన్ని విద్య కోర్సుల విషయంలో ఇంకా ఉమ్మడి జిల్లాకే ముడిపెట్టడం వల్ల నిర్మల్ ప్రాంత విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు.నిర్మల్ జిల్లాలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కళాశాలలో సైన్స్ విద్యకు సంబంధించిన ల్యాబ్‌లు వెంటనే నిర్మల్‌లోనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సైన్స్ కోర్సులతో పాటుగా, ఆర్ట్స్ గ్రూపులకు సంబంధించిన కంప్యూటర్ ల్యాబ్‌లు కూడా నిర్మల్‌లోనే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. ఈ సమస్యపై ప్రభుత్వం, అలాగే అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.నిర్మల్ జిల్లాలో చదువుకునే విద్యార్థుల్లో దాదాపు 70 శాతం మంది బీసీ కుటుంబాలకు చెందిన వారే ఉన్నారని, వారికి మెరుగైన విద్య, ల్యాబ్ సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. ఈ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఓపెన్ యూనివర్సిటీ కోర్సులకు సంబంధించిన అన్ని ల్యాబ్‌లను తక్షణమే నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం



పెద్దపల్లి, సెప్టెంబర్ 28 (నినాదం): పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్,కోశాధికారి ఆరెల్లి మల్లేష్, కార్యవర్గ సభ్యులు తిర్రి సుధాకర్ లను కొలి పాక శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల ఐక్యత, సేవాభావం సమాజానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా,ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించి పాత్రికేయ వర్గానికి తన మద్ద తు కొనసాగు తుందని తెలిపారు. జర్నలిస్టులు మరిం త సౌకర్యాలతో తమ వృత్తిని సాగిం చేందుకు అవసరమైన సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రముఖులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## అమ్మవారికి 108 రకాల నైవేద్యాలు



మల్లాపూర్, సెప్టెంబర్ 28 (నినాదం): దుర్గ దేవి నవరాత్రోత్సవాలలో భాగంగా కొత్త దాంరాజ్ పల్లి గ్రామ దుర్గా మాతకి దుర్గ సేవ సమితి ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం అమ్మవారి భక్తులు 108 రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. అమ్మవారి యొక్క ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి సేవలో దుర్గ సేవ సమితి సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శిగా శ్రీధర్ పటేల్

చెన్నూర్ సెప్టెంబర్ 28(నినాదం): చెన్నూరు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శులుగా నియమితులైన కత్తెరసాల గ్రామం నుండి సట్లపల్లి శ్రీధర్ పటేల్ ,మరియు రాపనపల్లి గ్రామానికి చెందిన గుర్రం సమ్మయ్య పటేల్ ను నియమిస్తూ పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న రైతుల సమస్యలు విద్యార్థులు హాస్టల్లో కొరకు బీసీ రిజర్వేషన్ల కొరకు మున్నూరు కాపు జాతి ఎదుర్కొంటున్న సమస్యల కొరకు పోరాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది అని గుర్తు చేశారు. ప్రతి నగరం పట్టణంలో మున్నూరు కాపు వసతి గృహాలు ప్రభుత్వ స్థలాలు ఇండ్లు ఇప్పించే ఏర్పాటుకై కృషి చేయాలని సామాజికంగా నష్టపోతున్న వారిని గుర్తించి మనం అండగా నిలవాలని తద్వారా బీసీ రాజ్యాధికార దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకురావలసిన బాధ్యత మన పైన ఉందని గుర్తు చేశారు. అనంతరం శ్రీధర్ పటేల్ గుర్రం సమ్మయ్య పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు జాతి ఎదుర్కొంటున్న సమస్యలు బాధ్యతలు గుర్తు చేస్తూ తనపై నమ్మకం ఉంచి మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శులుగా ఎన్నుకున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
29 సెప్టెంబర్ 2025
ninadam.in

# దాండియా నృత్యాలు తెలంగాణకు ఆదర్శం

**ఎక్సైజ్ పర్యాటక శాఖ**
**మంత్రి జూపల్లి కృష్ణారావు**



**మహేశ్వరం సెప్టెంబర్ 28 (నినాదం) :** సంస్కృతిక సంప్రదాయ దాండియా నృత్యాలు నైపుణ్యాన్ని తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హెూటల్ క్వాలిటీ ఇన్ రెసిడెన్సి లో ఏర్పాటుచేసిన దసరా నవరాత్రి ఉత్సవం అత్యంత వైభవంగా గర్భ అండ్ దాండియా నృత్యాలు లకు ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదగా హైదరాబాద్ నాంపల్లి మెట్రో స్టేషన్ పరిధిలోని రెసారెంట్ హెూటల్ క్వాలిటీ ఇన్ రెసిడెన్సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరుణ్ మాల్పాని, వైస్ ప్రెసిడెంట్ రవీష్ జి దావే, ఎఫ్ అండ్ బి మేనేజర్ టి.కె. సునీల్ కుమార్ ఉత్తమ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్ అవార్డు అందుకున్నారు. అనంతరం ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దాండియా నృత్యం అనేది ప్రధానంగా భారతదేశంలోని గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఒక ఉల్లాసభరితమైన, శక్తివంతమైన జానపద నృత్యం. ఇది నవరాత్రి పండుగ సందర్భంగా దుర్గా దేవిని పూజిస్తూ, సమూహంగా ప్రదర్శించే నృత్యం. అయితే, దాండియా రాస్ యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యత భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించింది, ఇది తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కూడా నవరాత్రి ఉత్సవాల సమయంలో ప్రముఖంగా కనిపిస్తుంది. దాండియా నృత్యం ఒక సంస్కృతిక దృశ్యం దాండియా నృత్యం గుజరాత్ యొక్క సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా ఉన్నప్పటికీ, ఇది ఈ క్రింది విధంగా సంస్కృతిక నైపుణ్యాన్ని మరియు ఐక్యతను చాటుతోందన్నారు. ప్రాంతీయ వైవిధ్యం ఐక్యత దాండియా నృత్యం దాని గుజరాత్ మూలాలను కలిగి ఉన్నప్పటికీ, ఇప్పుడు భారతదేశం అంతటా, ముఖ్యంగా నవరాత్రి సమయంలో, అనేక రాష్ట్రాలలో ప్రదర్శించబడుతోందన్నారు. ఇది వివిధ ప్రాంతాల ప్రజలను ఒకే పండుగ స్ఫూర్తితో ఏకం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో కూడా, స్థానిక కోలాటం నృత్యంతో పోలికలు ఉన్నా, దాండియా నృత్యం పట్టణ ప్రాంతాలలో కమ్యూనిటీ వేడుకల్లో ఉత్సవ ఉల్లాసాన్ని పెంచుతుంది. నైపుణ్యం మరియు సౌందర్యం ఈ నృత్యంలో, స్త్రీలు రంగురంగుల, సంప్రదాయ దుస్తులు (చోళీ, కేడియు వంటివి) ధరించి, చేతిలో కర్రలు (దండాలు) పట్టుకుంటారు. నృత్యకారులు వృత్తాకారంలో కదులుతూ, సంగీతం యొక్క తాళానికి అనుగుణంగా తమ కర్రలను ఒకరికొకరు తాకించుకుంటూ సమన్వయంతో మరియు లయబద్ధంగా నృత్యం చేస్తారు. ఈ సమన్వయం మరియు శక్తివంతమైన కదలికలే దాని నైపుణ్యానికి నిదర్శనం. ఆధ్యాత్మిక మరియు సామాజిక ప్రాముఖ్యత దాండియా నృత్యం దుర్గా దేవి మరియు మహిషాసురుడి మధ్య జరిగిన పౌరాణిక యుద్ధానికి ప్రతీకగా భావిస్తారు. కర్రలు దుర్గాదేవి ఆయుధాలను సూచిస్తాయి, ఇది చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుంది. ఈ నృత్యం ప్రజలందరూ కలిసి, సామాజిక భేదాలు లేకుండా, ఉల్లాసంగా పాల్గొనడానికి ఒక వేదికను కల్పిస్తుంది, తద్వారా సమాజంలో ఐక్యత పెరుగుతుంది. ముఖ్యంగా, కోలాటం అనేది ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రముఖ కర్రల నృత్యం. దాండియా నృత్యం గుజరాత్‌కు ఆదర్శంగా నిలిచినట్లుగా, కోలాటం తెలుగు సంస్కృతికి మరియు జానపద కళకు ఒక గొప్ప ఆదర్శప్రాయమైన నృత్య రూపంగా పరిగణించబడుతున్నారు. రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది పెద్దలు అభిమానులు మహిళా సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన
# అభ్యాస్ స్కూల్ విద్యార్థులు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 28(నినాదం):** శనివారం నాడు నల్గొండ ఇండోర్ స్టేడియంలో జరిగినటువంటి 69వ (2025-2026)ఉమ్మడి నల్గొండ జిల్లా తైక్వాండో సెలక్షన్స్ లో మిర్యాలగూడ అభ్యాస్ టెక్నో హై స్కూల్ నుండి కేశగోని నాగరోహిత్, పగిడి దీక్షిత్ మరియు ధీరావత్ యశ్వంత్ ఈ ముగ్గురు రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారు. అభ్యాస్ టెక్నో హై స్కూల్ చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి ,డైరెక్టర్ వంగాల పుష్పలత తమ విద్యార్థులను మరియు కోచ్ ను శాల్వాలతో సత్కరించి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అభినందిచారు.

## కేటీఆర్ ప్రకృతి వైపరీత్యాన్ని
# రాజకీయం చేయడం తగదు

**బీసీ రిజర్వేషన్లకు**
**అన్ని పక్షాల మద్దతు**

**రవాణా శాఖ, బీసీ సంక్షేమ**
**శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 28( నినాదం):** ప్రకృతి వైపరీత్యాన్ని సైతం రాజకీయం చేయడం బిఆర్ఎస్ పార్టీకి అలవాటు ఉందని, పదేళ్లపాటు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కు కొంచెం ఉండాలని కానీ తెలివి లేదని తేలిపో యిందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ఇకనైనా బురద రాజకీయాలను మానుకొని ప్రజా సంక్షేమం కోసం ఆలోచించాలన్నారు. పదేళ్లపాటు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ ఎలాంటి అవగాహన లేకుండా మూసీ గేట్లు ఎత్తామని పేర్కొనటం ఆయన విజ్ఞతకు, అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ప్రవాహం పోటెత్తిన సందర్భంలో ప్రజలను అప్రమత్తం చేసి, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజలను తరలించిన తర్వాతనే గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. ఊహించని వరదతో ఆర్టీసీ బస్టాండ్ నీటి ప్రవాహంలో మునిగినప్పటికీ యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టామని పరిస్థితిని చక్కదిద్దామన్నారు. క్లౌడ్ బరస్టులు జరుగుతూ ఆపత్కాలంలో ప్రజలను ఆందోళనకు గురి చేయటం పద్ధతి కాదన్నారు. బీసిలకు 42 శాతం రిజర్వేషన్ లపై మాట్లాడుతూ ఎవరికెంతో వారికి అంత రాహుల్ గాంధీ నినాదంతో అన్ని పక్షాల ఆమోదంతో రిజర్వేషన్లు అమలు చేస్తున్నామన్నారు. 42 శాతం బీ 42 శాతంబిసి రిజర్వేషన్లకు అన్ని పక్షాల మద్దతు ఉందని స్పష్టం చేశారు. ఇందులో ఏ ఒక్కరి ప్రయోజనం లేదన్నారు. దీనిపై కొందరు కేసులు వేసినప్పటికీ కోర్టు తీర్పును స్వాగతిస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరు బాలు, తదితరులు ఉన్నారు.



## నవరాత్రి ఉత్సవాలలో
# ఎంపీ ఈటల పూజలు

**అల్వాల్, సెప్టెంబర్ 28 (నినాదం) :** అల్వాల్ లోతుకుంట లో బాని సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపానికి ఆదివారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉత్తర, దక్షిణ భారతదేశ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా బాని అసోసియేషన్ అల్వాల్ ఆధ్వర్యంలో సర్బోజినీన్ దుర్గోత్సబ్ - 2025 ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఐదు రోజులపాటు ఉంటుందని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కాంపిటీషన్లు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాని సంఘ సభ్యులు బాబీ ,అధికారి, ఆశిష్ బోస్, బిజెపి నాయకులు చింతల మాణిక్య రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, కార్తీక్ గౌడ్, అనిల్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తిర్మన్‌పల్లి అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

**రేణుక మాత ఎల్లమ్మ ఆలయ**
**పునర్నిర్మాణానికి కృషి**

**రూరల్ ఎమ్మెల్యే**
**డా.రేకులపల్లి భూపతి రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (నినాదం):** తిర్మన్ పల్లి గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. ఆదివారం తిర్మన్ పల్లి గ్రామంలోని రేణుక మాత ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అండగా నిలిచిన తిర్మన్ పల్లి గ్రామానికి అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. బీసీలకు 42% రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, అయితే బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు కుట్రపూరితంగా అడ్డంకులు సృష్టిస్తున్నాయని విమర్శించారు. "జీవో విడుదలైన వెంటనే కొందరు కోర్టుల్లో కేసులు వేసినా, బీసీ రిజర్వేషన్ల హామీని తప్పకుండా అమలు చేస్తాం" అని భూపతి రెడ్డి స్పష్టం చేశారు. అలాగే బీసీ సమాజానికి గౌరవం కల్పించేందుకు మహేష్ కుమార్ గౌడ్‌ను టిపిసిసి అధ్యక్షుడిగా నియమించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని 15 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా లేవని విమర్శించారు. "ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఆలయ పునర్నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తాను" అని భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం గౌడ సంఘ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ముదిరాజ్, మాజీ ఎంపిటిసి చింతల కిషన్, నల్లవెల్లి సహకార సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్ రెడ్డి సంతోష్ రెడ్డి, కిసాన్ ఖేత్ అధ్యక్షులు ఎల్ఐసి గంగాధర్, గౌడ సంఘం అధ్యక్షులు రాజా నర్సాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, జంగిలి లక్ష్మి, బోక్క గంగాధర్, గోపు గోపాల్, సాదు రవి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గౌడ కుల సంఘ సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# మళ్లీ ఒంటరైన జానులిరి, ప్రియుడితో బ్రేకప్

**సోషల్ మీడియాలో అలాంటి పోస్టులు**



ఫోక్ డ్యాన్సర్, ఢీ షో విన్నర్ జాను లిరి మరోసారి ఒంటరైనట్టు కనిపిస్తోంది. గతంలో టోని అనే ఫోక్ డ్యాన్సర్ ను పెళ్లి చేసుకున్న జాను కొన్నేళ్ల క్రితం విడిపోయింది. ఆ తరవాత దిలీప్ అనే సింగర్ తో రిలేషన్ షిప్‌లో ఉన్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారు అంటూ కూడా వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు అతడితోనూ బ్రేకప్ అయినట్టు తెలుస్తోంది. జాను తన ఇన్ స్టాలో బ్రేకప్ పోస్టులు పెడుతుండగా, దిలీప్ సైతం బ్రేకప్ పోస్టులు పెట్టడంతో వీరిద్దరూ విడిపోయారంటూ నెట్టింట జోరుగా చర్చ జరుగుతోంది. ఇక జాను చేసిన ఓ పోస్టులో ఒక పర్సన్ కు ప్రాధాన్యత ఇస్తున్నామంటే అక్కడ నుండి కూడా అలాంటి రెస్పాన్స్ వస్తేనే కొనసాగించు లేదంటే వేస్ట్.. అంటూ పేర్కొంది. తప్పు లేకపోయినా కొన్నిసార్లు మాటలు పడాల్సి వస్తుందని, మన దారిన మనం పోయిన బురద చల్లుతారని.. మరక చేయడానికే వచ్చినవాళ్ల గురించి ఆలోచించడం ఎందుకు అంటూ మరో పోస్టులో పేర్కొంది. అంతే కాకుండా బీ స్ట్రాంగ్ అంటూ ఆమెను కొందరు ఓదా రుస్తున్న వీడియోలను సైతం జాను షేర్ చేసింది. ఇక దిలీప్ సైతం ఓ ఎమో షనల్ వీడియోను షేర్ చేయగా తరవాత దానిని డిలీట్ చేశాడు. దీంతో ఇద్దరి కీ బ్రేకప్ అయినట్టు ప్రచారం జరుగుతోంది. అయితే రెండు రోజుల క్రితమే దిలీప్ జానుకు సంబంధించిన ఫోక్ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. మరోవైపు ఇప్పటి వరకు జాను కానీ దిలీప్ కానీ బ్రేకప్ పై అధికారికంగా స్పందించలేదు. జాను మళ్లీ పెళ్లి చేసుకునేది లేదని చెప్పగా దిలీప్ తో పెళ్లి అని వార్తలు రాగా సోషల్ మీడియాలో ట్రోల్స్, వచ్చాయి.

## వారితో నటించిన క్షణాలు
# నా మనసులో పదిలం


**రితికా సింగ్**



మలయాళ ముద్దుగుమ్మ రితికా సింగ్ 'గురు' చిత్రంతో ఇండస్ట్రీకి వచ్చింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించినప్పటికీ పెద్దగా ఫేమ్ సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం అడపా దడపా చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. గత ఏడాది సూపర్ స్టార్ 'వెట్టైయాన్' చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా నటించి మెప్పించింది. ప్రస్తుతం అవకాశాల కోసం ఎదురుచూస్తోంది. ఈక్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రితికా సింగ్ "తమిళ ఇండస్ట్రీలోని హీరోలు మానవత్వంతో ఉంటారు. వారితో నటించిన క్షణాలు ఎప్పటికీ నా మనసులో పదిలంగా ఉంటాయి. నేను నటించిన వారిలోంచి ఒకరిని ఎంచుకోవాలంటే.. నేను రజినీకాంత్ సర్ అనే చెప్తాను. ఆయన ఎంత పెద్ద స్టార్ హీరో అయినప్పటికీ ఇతరులపై చూపించే ప్రేమాభిమానాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. రజినీసార్ చాలా మంచివారు. సెట్‌తో అందరితో చాలా సరదాగా ఉంటారు" అని చెప్పుకొచ్చింది.

# టాలీవుడ్‌లో 18 ఏళ్లు పూర్తి చేసుకున్న గ్లోబల్ స్టార్

**'పెద్ది' పోస్టర్‌తో బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చిన డైరెక్టర్**




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మెగాస్టార్ చిరంజీవి తనయుడిగా ఇండస్ట్రీకి వచ్చాడు. 'చిరుత' సినిమాతో 2007లో హీరోగా వచ్చి మంచి పాపులారిటీ దక్కించుకున్నాడు. ఇక ఆ తర్వాత మగధీర, రంగస్థలం, ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా ఫుల్ ఫేమ్ తెచ్చుకున్నాడు. అంతేకాకుండా ఈ సినిమాకు ఆస్కార్ అవార్డులు కూడా లభించడం విశేషం. ప్రస్తుతం రామ్ చరణ్ 'పెద్ది' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. క్రమంలో.. నేటితో రామ్ చరణ్ ఇండస్ట్రీకి వచ్చి 18ఏళ్లు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా.. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ బుచ్చిబాబు 'పెద్ది' సినిమా నుంచి కొత్త పోస్టర్ షేర్ చేసి మెగా అభిమానులను సర్‌ప్రైజ్ చేశారు. ఇక ఇందులో రామ్ చరణ్ మాసిన జుట్టు, గడ్డంతో రస్టిక్ లుక్‌లో కనిపించారు. నల్ల కలర్, ఎర్రటి చారలు కలిగిన షర్ట్ ధరించి ముక్కుకు పోగుతో, బీడీ తాగుతూ రైల్వే ట్రాక్‌పై మాస్ లుక్‌లో నిల్చొని ఉన్నాడు. 'మా పెద్ది 18 ఏళ్లు సినీ కెరీర్‌ను పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషం. తెరపై ఘనమైన వారసత్వం కొనసాగిస్తూనే బయట ఎంతో వినయ విధేయతను కలిగి ఉండటమే కాకుండా.. తనకంటూ ఓ ప్రత్యేకమైన పంథాను ఏర్పాటు చేసుకున్నాడు. మాకెన్నో అద్భుతమైన ఉత్సాహాన్ని కలిగించే సందర్భాలను ఇచ్చాడు. పెద్ది నుంచి చాలా పెద్ద సర్‌ప్రైజ్‌లు మొదలు కాబోతున్నాయి" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అది చూసిన నెటిజన్లు లుక్ అదిరిందని అంటున్నారు. చరణ్ పాత్ర ఎంత పవర్ ఫుల్ ఉండనుందో అర్థమవుతోందని కామెంట్లు పెడుతున్నారు. కాగా 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతుండగా.. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ సినిమాలో జగపతి బాబు, దివ్యేందు శర్మ, శివరాజ్ కుమార్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. 'పెద్ది' భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## విజయ్ సేతుపతి
# అభిమానులకు బ్యాడ్ న్యూస్..

**కీలక ప్రకటన విడుదల**



టాలీవుడ్ డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబోలో ఓ భారీ ప్రాజెక్ట్ రాబోతుంది. వీరిద్దరి కాంబోలో మొట్టమొదటి సారి రాబోతుండటంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పాన్ ఇండియా లెవెల్‌లో రాబోతున్న ఈ సినిమాను జేబీ మోషన్ పిక్చర్స్, పూరీ కనెక్ట్స్ బ్యానర్స్‌పై, జేబీ నారాయణ్ రావు, పూరీ జగన్నాథ్, చార్మి కౌర్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. టబు, రాధికా ఆప్టే, విజయ్ కుమార్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన టైటిల్, టీజర్ నేడు పూరీ జగన్నాథ్ పుట్టినరోజు కానుకగా విడుదల చేయనున్నట్లు మూవీ మేకర్స్ ప్రకటించారు. దీంతో విజయ్ సేతుపతి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈక్రమంలో.. తాజాగా, పూరీ జగన్నాథ్ కీలక ప్రకటన విడుదల చేసి అందరినీ నిరాశకు గురి చేశారు. తమిళనాడులో కరూర్‌లో తొక్కిసలాట కారణంగా టైటిల్, టీజర్ విడుదల వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు. "తమిళ నాడు కరూర్‌లో జరిగిన దురదృష్టకర సంఘటన కారణంగా ఈరోజు జరగాల్సిన టైటిల్,టీజర్ ఈవెంట్ వాయిదా వేశాము. ఈ ఘటనలో మరణించిన వారికి సంతాపం తెలియజేస్తూ.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ విషాద్ సమయంలో వారికి అండగా నిలనున్నాము. త్వరలోనే పూరీ జగన్నాథ్-విజయ్ సేతుపతి సినిమా టైటిల్, టీజర్ విడుదల డేట్ ప్రకటిస్తాము. మా పరిస్థితిని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాము" అని రాసుకొచ్చారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న విజయ్ ఫ్యాన్స్ నిరాశ చెందుతున్నారు. కాగా.. తరపున పోటీ చేయాలని ప్రయత్నిస్తున్నారు.

## విలన్ పాత్రలో టాలీవుడ్ హీరోయిన్..
# ఇక రచ్చ రచ్చే



టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్న సంగతి తెలిసిందే. కానీ కొంతమంది హీరోయిన్లు ఒకటి లేదా రెండు సినిమాలతోనే పాపులర్ అవుతూ ఉంటారు. అలాంటి వారిలో మీనాక్షి చౌదరి ఒకరు. ఈ పొడుగు కాళ్ళ సుందరి... హర్యానా నుంచి వచ్చి మన టాలీవుడ్ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యారు. ఇచ్చట వాహనములు నిలుపరాదు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ బ్యూటీ... గుంటూరు కారం, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం లాంటి బంపర్ హిట్ సినిమాలు అందుకున్నారు. దీంతో తెలుగులో మరిన్ని అవకా శాలు ఆమెకు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో బాలీవుడ్ ఇండస్ట్రీ వైపు కూడా ఆమె వెళ్తున్నారు. ప్రస్తుతం ఫోర్స్ 3 సినిమాలో మీనాక్షి చౌదరి ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారట. అయితే ఈ సినిమా తర్వాత... మరో సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీని ఏలేందుకు మీనాక్షి చౌదరి సిద్ధమైనట్లు చెబుతున్నారు. బాలీవుడ్ లో తన సెకండ్ సినిమాలో విలన్ పాత్ర ఆఫర్ వచ్చిందట. ఈ మేరకు ఆమెతో చర్చలు జరుగుతున్నాయట. ఆ నెగిటివ్ పాత్ర చేస్తే.. మీనాక్షి చౌదరి కెరీర్ ఓ రేంజ్ కు వెళ్తుందట. ఈ సినిమాపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందట.

# ప్రేమలో పడేందుకు సిద్ధమా..

**'శశివదనే' ట్రైలర్ అప్డేట్ ఇచ్చిన కోమలి ప్రసాద్**



టాలీవుడ్ యంగ్ బ్యూటీ కోమలి ప్రసాద్ రక్షిత్ అట్లూరి కాంబినేషన్‌లో రాబోతున్న లేటెస్ట్ చిత్రం 'శశివదనే'. ఈ సినిమా సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వంలో తెరకెక్కుతోంది. అందమైన ప్రేమకథతో రాబోతున్న ఈ చిత్రాన్ని సినిమాస్, బ్యానర్స్‌పై అహితేజ నిర్మిస్తున్నారు. ఈ మూవీ గత ఏడాది విడుదల కావాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల వాయిదా పడింది. అక్టోబర్ 10న థియేటర్స్‌లోకి రాబోతుంది. దీంతో విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రమోషన్స్ జోరు పెంచిన చిత్రబృందం వరుస అప్డేట్స్ ఇస్తున్నారు. తాజాగా, కోమలి ప్రసాద్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా 'శశివదనే' అప్డేట్ ఇచ్చింది. ఈ సినిమా ట్రైలర్ సెప్టెంబర్ 29న ఉదయం 10:10గంటలకు రాబోతున్నట్లు వెల్లడించింది. అలాగే హృదయాలు కలిసే చోట ప్రేమ వికసిస్తుంది.. 'శశివదనే'తో ప్రేమలో పడేందుకు సిద్ధంగా ఉండండి" అనే క్యాప్షన్ జత చేసింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రియులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787